అనుదినం... జనస్వరం

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-హనుమకొండ

ములుగు, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్



డాక్టర్స్ డే ప్రత్యేక అనుబంధం

08 పేజీలు | శనివారం 01 జులై 2023 | www.navatelangana.com

# వరంగల్ ఇక హెల్త్ హబ్...

(బొక్కా దయాసాగర్ - వరంగల్)

వరంగల్ నగరం ఇక హెల్త్ హబ్‌గా మారనుంది. ఇప్పటికే విద్యా, పరిశ్రమల హబ్‌గా వున్న వరంగల్‌లో 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంలో వుంది. ఈ సెప్టెంబర్‌లోపు ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయిం చింది. సీఎం కేసీఆర్ 2021 జూన్ 21న ఈ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసి 18 నెలల్లో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే రెండేళ్లు పూర్తయ్యింది. వరంగల్ సెంట్రల్ జైలును కూల్చివేసి ఈ ఆసుపత్రిని 200 ఎకరాల్లో కెనడా దేశంలో వైద్యసేవలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ ఇదే విషయాన్ని స్పష్టం చేసిన విషయం విదితమే. తొలుత 33 అంతస్తులు అనుకున్నా, చివరకు 24 అంతస్తుల నిర్మాణం జరుగుతుంది. ఆసుపత్రి పైనే హెలిప్యాడ్ నిర్మించి 'ఏయిర్ అంబులెన్స్'లను ఏర్పాటు చేయనున్నారు. రూ.1,100 కోట్లతో నిర్మితమవుతున్న ఈ వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి 2 వేల పడకల ఆసుపత్రి దేశంలో ఎత్తైన ఆసుపత్రిగా పేరొందనుంది. కెనడా దేశంలో వైద్యరంగంలో అత్యుత్తమ సేవలందిస్తున్నారని, అదే తరహాలో వరంగల్‌లో 24 అంతస్తులతో మల్టీ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించి హెల్త్ సిటీ నిర్మించాలని సీఎం కేసీఆర్ ఈ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఈ జూన్ 21వ తేదీకి రెండేళ్లు పూర్తయ్యింది. 18 నెలల్లో ఈ నిర్మాణం పూర్తి

**నిర్మాణంలో 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి**
**త్వరలో డెంటల్, నర్సింగ్ కాలేజీలు..**



చేయాలని భావించినా ఇంకా నిర్మాణం పూర్తి కాలేదు. గత మార్చి మాసంలో ఆర్ అండ్ బి మంత్రి వి. ప్రశాంత్‌రెడ్డి ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని పరిశీ లించి 60 శాతం పనులు పూర్తయ్యాయని, సె ప్టెంబర్‌లోపు నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటిం చారు. గతంలో ఇక్కడే వున్న వరంగల్ సెంట్రల్ జైలును తరలించి ఆ నిర్మాణాలను కూల్చేసి 24 అంతస్తుల ఆసుపత్రిని నిర్మిస్తున్నారు. రూ. 1,100 కోట్లతో ఎల్ అండ్ టి సంస్థ ఈ ఆసు పత్రిని నిర్మిస్తుంది. 19 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఈ ఆసుపత్రిని నిర్మిస్తున్నారు.

**ఎంజీఎం ఆసుపత్రి స్థానంలో మాతా, శిశు సంరక్షణ కేంద్రం**

24 అంతస్తుల ఆసుపత్రి నిర్మాణం పూర్తి కాగానే ఎంజీఎం ఆసుపత్రి భవనాలను నేలమ ట్టం చేసి అదే స్థలంలో మాతా, శిశు సంరక్షణ కేంద్రాన్ని నిర్మించనున్నారు. ఈ విషయాన్ని గతంలోనే సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఎంజీఎం ఆసుపత్రి, ప్రాంతీయ నేత్ర వైద్యశాల, కాళోజీ హెల్త్ యూనివర్సిటీ, కొత్తగా నిర్మిస్తున్న 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కాకతీయ మెడికల్ కాలేజీ (కెఎంసి), కెఎంసిలో ఇప్పటికే నిర్మించిన పిఎంఎస్ఎస్‌వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇవన్నీ ఒకే ప్రాంతంలో వుండనున్నాయి. ఈ కొత్తగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అనెస్తీషియా, డర్మటాలజీ, న్యూరాలజీ, ఆర్థో పెడిక్స్, సైకియాట్రీ, పల్మనరీ, మెడిసిన్, రేడి యాలజీ, బయో కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, పాథాలజీ తదితర విభాగాలుంటాయి.

**ప్రత్యేక విభాగాలు..**

ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రత్యేక విభాగాలైన అవయవ మార్పిడి, కీమో థెరపి యూనిట్, రేడియేషన్ థెరపీ యూనిట్‌ల ను ఏర్పాటు చేయనున్నారు. కెనడా దేశంలో ఆసుపత్రులలో వున్నట్టుగా 'ఏయిర్ అంబులెన్స్' లను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఆసుపత్రి పై భాగంలో హెలిప్యాడ్ నిర్మించి సదుపాయాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**వరంగల్‌లో డెంటల్, నర్సింగ్ కాలేజీలు..**

వరంగల్‌లో ప్రభుత్వ డెంటల్, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయం విదితమే. 24 అంతస్తుల ఆసుపత్రి శంకుస్థాపన సందర్భంలోనే సీఎం ఈ విషయం వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ దిశగా అడుగులు పడలేదు. వరంగల్ నగరంలో ఇప్పటికే ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ కాకతీయ మెడికల్ కాలేజీ (కెఎంసి) వుండగా, గత ఏడాది ఒక ప్రైవేటు మెడికల్ కాలేజీ ప్రా రంభమైంది. ఈ ఏడాదిలో ఫాదర్ కొలంబో మెడికల్ కాలేజీ ప్రారంభం కానుంది. నీట్ కౌన్సె లింగ్‌తో ఈ ఏడాది ఈ కాలేజీలో ప్రవేశాలను భర్తీ చేయనున్నారు. ఇప్పటికే ఎంజీఎం ఆస్పత్రి ప్రాంగణంలో ఒక ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ వుంది. అదనంగా మరో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీని ప్రకటించారు.

# వెంటాడుతున్న సీజనల్ జ్వరాలు

## పొంచి ఉన్న అంటు వ్యాధుల ముప్పు - అప్రమత్తం గానీ అధికార యంత్రాంగం -ఏజెన్సీలో కలుషిత త్రాగు నీరే దిక్కు

నవతెలంగాణ-మహబూబాబాద్

జ్వరాలు సీజన్ వచ్చేసింది అంటు వ్యాధుల ముప్పు వెంటాడుతుంది. అధికార యంత్రంగా ఆ ప్రమోత్తం కాలేదు వర్షాలు ప్రారంభం అయ్యాయి ఏజెన్సీలో స్వచ్ఛమైన తాగునీరు అంద నీ దాక్షగానే మారింది మహబూబాబాద్ పట్టణంలో స్వచ్ఛమైన త్రాగునీరు అందడం లేదు మిషన్ భగీరథ జలాలు కుళాయిల ద్వారా ఇవ్వడం మొక్కుబడిగా అప్పుడప్పుడు విడుదల చేస్తున్నప్పటికీ అవి కలుషితమే వస్తున్నాయి లేదు పైపు లైన్ లా నిర్మాణం పూర్తి కాకపోవడంతో అందులో మురికిని చేరుతుంది. ప్రతి ఏటా మానుకోట జిల్లాను మలేరియా టైఫాయిడ్ ఫీవర్లు వెంటా డుతున్నాయి జిల్లాలో 9 మండలాల పరిధిలో ఏజెన్సీ గ్రామాలు ఉన్నాయి. 200 పైగా ఆవాసాలు ఉన్నాయి మైదాన ప్రాంత గిరిజనులు అడవి ప్రాంత గిరిజనులు అధికంగా ఉన్నారు ఇప్పటివరకు అధికార యంత్రాంగం వద్ద స్వచ్ఛమైన తాగునీటి సరఫరా పథకం లేదు పొంచి ఉన్న అంటూ వ్యాధులను ఎదుర్కోవడానికి ప్రణాళిక సిద్ధం చేయలేదు సమీక్షలు పెట్టలేదు ప్రణాళికలు వేయలేదు. అధికార యంత్రాంగం నేటికీ సీజనల్ వ్యాధుల పట్ల స్పష్టమైన వైఖరి తీసుకోలేదు హాస్టల్ విద్యార్థులకు దోమతెరలు పంపిణీ చేయలేదు అనేక సంక్షేమ హాస్టల్లో కిటికీలు లేని పరిస్థితి ఉంది మరికొన్ని వసతి గృహాలు అద్దె ప్రాతిపదికన కొనసాగుతున్నాయి మోడల్ స్కూల్ కస్తూరిబాలు గురుకుల పాఠశాలలో స్వచ్ఛమైన తాగునీటి పథకాలు పంపిణీ చేసే యంత్రాలు పనిచేయడం లేదు. వారు కూడా ప్రైవేట్ గానే క్యాన్ వాటర్ కూడా సరఫరా చేస్తున్నారు. కాన్ వాటర్ స్వచ్ఛమైనదని చెప్పడానికి ఎలాంటి నియమ నియమందనలు లేవు శంకులో పోసింది తీర్థం అన్న చందంగా క్యాన్‌లో ఏ నీరు సరఫరా చేసిన ఆ నీరే స్వచ్ఛమైనది అని తాగే పరిస్థితి నెలకొంది. ప్రతి ఏటా సీజనల్ వ్యాధులు అంటూ వ్యాధులు మానుకోట జిల్లాను వనికిస్తున్నాయి జిల్లాలో ఉన్న 21 పీహెచ్సీలలో అంటువ్యాధుల నివారణకు పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయలేదు కొత్తగా అర్బన్ కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ అందులో ఒక డాక్టర్ మాత్రమే ఇచ్చారు. పూర్తిస్థాయిలో ల్యాబ్ టెక్నీషియన్ ఏఎన్ఎంలో ఫార్మసిస్టును కేటాయించలేదు జిల్లాలో వెయ్యికి పైగా ఉన్న ఆశా కార్యకర్తలపైనే మొత్తం వైద్య వ్యవస్థ కొనసాగుతుంది. జ్వరాలతో వచ్చే బాధ్యతతో మానుకోట ఏరియా ఆసుపత్రి ఓపి రోగుల సంఖ్య పెరుగుతుంది. గత 15 రోజులుగా రోజు 500 నుంచి 600 వరకు ఒకే నెంబర్ అవుతుంది. తెలంగాణ డయాగ్నోస్ సెంటర్ వద్ద రక్త మూత్ర పరీక్షల ఫలితాల కోసం రోగులు పడిగాపులు కాస్తున్నారు. గత వారం రోజులుగా రక్త మూత్రం నమోనాల సంఖ్య పెరిగింది. గతంలో 24 గంటల్లో పరీక్ష ఫలితాలు ఇచ్చేవారు ఇప్పుడు మూడు రోజులైనా ఫలితాలు అందే పరిస్థితి లేదు మరొక డెంగీ ఫీవర్ వెంటాడుతుంది డెంగీ నివారణకు చేపట్టవలసిన ప్రణాళిక నేటికీ ప్రారంభం కాలేదు. జిల్లా అధికార యంత్రాంగం దశాబ్ది ఉత్సవాలు పోడు పట్టాలు బీసీ రుణాల దరఖాస్తులు స్వీకరణ తదితర కార్యక్రమాల్లో ఉండడంతో సీజనల్ వ్యాధులకు నివారణ తీసుకోవాల్సిన పనిలో ఆలస్యం నెలకొంది. అంతేకాక గ్రామీణ ప్రాంతాల్లో కుళాయిల ద్వారా సరఫరా చేసే నీటిలో అక్కడక్కడ డ్రైనేజీ నీళ్లు కలవడంతో గతంలో అనేక అనర్థాలు నెలకొన్నాయి. అలాంటి సంఘటనలు పునరావతం కాకుండా గ్రామపంచాయతీలో అప్రమత్తంగా లేదు.గ్రామపంచాయతీలోని అర్బన్ సెంటర్లకు పిహెచ్యలకు ఇంకా నిధులు అందలేదు క్లోరిన్ మాత్ర సరఫరా లేదు ప్రధానంగా మిషన్ భగీరథ పథకం పూర్తి కాకపోవడంతో కుళాయి నీళ్ల అందక బావులు బోరింగ్ నీరు నీకు తాగలేక క్యాన్ వాటర్ పైన ఆధారపడి జీవిస్తున్నారు. గూడూరు కొత్తగూడ గంగారం బయ్యారం గార్ల మండలంలో పరిస్థితి చేయి దాటిపోయి పరిస్థితి పీహెచ్సీలకు జ్వర బాధితులు పెరుగుతున్నారు ఇల్లులు తిరిగి రక్త నమూనాల సేకరించి మలేరియా వైద్యులు అడ్రస్ లేరు. ప్రైవేట్ ఆస్పత్రిలో రోజువారి ఓపి సంఖ్య పెరుగుతుంది. మానుకోటలోని ప్రవేట్ ఆసుపత్రులలో రోజు ఓపి రోగుల సంఖ్య 50 నుంచి 150 వరకు ఉంటుంది. జ్వరం దగ్గు జలుబు ఆస్తమాలను ఎదుర్కోవడానికి పూర్తి స్థాయి ప్రణాళిక సిద్ధం కాలేదు. ప్రైవేట్ ఆస్పత్రులలో ల్యాబ్ టెక్నీషియన్లు దోపిడీ చేస్తున్నారు మామూలు వైరల్ ఫీవర్లు వచ్చిన రోగులకు కూడా డెంగీ మలేరియా టైఫాయిడ్ బ్లడ్ యూరిన్ ప్లేట్లెట్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. రక్త పరీక్షల కు 1000 నుంచి 1500 ఖర్చు చేయవలసి వస్తుంది. దానికి తోడు ఇతర త్రా డా క్టర్ల ఫీజు మందులు కలిపి 3000 రూపాయలు చదివించుకోవాల్సి వస్తుంది.అదే ప్రభుత్వం యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పూర్తిస్థాయిలో పీహెచ్ ఈలను అర్బన్ హెల్త్ సెంటర్లను సబ్ సెంటర్‌లను అప్రమత్తం చేసి పూర్తి స్థాయిలో మందులు అందుబాటులో ఉంచినట్లయితేపేదలపై వైద్యభారం ఖర్చు తగ్గే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికార యంత్రంగా అప్రమత్తమే సీజన్ వ్యాధులు నివారణకు పూర్తిస్థాయి కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రజలు కోరుతున్నారు

# మహమ్మారులను ఎదుర్కొనేందుకు సిద్ధం

## కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటు శుభపరిణామం - వైద్యవిద్యలో నాణ్యత అవసరం - 'నవతెలంగాణ'తో డాక్టర్ బుర్రి



నవతెలంగాణ-వరంగల్ డెస్క్

నేడు డాక్టర్స్ డే. ఆరోగ్య సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించే డాక్టర్లకు శుభాకాంక్షలు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ పరిస్థితిపై ఇన్ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా సంస్థ అధ్యక్షులు, హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయం ఆచార్యులు, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ ఆచార్యులు డాక్టర్ రంగారెడ్డి బుర్రితో 'నవతెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూ.

**నవతెలంగాణ : రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ పరిస్థితి ఎలా ఉంది?**

ప్రజారోగ్య వ్యవస్థను కోవిడ్-19 ముందు, తర్వాతగా పరిశీలించాలి. కరోనా మహమ్మారిని చవిచూసిన తర్వాత ప్రజలు, పాలకులు, విధాన రూపకర్తలకు ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం చేయాల్సిన ప్రాధాన్యత అర్థమైంది. ఆ మేరకు మౌలిక సదుపాయాలు, ఐసీయూ బెడ్లు, ఆక్సిజన్ ఉత్పత్తి సామర్థ్యం, జీనోమ్ సీక్వెన్స్, జీనోమ్ సర్వైలెన్స్ గణనీయంగా పెరిగాయి. అంతకు ముందు అంతంత మాత్రంగా ఉండేవి. డాక్టర్లు, నర్సుల కొరత తీవ్రంగా ఉండేది.

**నవతెలంగాణ : రాబోయే కాలంలో మహమ్మారులు వస్తే ఎదుర్కొనేందుకు ఇవి సరిపోతాయా?**

ఇంకా సామర్థ్యం పెంచుకోవాలి. నిధులు ఎక్కువగా కేటాయించాలి. డాక్టర్లు, నర్సులతో సహా ఆరోగ్యసంరక్షణ సిబ్బందికి నైపుణ్య శిక్షణ తక్షణావసరం. కొత్త మెడికల్ కాలేజీల రాకతో ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన డాక్టర్ల సంఖ్యకు చేరువలో ఉన్నాం. అయితే వైద్యవిద్యలో నాణ్యత పెంచే చర్యలు చేపట్టాలి.

**నవతెలంగాణ : ఇటీవల నిర్వహించిన జీ-20 సమావేశంతో ఎలాంటి ఫలితాన్ని ఆశించవచ్చు?**

భవిష్యత్తులో వచ్చే మహమ్మారులు రాకుండా నివారించడం, ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండడం, వ్యూహాత్మకంగా ఎలా స్పందిం చాలి? అనే అంశంపై మంచి చర్చ జరిగింది. అక్కడ తీసుకున్న నిర్ణయాలను ప్రపంచ దేశాలు అమలు చేస్తే మహమ్మారులను ఎదుర్కో గలుగుతాం.

**నవతెలంగాణ : రాష్ట్రంలో ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలేంటి? వాటిని ఏ విధంగా పరిష్కరించుకోవాలి?**

జీవనశైలి, ఆహారపు అలవాట్లతో వచ్చిన మార్పులతో ఇటీవల నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (అసాంక్రమిత వ్యాధులు) పెరిగాయి. చిన్న వయస్సు వారిలో గుండెపోటు, మధుమేహం రావడ చూస్తున్నాం. ఆహారంపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యాయమం చేసుకునేందుకు క్రీడామైదానాలను అభివృద్ధి చేయాలి.

**నవతెలంగాణ : సీజనల్ వ్యాధులు తగ్గించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి?**

సీజనల్ వ్యాదులు రాకుండా వర్షకాలానికి ముందుగానే కార్యాచరణ చేపట్టి నిదులు కేటాయించి నివారణ చర్యలు తీసుకోవాలి. పారిశుధ్యంపై మరింత శ్రద్ధ వహించాలి. యాంటీ బయాటిక్స్ విచ్చలవిడిగా వాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అర్హత లేని వారు చిన్న, చిన్న రోగాలకు అవగాహన లేమితో విపరీతంగా యాంటీబయాటిక్స్ రాస్తున్నారు. రాబోయే కాలంలో ఇవి పన చేయకుండా నిర్వీర్యమయ్యే ప్రమాదముంది. పరిశుభ్రంగా ఉండడం అలవాటుగా మార్చుకోవాలి. దోమల నివారణ, పారిశుధ్యం వంటి చర్యలు సంయుక్తంగా చేపట్టాలి. ఇన్ఫెక్షన్ రాకుండా చూసుకుంటే యాంటీబయాటిక్స్ వాడే అవసరముండదు. లేకపోతే నాన్న పులి వచ్చే అన్నట్టు యాంటీ బయాటిక్స్ నిజంగా అవసరమైనప్పుడు ఉపయోగపడవు.

# ముందస్తు అరెస్టులు



నవతెలంగాణ-పెద్దవంగర

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంతి కేటీఆర్ పర్యటన సందర్భంగా విపక్షాల నాయకులను గురువారం అర్ధరాత్రి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై నాయకులను విడుదల చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, కాంగ్రెస్ నాయకుడు దుంపల కుమారస్వామి, బీఎస్పీ మండల కన్వీనర్ రాంపాక కిరణ్ కుమార్ మాట్లాడుతూ. మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా తమను పోలీసులు అర్ధరాత్రి ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని అసహనం వ్యక్తం చేశారు. పోలీసుశాఖ అధికార బీఆర్ఎస్ పార్టీకి తొత్తుగా మారిందని, ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పినట్లుగానే నడుచుకుంటున్నారని విమర్శించారు. నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేయడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకుల రౌడీ రాజ్యం నడుస్తోందన్నారు. వారి అన్యాయాలను ప్రశ్నించిన వారిని భయపెడుతున్నారని మండిపడ్డారు. అరెస్ట్ అయిన వారిలో విపక్షాల నాయకులు బానోత్ సీతారాం నాయక్, తలారి సోమయ్య తదితరులు ఉన్నారు.



# రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుంది

## ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క

నవతెలంగాణ-కొత్తగూడ

తెలంగాణ రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే దనసరి సీతక్క ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మంత్రులు బయటకు వచ్చిన ముఖ్యమంత్రి బయటకు వచ్చిన బయట ఉండాల్సిన ప్రజలు, ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పోలీస్ స్టేషన్ లలో ఉండాల్సిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొందన్నారు. తెలంగాణ వస్తే అభివద్ధి జరుగుతుంది అనుకుంటే అభివద్ధి మాటలు తప్ప జరిగిన అభివద్ధి లేదన్నారు. మహబూబాబాద్ కు కేటీఆర్ వస్తే మా పార్టీ నాయకులను, ఇతర ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేసి స్టేషన్లలో పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మీరు మంచి పనులు చేస్తే ఈ అరెస్టులు ఎందుకని ప్రశ్నించారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ రెండు ప్రజా పోరాటాలను అణిచివేయడంలో ప్రతిపక్షాల గొంతు నొక్కడం లో ఏ మాత్రం తేడా లేకుండా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్నది ఇన్ని సంవత్సరాల కాలంలో ఎప్పుడు అసెంబ్లీలో సమావేశాలు జరిగిన పేద ప్రజల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, రైతుబంధు రైతు బీమా వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాల ఫలితంగానే ఈరోజు పట్టాలిస్తున్నారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రభుత్వ కార్యక్రమాలు లెక్క ఉండడం లేదని ఆరోపించారు. కేటీఆర్ రాక సందర్భంగా గ్రూప్ 4 ఎగ్జామ్ నేప%శీ%తో ఒక్క మహబూబాద్ జిల్లాలో పాఠశాలలకు సెలవులు ఇచ్చి కేటీఆర్ సభకు ప్రజలను తరలించడానికి ఉపాధ్యాయ ఉద్యోగులను ఒక్కో బస్సుకు ముగ్గురు చొప్పున ఉపాధ్యాయులను కేటాయించారని, ఉపాధ్యాయులను జనాలకు అధికార పార్టీకి కాపలా ఉండే స్థితికి దిగజార్చారన్నారు.జిల్లాలో స్కూళ్లను బందు పెట్టి ఉద్యోగులను బస్సులలో కాపలా పెట్టి జనాలను తరలించడం చాలా దారుణమని ఇలాంటి తప్పుడు పనులు ఎప్పటికీ చేయకూడదని హితవు పలికారు. గిరిజనులతో పాటు ఇతర పేదలకు సైతం పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు.2006లో కాంగ్రెస్ ప్రభుత్వం అటవీ హక్కుల చట్టాన్ని ప్రారంభించి 2009లో వైయస్సార్ ముఖ్యమంత్రి హయాంలో ప్రతి రైతుకు అటవీ హక్కుల పత్రాన్ని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. ఇన్ని సంవత్సరాలనుండి లేని పట్టాల ఊసు ఎలక్షన్లు సమీపించడంతో మా ఒత్తిడికి తట్టుకోలేక పట్టాలు అందజేస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా నిరంకుషత్వ పాలనకు చరమగీతం పాడి ప్రజలను సంరక్షిస్తూ సంక్షేమ ఫలాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చల్లా నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి,మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి సయ్యద్, పిఎసిఎస్ డైరెక్టర్ యాకయ్య, మండల పార్టీ నాయకులు రాజం సారంగం,బొల్లం ఐలయ్య, రాజం సాంబయ్య, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఆసుపత్రి సూపరింటెండెంట్ గంట చంద్రశేఖర్**



**నవతెలంగాణ-మహాదేవపూర్**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ గంట చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ.. సహజంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రభలే అవకాశం అధికంగా ఉంటుందని అన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కాచి వడగాచిన నీటిని తీసుకో వడం మంచిదని సూచించారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు వృద్ధి చెంది జ్వరాలు వస్తాయన్నారు. వంట పాత్రలు ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి చిప్పలు, సీసాలు, టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసు కోవాలని, గ్రామ పంచాయతీ చెత్త వాహనం వచ్చినప్పుడు అందులో వేయాలన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకుని దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకో వాలని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో సురక్షితమైన నీటిని తాగాలని చిన్నపాటి జ్వరం వచ్చినా వైద్యులను సంప్రదించాలని అన్నారు. గ్రామీణ ప్రజలు సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కలిగి ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు వద్దుల విష యాల్లో అత్యంత జాగ్రత్త అవసరం అన్నారు. ఇలాంటి అనారోగ్య సమస్య ఏర్పడిన వెంటనే ప్రభుత్వాసుపత్రికి రావాలని ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల సదుపాయాలతో పాటు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి చికిత్స అందిస్తారని అన్నారు.

# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అంబటిపెల్లి పీహెచ్‌సీ డాక్టర్ మనోహర్ రెడ్డి**



**నవతెలంగాణ-మహాదేవపూర్**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అంబటి పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రండాక్టర్ మనోహర్ రెడ్డి శుక్రవారం నవతెలంగాన తో మాట్లాడుతూ సహజంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రభలే అవకాశం అధికంగా ఉంటుందని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కాచి వడగాచిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు.ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల వృద్ధి చెంది జ్వరాలు వస్తాయన్నారు. వంట పాత్రలు ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి చిప్పలు, సీసాలు, టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, గ్రామ పంచాయతీ చెత్త వాహనం వచ్చినప్పుడు అందులో వేయాలన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకుని దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో సురక్షితమైన నీటిని తాగాలని చిన్నపాటి జ్వరం వచ్చినా వైద్యులను సంప్రదించాలని అన్నారు. గ్రామీణ ప్రజలు సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కలిగి ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ముఖ్యంగా చిన్నపిల్లలు వద్దుల విషయాల్లో అత్యంత జాగ్రత్త అవసరం అన్నారు. ఇలాంటి అనారోగ్య సమస్య ఏర్పడిన వెంటనే ప్రభుత్వాసుపత్రికి రావాలని ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల సదుపాయాలతో పాటు వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉండి చికిత్స అందిస్తారని అన్నారు.



కార్పొరేట్‌కు దీటుగా...

# వైద్య సేవలు అందిస్తున్నాం

**మండల పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎ సుకుమార్**

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వ వైద్యశాలలన్నీ ప్రైవేటు కార్పోరేట్ వైద్యానికి దీటుగా వైద్య సేవలు అందిస్తున్నామని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఏ సుకుమార్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా పుర స్కరించుకొని శుక్రవారం డాక్టర్ సుకుమార్ నవతెలంగాణ తో మాట్లాడారు. ప్రభుత్వ వైద్యశాలను ఇప్పుడు ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. ఒకప్పుడు ఉన్న అపోహలు ఇప్పుడు ప్రజల్లో లేవని ప్రభు త్వం కూడా బడ్జెట్ కేటా యింపులో వైద్య రంగానికి ప్రాము ఖ్యత కల్పిస్తూ ప్రజా ఆరోగ్యానికి ప్రాధా న్యతను ఇస్తుందని అన్నారు. ప్రతిరోజు 100కు పైగా ఓపి, నమోదయితు న్నాయని గర్భిణీలు కూడా ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలో పురుడు పోసుకునేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. మెరుగైన సౌకర్యాలు ఉండడం వల్లే గర్భిణీ స్త్రీలు ప్రభు త్వాస్పత్రిలో సుఖ ప్రసవం జరుగుతుందన్న నమ్మకంతో ప్రభుత్వ వైద్యశాలను ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఒకప్పటికి ఇప్పటికీ ప్రజల్లో ప్రజా వైద్యశాలపై నమ్మకం ఏర్పడిం దని భవిష్యత్‌లో మెరుగైన సేవలు అందించి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని అన్నారు. గర్భిణీలు, పిల్లలు, బాలిం తలకు వారి సమీప గ్రామాల్లో ఉప ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అందించే కేసిఆర్ కిట్ పట్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ఇప్పటికే ప్రణాళికలను రూపొందించుకొని వైద్య శిబిరాల ఏర్పాటు ద్వారా అధిగమించనున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను కూడా ముందే పొందు పరచుకోవడం జరిగిందన్నారు. తమ సలహాలు సూచనల మేరకు ప్రజలు సహకరిస్తే ఎలాంటి వ్యాధులు ప్రబలే అవకాశమే లేదని అన్నారు. అందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తమ పరిస రాలను పరిశుభ్రంగా ఉంచు కొని తాగునీటి విషయంలో జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంలో ఎలాంటి లోపం దరిచేరదని అన్నారు. ఈ మండలంలో గ్రామీణ ప్రాంతమైన సంద్ర గూడెం గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగి చదువుకొని డాక్టర్‌గా తన సొంత మండల ప్రజలకు వైద్య సేవలు అందించడం తనకెంతో గర్వకారణంగా ఉందని అన్నారు. ఇలాంటి సదవకాశం కలగడం గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అన్నారు. నిరంతరం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వా ఆసుపత్రికి ప్రజలకు మంచి సంబంధాలు పెరిగేలా కృషి చేస్తానని అన్నారు.


# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**డాక్టర్ యస్ విశ్వకాంత్ తేజ, పిల్లల వైద్య నిపుణులు**



**నవతెలంగాణ- కోల్ బెల్ట్**

వర్షాకాలంలో చిన్న పిల్లల్లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు డా. యస్. విశ్వకాంత్ తేజ అన్నారు. శనివారం డాక్టర్స్ డే ని పురస్కరించుకొని చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మీడియాకు వివరించారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో చిన్నపిల్లల్లో వైరల్ ఫీవర్, డెంగీ, చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు విజంభించే అవకాశం ఉందన్నారు. చిన్న పిల్లల్లో జ్వరం, ఒళ్లనొప్పులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టరును సంప్రదించాలని సూచించారు. ఇక విష జ్వరాలు రాకుండా ఉండేందుకు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వండిన ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినాలని తెలిపారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలతో వాంతులు



విరేచనాలు వచ్చే అవకాశం ఉందన్నారు. జంక్ ఫుడ్, రోడ్ల పైన చిరుతిళ్లకు దూరంగా ఉండాలని తెలిపారు. వైద్య నిపుణుల సలహా లేకుండా ఎటువంటి మందులు పిల్లలపై ప్రయోగించరాదని తల్లిదండ్రులకు సూచించారు.

# భూపాలపల్లిలో అరుదైన శస్త్ర చికిత్స

**సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఘనత**

**నవతెలంగాణ- కోల్‌బెల్ట్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో గురువారం అరుదైన అక్రోమయో క్లావికల్ జాయింట్ రీకన్స్ట్రక్షన్ విత్ ఎండో బటన్ శస్త్ర చికిత్స విజయవంతం అయిందని హాస్పిటల్ ఎండి డాక్టర్ జి. రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోనంపేటకు చెందిన ఓ వ్యక్తి మూడు రోజుల క్రితం ట్రాక్టర్ మీద నుంచి కింద పడటంతో భుజంలో ఎముక విరిగింది. దీంతో అతన్ని పట్టణంలోని సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చేర్పించారు. అతన్ని పరీక్షించిన డాక్టర్లు శస్త్రచికిత్స చేయాలని సూచించారు. దీంతో డాక్టర్ యం. భరత్ కుమార్ ఆధ్వర్యంలోని డాక్టర్ల బందం నాలుగు



గంటల పాటు శ్రమించి జాయింట్ రీకన్ స్ట్రక్షన్ చేశారు. ఆపరేషన్ విజయవంతం అయిందని, ప్రస్తుతం ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్ భరత్ తెలిపారు.


# 2019 నోటిఫికేషన్ ఆధారంగా ఎంపిక : డీఈఓ పాణిని

**నవతెలంగాణ - ములుగు**

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశానుసారం సమగ్ర శిక్ష నందు ఖాళీగా ఉన్న ఎంఐఎస్ కోఆర్డినేటర్లు డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఐఆర్పిల భర్తీ ప్రక్రియ 2019 నోటిఫికేషన్ ఆధారంగా చేపట్టినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని తెలిపారు.శుక్రవారం మెరిట్ జాబితా ప్రకటించబడుతుందని తర్వాత జులై 3 న ఎంపికైన వారి జాబితా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ప్రచురిస్తారని వాటిపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా కూడా జులై 4 న తెలియపరచినట్లయితే అభ్యంతరాలను స్వీకరించి వాటిని పరిష్కరించి జులై 07 న రోస్టర్ పాయింట్ల ఆధారంగా తుది జాబితా ప్రకటిస్తారన్నారు. తదుపరి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసి అభ్యర్థులకు 10 న ఉత్తర్వులు అందజేస్తారన్నారు. ఈ నియామక ప్రక్రియ వల్ల ములుగు జిల్లాలో ఏడు మంది అభ్యర్థులు సమగ్ర శిక్ష నందు కాంట్రాక్టు పద్ధతిన ఉద్యోగాలు పొందనున్నారు.

# శ్రీశ్రీనివాస కిడ్నీ మెటర్నటీ సెంటర్‌లో ఆధునాతన లేజర్ చికిత్సలు

## ఎంఎస్‌యుసిహెచ్ యూరాలజిస్ట్, ఆండ్రాలజిస్ట్ డాక్టర్ రాంప్రసాద్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలో వేయిస్తంభాల గుడి ఎదురుగా ఉన్న మెయిన్ రోడ్డులోని శ్రీ శ్రీనివాస కిడ్నీ మెటర్నటీ హాస్పటల్ డాక్టర్ రాంప్రసాద్ రెడ్డి డాక్టర్స్ డే సందర్భంగా 'నవ తెలంగాణ'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చిన సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్ రెడ్డి 'నవ తెలంగాణ'తో మాట్లాడుతూ వరంగల్‌నగరంలో మొట్టమొదటి సారిగా అధునాతనమైన పద్ధతిలో లేజర్ ట్రీట్మెంట్ ద్వారాఆపరేషన్ చేయడం జరుగుతుంది. మా హాస్పిటల్‌లో రోజుకు 100 మందిని చూస్తే అందులో 90 మంది నిరుపేదలే ఉంటారు. నగరంలోని ఏ హాస్పిటల్‌కి వెళ్లినా నయంకాని జబ్బులు మా హాస్పిటల్లో నయమైన వారు ఎంతోమంది ఉన్నారన్నారు. మా హాస్పిటల్ ప్రత్యేకతలు ముఖ్యంగా చెప్పాలంటే ఫర్టిలిటీ లాపర్ స్కోపిక్‌సెంటర్ ద్వారా ట్రీట్మెంట్ చేయబడుతుంది, కిడ్నీలో రాళ్లను ఆపరేషన్ లేకుండా ఎండొస్కోపి, బ్లాస్టింగ్ పద్ధతి ద్వారా చికిత్స చేయడం జరుగుతుంది, మూత్రశాలకాంతులను ఇండస్కోపీ ద్వారా ట్రీట్మెంట్, ప్రొస్టేట్ గ్రంధి పెరుగుదలకు ఎండోస్కోపి ద్వారా ట్రీట్మెంట్, క్యాన్సర్ స్క్రీనింగ్ రాళ్లను ఆపరేషన్ లేకుండా ఇండస్కోపి టిప్స్ ద్వారా ట్రీట్మెంట్ చేయడం జరుగుతుంది. అండరలజీ సర్వీసులో అంగంగట్టిగా పడకపోవడం, శీఘ్రస్కలనానికి ట్రీట్మెంట్ ద్వారా పేషెంట్లకు ఎంతోమందికి నయంచేశామన్నారు.మూత్రలహనం ఎండోస్కోపీ ద్వారా ట్రీట్మెంట్ కిడ్నీలో ఆపరేషన్ లేకుండా తీయు పద్ధతి, స్త్రీలలో మూత్రంలో మంట,రక్తంకు చికిత్స, కిడ్నీలు ఫెయిలైన వారికి డయాలసిస్ ద్వారా ఆపరేషన్ చేయబడును.


















































# యువత గుండెను కాపాడుకోవడం ఎలా?



**నవతెలంగాణ-హనుమకొండ**

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఒక లక్ష జనాభాలో సుమారు 4000 కంటే ఎక్కువ మంది సడెన్ కార్డియక్ అరెస్ట్ వలన మరణిస్తున్నారని అంచనా అంతకుముందు 50,60 సంవత్సరాలు పైబడిన వారికి గుండెపోటు వచ్చేది కానీ ఈ మధ్యన 50 ఏళ్ల లోపు వారే కార్డియక్ అరెస్టుతో కుప్పకూలిపోతున్నారు నిన్ననే ప్రముఖ సింగర్ సాయి చంద్ 39 ఏళ్లకే మరణించడంతో రాష్ట్రంలోని యువత ఉలిక్కిపడుతున్నారు ప్రధానంగా కార్డియాక్ అరెస్టు ఎవరికి వస్తుంది అది రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ప్రధానంగా యువత గుండెను ఎలా కాపాడుకోవాలి ఇవన్నీ ప్రశ్నలకు సమాధానాలు కావాలంటే డాక్టర్స్ డే సందర్భంగా ప్రముఖ కార్డియాలజిస్ట్ శ్రీనివాస్ రామక తో 'నవతెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూ.

**నవ తెలంగాణ :** సార్ నమస్తే సడెన్ కార్డియాక్ అరెస్ట్ అంటే ఏమిటి?

**డాక్టర్ :** ఒక వ్యక్తి ఆకస్మాత్తుగా కుప్పకూలడం, శ్వాస అతి తక్కువగా ఉండడం లేక శ్వాస అసలుకే లేకపోవడం ,ఈ స్థితి కంటే ముందు చాతి నొప్పి, తల తిప్పడం, దడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వాంతి చేసుకోవడం, లేదా తెలివితప్పడం ,నాడీ లేకపోవడం ,ఇవన్నీ గుండెపోటు సడెన్ కార్డియక్ అరెస్టుకు దారి తీయవచ్చు...

**నవ తెలంగాణ :** హార్ట్ ఎటాక్ అంటే ఏమిటి?

**డాక్టర్ :** గుండెకు సరఫరా చేసే రక్తనాళాలల్లో అంతరాయం వలన గుండెకు రక్తం సరఫరా ఆగిపోవడం వలన గుండె కండరం చచ్చు పడిపోవడం హార్ట్ ఎటాక్ మరియు సడెన్ కార్డియాక్ అరెస్ట్ ఒకటి కాదు కానీ హార్ట్ ఎటాక్ సడెన్ కార్డియాక్ అరెస్టుకు దారి తీయవచ్చు..

**నవ తెలంగాణ :** సడెన్ కార్డియాక్, హార్ట్ ఎటాక్ నుండి ప్రాణాల్ని కాపాడటం ఎలా?

**డాక్టర్ :** హస్తాలతో సిపిఆర్ ప్రాణాలను కాపాడుతుంది ఏ ప్రత్యక్ష సాక్షి అయినా సడెన్ కార్డియక్ అరెస్టు సమయాన ఈ క్రింది సూచనలు పాటిస్తే ప్రాణాల్ని కాపాడవచ్చు.

**నవ తెలంగాణ :** సడెన్ కార్డియక్ అరెస్టు జరిగిందని గుర్తించడం తక్షణమే అత్యవసర వైద్య వ్యవస్థను అప్రమత్తం చేసి భారతదేశంలో 108 కు తక్షణమే ఫోన్ చేసి సహాయం అడగడం, ఏఈడి అందుబాటులో ఉంటే దాన్ని తీసుకురావడం, తక్షణమే హస్తాలతో సిపిఆర్ మొదలుపెట్టడం

**నవ తెలంగాణ :** సిపిఆర్ ఎలా చేస్తారు

**డాక్టర్ :** హస్తాలతో అతి బలంగా అతి వేగంగా చాతి మధ్యలో చాతి మర్దన చేయడం, నిమిషానికి 100 నుండి 120 మార్లు వేగంతో చాతి మర్దన చేయడం. కనీసం 5 సెమీ(2అంగుళాల)లోతులో చాతి మర్దన చేయడం, చాతి మర్దన చేస్తున్నప్పుడు అంతరాయం లేకుండా చూడడం.

**నవ తెలంగాణ :** హస్తాలతో సిపిఆర్ అంటే ఏమిటి?

**డాక్టర్ :** శ్వాస సమస్యలు లేని యుక్త వయస్కులలో గాని పెద్దవారిలో కానీ కార్డియాక్ అరెస్టు గుర్తించిన మొదటి కొద్ది నిమిషాలలో అనుసరించవచ్చు. మందులు అతి ఎక్కువ మోతదులో కానీ నీటి మునక పరిస్థితుల్లో చేయవద్దు. శరీరానికి ముఖ్యంగా మెదడుకు అవసరమయ్యే రక్తాన్ని సమర్థవంతమైన హస్తాలతో సిపిఆర్ అందిస్తుంది తద్వారా మెదడు దెబ్బతిన్న ప్రాంతాన్ని వివరించవచ్చుయుక్త వయసుకుల్లో పెద్దవారిలో గుండెపోటు జరిగిన కొద్ది నిమిషాలలో నిష్ణాతులైన వైద్య సహాయం అందడం కంటే ముందు సాంప్రదాయక సి పి ఆర్ కు సమానంగా సులభమైన హస్తాలతో చేసే ప్రక్రియ శాస్త్రీయంగా నిరూపించబడింది.

సమాజంలో కార్డియాక్ అరెస్టు మరణాలు ఆపాలంటే ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన ఉండాలి అందుకే ప్రతి సంవత్సరం నేను మెడికల్ విద్యార్థులకు సమాజంలోని ఉత్సాహవంతులైన యువతకు సిపిఆర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నాను ప్రభుత్వం కూడా పాఠశాల స్థాయి నుండి సిపిఆర్ పై పాఠ్యపుస్త కాలను ముద్రించాలి. సిపిఆర్ పై అవగాహన కోసం హన్మకొండ రాంనగర్లోని మా హాస్పిటల్ కు వచ్చినట్లయితే తప్పనిసరిగా అవగాహన కల్పిస్తాం...

# వైద్యవృత్తి కత్తి మీదసాము

## స్టెతస్కోప్ వేసుకున్న ప్రతి ఒక్కరూ వైద్యులు కారు
## నకిలీ వైద్యులతో సమాజానికి హాని
## ఐఎంఏ వరంగల్ బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ వద్దిరాజు రాకేష్



**నవతెలంగాణ-మట్టెవాడ**

వైద్య వత్తిని దైవంగా భావిస్తూ ఇష్టమైన వత్తిలో గత 25 ఏళ్లుగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తునే, తన తోటి వైద్యుల రక్షణ కోసం ఆసుపత్రుల రక్షణకొరకు నిరంతరంగ పోరాడుతూ తానాకాన్, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల రాష్ట్ర అధ్యక్షునిగా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ అధ్యక్షులుగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ముందుకు వెళుతూ అసలు వైద్యులు అంటే ఎవరు? ఎలా ఉండాలి ? అనే దానిని కూలంకశంగా వివరిస్తూ వైద్యులు, ఆసుపత్రులకు, ప్రజలకు, మధ్య ఉండాల్సిన సత్సంబంధాలపై ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు క్యూర్ వెల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వద్దిరాజురాకేష్‌తో డాక్టర్స్ డే సందర్భంగా 'నవ తెలంగాణ' తో ముఖాముఖి.

**నవతెలంగాణ :** ఒకవైపు వైద్యునిగా సేవలు అందిస్తూనే వైద్య సంఘాలలో క్రియా శీలకంగా ఉంటున్నారు ఎలా?

**ఐఎంఏ ప్రెసిడెంట్ :** ఇష్టమైన వత్తి వైద్యం ప్రజలకు సేవ చేయడం నా ధర్మం 9 పడకలతో ఆసుపత్రిని మొదలుపెట్టి 100 పడకలకు చేరుకోగలిగాను అంటే అది అందరి సహకారంతోనే సాధ్యం అయింది. క్యూర్ వేల్ ఆస్పత్రి ఇంత పెద్ద ఆసుపత్రిగా రూపాంతరం చెద్దడంలో ఎన్నో ఒడిదుడుకులు కష్ట, నష్టాలు, ఇబ్బందులను ఎదుర్కొన్నాను కనుకే మిగతా ఆసుపత్రులు, వైద్యుల రక్షణ కోసం వైద్య సంఘాలలో క్రియాశీలకంగా పని చేస్తున్నాను.

**నవతెలంగాణ :** అసలు వైద్యుడు అంటే ఎలా ఉండాలి?

**ఐఎంఏ ప్రెసిడెంట్ :** ఆరు నెలలకు ఒక్క సెమిస్టర్ చొప్పున 9 సెమిస్టర్లు పూర్తి చేయడానికి 12 గంటలు శ్రమపడి 52 నెలల పాటుగా కష్టపడి మెడికల్ లో డిగ్రీ సంపాదించినకనే డాక్టర్ పట్టా వస్తుంది, సంవత్సరం పాటు హౌస్ సర్జన్ గా ప్రావీణ్యత సంపాదించుకొవలి, పీజీ కోసం మరో 3 సంవత్సరాలు, ఎం సి హెచ్, డిఎంకోసం మరో ఏడాది ఇలా 15 సంవత్సరాల పాటు ఏకధాటిగా వైద్య శాస్త్రాన్ని చదివిన వారే వైద్యులుగా ప్రావీణ్యతను సాధిస్తారు. కానీ అదే వైద్యం నేడు అంగట్లో సరుకుల వీధి వీధికి బూటకపు దొంగ డాక్టర్లు తయారు అవుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటున్నారు.

**నవతెలంగాణ:** ప్రైవేటు ఆసుపత్రుల్లో దోపిడి పై ఎన్నో వార్తలు వస్తున్నాయి అందులో వాస్తవం లేదా?

**ఐఎంఏ ప్రెసిడెంట్ :** అన్ని ఆసుపత్రులను , అందరి వైద్యులను ఒకే కోణంలో చూడరాదు, మనదేశంలో ఎంతోమంది వైద్యులు పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందించారు. ముందుగా చెప్పేది ప్రభుత్వం ఆస్పత్రులను వ్యాపార కేంద్రాలుగా చూడోద్దు. నేటి పరిస్థితుల్లో ఒకఆస్పత్రిని ప్రారంభించాలి అంటే ఎన్నో వ్యయప్రయాసాలకు ఒర్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అనుమతుల పేర్లతో 18 రకాల పత్రాలను సమకూర్చుకోవడనికి వ్యయం తడిసి మోపెడవతుంది. కమర్షియల్ ట్యాక్స్ 55శాతం నుండి 60శాతం వరకు ప్రభుత్వానికి చెల్లించాలి. జీఎస్టి, ఎలక్ట్రిసిటీ, సిబ్బంది వేతనాలు, లోనూ నెల నెల కిస్తీ లు ఆసుపత్రుల పై భారం పడుతుండడంతో ఆ భారాన్ని మోయలేక ప్రజలపై వేయాల్సిన తప్పని పరిస్థితి.

**నవ తెలంగాణ :** వైద్య సంఘాల పదవుల్లో ఉన్నారు ప్రభుత్వాన్ని రాయితీల కోసం డిమాండ్ చేయొచ్చు కదా?

**ఐఎంఏ ప్రెసిడెంట్ :** ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో వైద్య సంఘాల తరపున ప్రభుత్వానికి ఎన్నోసార్లు మోరో పెట్టుకున్నాం. పేదలకు వైద్యం అందించడం కోసం ప్రైవేటు ఆసుపత్రులకు రాయితీలు ఇవ్వాలని ప్రభుత్వ టాక్సీలు వేయకూడదని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ముఖ్య మంత్రి కి ఎన్నోసార్లు విన్నవించుకున్నాం. ఇతర దేశాల్లో ఉన్న మాదిరిగా వైద్య రంగంలో మార్పులు తీసుకొని చర్యలు చేపట్టాలని కోరాం.

**నవ తెలంగాణ :** ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటే ప్రజలపై భారం ఉండదు?

**ఐఎంఏ ప్రెసిడెంట్ :** అభివృద్ధి చెందిన అమెరికాలో ప్రతి పౌరునికి హెల్త్ ఇన్సూరెన్స్ అనేది తప్పనిసరిగా ఉంటుంది. ఆ ఇన్సూరెన్స్ ద్వారా ఎక్కడికి వెళ్లినా ఆసుపత్రిలో వైద్యంచేసి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి డబ్బులు తీసుకోవడం జరుగుతుంది. యూకేలో ప్రభుత్వమే అన్ని ఆసుపత్రులను ఆధీనంలో ఉంచుకొని ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందిస్తుంది మన దేశంలో అలాంటి పరిస్థితి లేదు. పౌరులకు హెల్త్ ఇన్సూరెన్స్ అనేది లేకపోవడం అత్యంత దురదష్టకరం దీనివల్లే ప్రజలకు ఆరోగ్య సమస్య వస్తే ఆర్థికంగా నష్టపోవాల్సిన పరిస్థితి. అలాగని ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందించే పరిస్థితి మన వద్ద లేదు.

**నవ తెలంగాణ :** ఆరోగ్యశ్రీ పథకంలో ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే కదా?

**ఐఎంఏ ప్రెసిడెంట్ :** మంచి ప్రశ్న ఉద్దేశం మంచిదే ఆరోగ్యశ్రీలో ఆసుపత్రి నమోదు అయితే నాటి నుండి ఆరోగ్యం శ్రీ ఆసుపత్రుల్లో అయినా సర్జరీలకు సరైన సమయానికి బిల్లులు అందలేని పరిస్థితి ప్రస్తుతం ఉంది. ఆరోగ్యశ్రీ పథకంలో 2009 లో ఇచ్చిన రేట్లు నేటికీ ఉండడం. అన్ని రేట్లు పెరిగిన ఆరోగ్యశ్రీ సర్జరీల రేట్లు పెరుగకపోవడం పాత రేటుకు సర్జరీలు చేసిన ఆ డబ్బులు సమయానికి ఆసుపత్రులకు అందకపోవడంతో చిన్న ఆసుపత్రులు క్లిష్ట పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి.

**నవతెలంగాణ :** దొంగ వైద్యులపై దృష్టి సారిస్తున్నారా ?

**ఐఎంఏ ప్రెసిడెంట్ :** బస్సును నడపాలంటే డ్రైవర్ కి లైసెన్స్ అవసరం, లాయర్ కి లా పట్టా ఇలా ఏ వత్తిని తీసుకున్న వారి వారి నైపుణ్యాన్ని పరిగణలోకి తీసుకొని చదువుల ఆధారంగా పట్టాలు పొంది వారి వారి వత్తి ధర్మాన్ని నిర్వహిస్తున్నారు. అందుకు భిన్నంగా వైద్య వత్తి అంగట్లో సరుకుల తయారవడం బాధాకరం మెడలో స్టెతస్కోపు వేసుకున్న ప్రతి ఒక్కరు వైద్యులు కారు. వాడ వాడకు స్టెతస్కోప్ వేసుకొని దొంగ వైద్యులు దర్శనం ఇస్తున్నారు. అవగాహన రాహిత్యం డోసుకు మించి ఇంజక్షన్లు ఇవ్వడం మోతాదుకు మించి మందులతో ప్రజల ప్రాణాల మీదికి తెస్తున్నాయి.

**నవతెలంగాణ :** చివరగా ప్రజలకు, వైద్యులకు ఎలాంటి సంబంధాలు ఉండాలి..

**ఐఎంఏ ప్రెసిడెంట్ :** ప్రతి ఒక్క డాక్టరు ఇష్టంతో వైద్య వత్తిని స్వీకరిస్తారు. వ్యాపార దక్కోణంతో కాకుండా సేవ చేయాలనే ఆలోచనతో కష్టపడి చదివి మెడిసిన్ పట్టా పొంది. ప్రజలకు వైద్య సేవలను అందిస్తారు. ఎవరిపై ఎటువంటి కోపం కక్ష లేకుండా తన వత్తి ధర్మాన్ని పాటించాలని చూస్తారు. ప్రజలు ప్రాణాపాయ స్థితిలో వస్తే ప్రాణాలు కాపాడాలనే ఒకే ఒక లక్ష్యంతో వైద్యాన్ని అందిస్తారు. దైవ నిర్ణయం వల్ల కొన్ని సందర్భాల్లో వైద్యుని చేయి దాటి ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి వస్తుంది. అలాంటి సందర్భాల్లో ప్రజలు సహనం కోల్పోయి వైద్యులపై దాడి చేయడం ఆసుపత్రులను ధ్వంసం చేయడం శ్రేయస్కరం కాదు. రోగి వైద్యున్ని దేవుడుగా ఎలా అనుకుంటారో. ఒక వైద్యుడు రోగిని కూడా దైవంగా తన వాళ్ళు గ భావిస్తాడు. అ విషయాన్ని ప్రజలు మరిచిపోవద్దు. ఒక క్షణం సహనంతో ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలి. ఒకవేళ వైద్యుడు కావాలని తప్పు చేస్తే కఠినంగా శిక్షించాలి అందుకు వైద్యులు కూడా శిక్ష అర్హులే అవుతారు.

# తండ్రి ఆశయాల సాధనను కొనసాగిస్తూ ముందుకు సాగుతున్న డాక్టర్ సనత్ కుమార్













**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**

డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ సనత్ ఎం.డి జనరల్ మెడిసిన్ గారిని కలిసి వారికి డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ వారితో నవతెలంగాణ జరిపిన ఇంటర్వ్యూ. వారి కుటుంబ నేపథ్యం తండ్రి పేరు డాక్టర్ సురేందర్ కేఎంసీ ప్రిన్సిపాల్‌గా పని చేశారు. ఎంజీఎం సూపరింటెండెంట్‌గా, డీన్‌గా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులుగా ఉన్నారు.

### పేద ప్రజల జీవితంలో వెలుగు నింపిన డాక్టర్ సురేందర్

వరంగల్ కరీంనగర్ జిల్లాలో పేద ప్రజలకు చేసిన సేవలు ఎప్పుడికి మరువలేని సేవలు అవి డాక్టర్ సురేందర్‌కే సొంతం ప్రజలు అతడిని ఒక్క దేవుడిలా కొలిచేవారు. వరంగల్ జిల్లా కాకతీయ మెడికల్ కాలేజీ లో ప్రిన్సిపాల్ గా డాక్టర్ గా సురేందర్ తనదైన శైలిలో ప్రత్యేకమైన ముద్ర వేయడం అభివృద్ధి చేయడం అతనికే సొంతం అని చెప్పక తప్పదు.ఒక్క వైపు కాకతీయ మెడికల్ కాలేజీ భూములను కాపాడుకుంటూ మెడికల్ కాలేజ్ విద్యార్థుల అవసరాలకు అనగుణంగా బ్యాంక్ అందుబాటులో ఉంటే బాగుంటుంది అని ఏర్పాటు చేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ సురేందర్ ఎంజిఎం హాస్పిటల్ సుపర్డెంట్ గా తనదైన ముద్ర డాక్టర్ వేసిన డాక్టర్ సురేందర్ .తెలంగాణలో హైదరాబాద్ ఉస్మానియా తరువాత వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో పేద ప్రజలకు అన్ని విధాలుగా వైద్యం అందుబాటులో ఉండాలి అని ఒకే సారి 13 విభాగాలకు సంబంధించిన వైద్య పరికరాలు అప్పటి ఉమ్మడి అద్ర ప్రదేశ్ రాష్ట్రం లో ప్రభుత్వం నుండి వచ్చే విధంగా కషి చేసిన డాక్టర్ సురేందర్. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో మెంబర్ గా ఉన్న డాక్టర్ సురేందర్ వరంగల్ శివనగర్ అండర్ బ్రిడ్జి వద్ద గోల్కొండ రైలుకు జరిగిన ప్రమాదంలో గాయపడిన అనేకమంది కి వైద్యం అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ సురేందర్ ఎంజిఎం హాస్పిటల్ ఆవరణలో సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ను రేడియాలజీ విభాగం ఏర్పాటుకు కషి చేశారు ఎంజీమ్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలుపరిచారు ఎంజిఎం హాస్పిటల్ లోని ఎస్బిఐ బ్యాంకు అభివద్ధికి కషిచేసి హాస్పటల్లో హెల్ప్ లైన్ విధానాన్ని ఏర్పరిచారు డాక్టర్ సురేందర్ గారు భౌతికంగా లేకున్నా ప్రజల గుండెలో ఏప్పడికి నిలిచిపోతారు. వైద్యో నారాయణ అన్న విధంగా డాక్టర్ సుందర్ నీ ప్రజలందరూ ఒక దేవుడిలాగా కొలిచేవారు తండ్రి నుంచి సేవ లక్షణాలు అందిపించుకున్న డాక్టర్ సనత్ కుమార్ ప్రజలకు వైద్యం అందించే విషయంలో తనదైన ముద్ర వేసుకున్నారు. డాక్టర్ సనత్ కుమార్ ఎండి జనరల్ మెడిసిన్ ఫిజీషియన్, షుగర్ వ్యాధి నిపుణులు అసోసియేట్ ప్రొఫెసర్ వీరి స్వస్థలం హనుమకొండ వీరి విద్యాభ్యాసము సెంట్‌పాల్స్ స్కూల్లో జరిగింది మొదట డాక్టర్ సురేందర్ వారి తాత అయినా టి వీరయ్య భీష్మ పితామహుడు గంగా గార్డెన్ రూపశిల్పి జిపిఎస్ఎస్ ట్రస్ట్ చైర్మన్ కిన్నెరసాని ప్రాజెక్టు నిర్మాత ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో చీఫ్ ఇంజనీర్ గా ఆ కాలంలోనే పనిచేసి పదవీ విరమణ చేశారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్ లో మొదటి బ్యాచ్ మరియు జయశంకర్ ప్రొఫెసర్ కి మంచి మిత్రుడువీరి తాత లాగా ఇంజనీరు అవుదామనుకున్నారు కానీ వారి నాన్న డాక్టర్ సురేందర్ పేద ప్రజలకు చేస్తున్న వైద్య సేవల కు ఆకర్షితుడై డాక్టర్ అవ్వాలని గుంటూరులో ఇంటర్నెట్ పూర్తి చేసి ఖమ్మంలో మమతా మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసి అమెరికాలో రెండు సంవత్సరాలు విద్యనభ్యసించి పనిచేసి జనరల్ సెక్రెటరీగా ఐఎంఏ వరంగల్ బాధ్యతలు నిర్వర్తిస్తూ అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంటర్నల్ మెడిసిన్ ఎంజీఎం కేఎంసిలో విధులు నిర్వహిస్తూ గొర్రెకుంట లోని ఆనందం ఆశ్రమం కి ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఉంటూ సేవలందిస్తున్నారు ఉత్తమ వైద్యుడి గా అవార్డు స్వీకరించి బాలవికాస కు సలహాదారునిగా రెడ్ క్రాస్ సభ్యునిగా గంగా గార్డెన్ ట్రష్ కి చైర్మన్ గా కోవిడ్ టైం లో సూర్యాపేటలో సేవలందించి పర్యావరణ పరిరక్షణ పైన గల మక్కువతో 1000 పైగా మొక్కలు నాటి ఓల్డ్ ఏజ్ కి డొనేషన్లు ఇస్తూ సమాజ సేవ చేస్తున్నారు ఐఎంఏ లో ఆన్ రెబల్ సెక్రటరీగా ఉండి తోటి ఉద్యోగులకు వివిధ పథకాలు స్కీం ల గురించి అవేర్నెస్ కల్పిస్తూ అసోసియేట్ ప్రొఫెసర్ గా ఫార్మ్ డి విద్యార్థులకు విద్యను బోధిస్తూ ఇంటర్నేషనల్ జర్నల్ లో కూడా పబ్లిష్ అయ్యారు.



# హనుమకొండలో సకల సౌకర్యాలు

## డాక్టర్ రాంప్రసాద్ రెడ్డి

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

హనుమకొండలో వేయి స్తంభాల గుడి ఎదురుగా ఉన్న మెయిన్ రోడ్డులోని శ్రీ శ్రీనివాస కిడ్నీ మెటర్నిటీ హాస్పటల్ డాక్టర్ రాంప్రసాద్ రెడ్డి ఈరోజు డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చిన సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ నగరంలో మొట్టమొదటిసారిగా అధునాతనమైన పద్ధతిలో లేజర్ ట్రీట్మెంట్ ద్వారా ఆపరేషన్ చేయడం జరుగుతుంది. మా హాస్పిటల్‌లో రోజుకు పేద కుటుంబం నుంచి వచ్చిన ఎంతోమందికి ట్రీట్మెంట్ అందించడం జరుగుతుంది. గత పదిహేను సంవత్సరాల నుండి హన్మకొండ నగరంలో విశేష సేవలు అందిస్తూ పేదలకు అండగా నిలుస్తున్న సేవలను ప్రజలు గుర్తు చేసుకుంటారని, రోజుకు మా హాస్పిటల్లో 100 మందిని చూస్తే అందులో 90 మంది నిరుపేదలే ఉంటారు హనుమకొండ నగరంలోని ఏ హాస్పిటల్ కి వెళ్లిన నయం కాని జబ్బులు మా హాస్పిటల్లో నయమైపోయిన వారు ఎంతో మంది ఉన్నారు. మా హాస్పిటల్‌లో మా ప్రత్యేకతలు ముఖ్యంగా చెప్పాలంటే ఫర్టిలిటీ లాపర్ స్కోపిక్ సెంటర్ ద్వారా ట్రీట్మెంట్ చేయబడుతుంది, కిడ్నీలో రాళ్లను ఆపరేషన్ లేకుండా ఎండోస్కోపి, బ్లాస్టింగ్ పద్ధతి ద్వారా చికిత్స చేయడం జరుగుతుంది, మూత్రశాల కాంతులను ఇండస్కోపీ ద్వారా ట్రీట్మెంట్, ప్రోస్టేట్ గ్రంధి పెరుగుదలకు ఎండోస్కోపి ద్వారా ట్రీట్మెంట్, క్యాన్సర్ స్క్రీనింగ్ రాళ్లను ఆపరేషన్ లేకుండా ఇండస్కోపి టిప్స్ ద్వారా ట్రీట్మెంట్ చేయడం జరుగుతుంది. హన్మకొండ నగరంలో పేదలకు నిస్వార్ధంగా సేవలు అందిసున్నారు.

# ప్రాథమిక వైద్యం మరింత బలోపేతం కావాల్సిందే

## నియామకాలపై దృష్టి సారించాల్సిందే

**నవతెలంగాణ-వరంగల్ డెస్క్**




ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరగకుండా ఆ సమాజం ప్రగతిని సాధించలేరనేది సత్యం. కరోనా మహమ్మారితో ప్రపంచవ్యాప్తంగా ఆర్థికంగా బలంగా ఉన్న దేశాలకు సైతం మహమ్మారి దెబ్బకు వణికిపోవడం, ప్రజారోగ్య వ్యవస్థ బలంగా ఉన్న దేశాలు ధీటుగా ఎదుర్కొనడం కండ్ల ముందు సాక్షాత్కరించిన దృశ్యం. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వాలు ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించాయి. అదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వైద్యవ్యవస్థను బలోపేతం చేసేందుకు పూనుకున్నది. ప్రభుత్వం తీసుకుంటున్న అనేక చర్యలు, కార్యక్రమాలు పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి. అదే సమయంలో ప్రాధాన్యతలను గుర్తించాల్సిన విషయంపై పలు సూచనలు వస్తున్నాయి. వాటిని పరిగణలోకి తీసుకుంటే ప్రజలకు మరింత మేలు జరిగే అవకాశముంది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నది. ఇప్పటికే ప్రభుత్వ, ప్రయివేటు మెడికల్ కాలేజీల నుంచి రాబోయే మూడు, నాలుగేండ్లలో ప్రతి ఏడాది 8 వేల మందికిపైగా ఎంబీబీఎస్ పూర్తి చేసుకుని బయటికొచ్చే వారి సేవలను ప్రజలు ఉపయోగించుకునేలా నియామకాలు చేపట్టాల్సి ఉంటుంది. లేకపోతే ప్రయివేటు లేదా విదేశాలకు ఉపాది కోసం వెళ్లే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ఇప్పటికే రాష్ట్రంలో మాతా, శిశు మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించగలిగింది. వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ కార్యక్రమాల్లోనూ ముందు వరసలో నిలిచింది. అదే సమయంలో ప్రాథమిక వైద్యాన్ని బలోపేతం చేసేందుకు పెద్ద ఎత్తున బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాల వ్యవస్థను తీసుకొచ్చి వైద్యరంగాన్ని మూడంచెల నుంచి ఐదంచెల వ్యవస్థగా మార్చి క్రమబద్ధీకరించే ప్రయత్నం చేసింది. వీటి ద్వారా ప్రజలకు చిన్న, చిన్న రోగాలు వచ్చిన సందర్భాల్లో మందులిచ్చేందుకు ఉపయోగిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివారణ, చికిత్స, పునరావాసం, అవసానదశలో ఉపశమనం (పాలియేటివ్ కేర్) లాంటివి ప్రాథమిక ఆరోగ్య దశలోనే అందేలా చూడాలని సూచించింది. ఆ మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తీర్చిదిద్దితే బాగుంటుందని డాక్టర్లు సూచిస్తున్నారు. ఆరోగ్య అవగాహన, దాని పట్ల ప్రేరణ కలిగిస్తూ, ప్రవర్తనలు, అలవాట్ల వల్ల వచ్చే రోగాల నుంచి బయటపడేందుకు ప్రాథమిక స్థాయిలోనే నిర్మాణం ఉండాల్సిన అవసరముంది. అక్కడి ప్రాథమిక వైద్యమందించే డాక్టర్లకు ఈ మేరకు తగిన శిక్షణ ఇస్తే బాగుంటుంది. ఈ దిశగా కుటుంబంలోని అన్ని వయస్సుల వారి ఆరోగ్యాన్ని చూడగలిగిన ఫ్యామిలీ మెడిసిన్ చదివిన వైద్యుల సేవలను ఉపయోగించుకోవచ్చు. ఇప్పటికే ఫ్యామిలీ మెడిసిన్ (కుటుంబ వైద్యం) చదివిన వారి సేవలను ఉపయోగించుకున్న రాష్ట్రాలు, దేశాల్లో ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ బలోపేతంగా ఉన్న అనుభవాలున్నాయి. పాఠశాల స్థాయిలోనే ఆరోగ్య అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా కూడా మెరుగైన ఫలితాలుంటాయని నిపుణులు సూచిస్తున్నారు.

### ప్రాథమిక ఆరోగ్యానికి ఎక్కువ నిధులు కేటాయించాలి : డాక్టర్ శ్రీనివాస్

ఆరోగ్యరంగ బడ్జెట్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎక్కువ నిధులు కేటాయించాలని అకాడమీ ఆఫ్ ఫ్యామిలీ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ సూచించారు. ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరగడం శుభపరిణామం. మాతా, శిశువుల ఆరోగ్యం, మరణాలను తగ్గించారు. వ్యాక్సినేషన్ ప్రక్రియ లాంటి వాటిలో మంచి ప్రగతి కనిపిస్తున్నది. నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ) క్లినిక్‌లు నామమాత్రంగా మారాయి. వాటిలో ఉన్న వైద్యులకు బిహేవియర్ ఛేంజ్ కౌన్సిలింగ్ పద్ధతిపై శిక్షణ ఇవ్వాల్సిన అవసరముంది. ఎన్ఎంసీ గుర్తించిన ఫ్యామిలీ మెడిసిన్ రెండు సంవత్సరాల కోర్సును జిల్లా ఆస్పత్రులు, 50 బెడ్లు, 100 బెడ్లు ఉన్న ఆస్పత్రుల్లో ప్రారంభించాలి. ఫ్యామిలీ మెడిసిన్ చేసిన డాక్టర్ల సేవలు ప్రాథమిక ఆరోగ్య సేవల్లో గణనీయంగా ఉపయోగపడతాయి.

# రాహుల్ గాంధీ సభకు వేలాదిగా తరలి రండి

**నవతెలంగాణ-గార్ల**



ఈ నెల 2వ తేదీన ఖమ్మం పట్టణంలో జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ హాజరు అవుతున్నారని ఈ సభకు వేలాది మంది ప్రజలు తరలి రావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు కోరారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ పార్టీ అనుసరిస్తున్న విధానాలు,రాష్ట్రంలో బీఆర్ ఎస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రానున్న ఎన్నికలలో దేశంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఈ బహిరంగ సభ ద్వారా సమర శంఖం పూరించనుందని చెప్పారు. మధిర ఎమ్మెల్యే భట్టీ విక్రమార్క పాదయాత్ర, ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరిక సందర్భంగా నిర్వహించే ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల నాయకులు కష్ణ గౌడ్,శంషాద్ బేగం, సుందర్,భిక్షపతి, జె న్నయ్య,నరసయ్య, హరి, టి. శ్రీనివాస్, మోహన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# సాయిచంద్ మరణం పార్టీకి తీరని లోటు

## మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**



తెలంగాణ ఉద్యమకారుడు కవి, గాయకుడు, రచయిత ఉద్యమ సమయంలో చురుకైన పాత్ర పోషించి, ఎదుగుతున్న సమయంలో గుండె పోటు తో అకాల మరణం ఎంతో కలచి వేసిందని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. నియోజక వర్గ కేంద్రంలో తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి సాయిచందు మరణానికి మౌనం పాటించి మాట్లాడారు. స్వరాష్ట్ర ఉద్యమంలో ఈ ప్రాంతంలో తన పాట ద్వారా చైతన్య పరిచిన తీరును వివరించారు. చిల్పూర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో మాతంగి రాజేశ్వరి అనారోగ్యంతో మరణించగా, రూ. 15వేల ఆర్థిక సాయం అందించారు. స్టేషన్ ఘన్ పూర్ మాజీ ఎంపిటిసి గట్టు రమేష్ తల్లి గట్టు రాజమ్మ, శివుని పల్లిలో తోట రనీష్ మత దేహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి, బాలరాజు, తోట సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-4 పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

## కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య

**నవతెలంగాణ - స్టేషన్ ఘన్ పూర్**



గ్రూప్ - 4 పరీక్షకు పటిష్ట ఏర్పాట్లను చేసినట్లు జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ కేంద్రంలో 7పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాల వరకు మొదటి పేపర్ పరీక్ష ఉంటుంది. మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రెండవ పేపర్ పరీక్ష ఉంటుంది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గైడ్ లైన్స్ ను ప్రతి ఒక్కరు చదివి నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. కృష్ణవేణి, తహశీల్దార్లు పూల్ సింగ్ చౌహాన్, దేవా సింగ్, ఆర్ఐ అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా జీడి రమేష్

**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**



జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా రీసెర్చ్ స్కాలర్ జీడి రమేష్ నియమిస్తున్నట్లు అధ్యక్షుడు పొనుగంటి రామ్మూర్తి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం రమేష్ డివిజన్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. తెరసం రాష్ట్ర అధ్యక్షుడు డా. నాలేశ్వరం శంకరం, ప్రధాన కార్యదర్శి డా. వి శంకర్ ఆదేశానుసారం ఈ నియామకం జరిపినట్లు తెలిపారు. కవిగా, కథకునిగా, పరిశోధకుడిగా, సాహిత్య ప్రస్థానం సాగిస్తున్న రమేష్ నియామకం పట్ల సాహిత్య కళా సంస్థలు, పలువురు ప్రశంసిస్తున్నారు.

# గ్రూప్ ఫోర్త్ పరీక్షల ఏర్పాట్లు పూర్తి

**నవతెలంగాణ-నెల్లికుదురు**

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నేడు నిర్వహించబోయే గ్రూప్ ఫోర్త్ పరీక్షల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆ సెంటర్ సి ఎస్ శుక్రవారం వెంకటరాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు నిర్వహించబోయే గ్రూపు ఫోర్త్ పరీక్షలకు 432 మంది విద్యార్థులు హాజరు అవబోతున్నారని వీరికి పరీక్ష కేంద్రంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు 18 రూములలో ఒక్కొక్క రూముకు 24 మంది చొప్పున పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేసామని మొత్తం పరీక్షలు రాయబోయే విద్యార్థులు 432 మంది ఉంటారని అన్నారు. ఈ పరీక్ష కేంద్ర పరిధిలో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. ఈ పరీక్ష కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాసుకునేందుకు అన్ని ఏర్పాట్లను ఏర్పాటు చేశామని తెలిపారు.

# జాగ్రత్తలు పాటిద్దాం... ఆరోగ్యంగా ఉందాం...

నవతెలంగాణ-భూపాలపల్లి

ఇటీవల కాలంలో వర్షాలు భారీగా కురిశాయి. దీనివల్ల మురికి నీరు చేరి.. దోమలు ఎక్కువైపోయాయి. పైగా వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు అధికమవుతున్నాయి. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులుమ రాకుండా తగు జాగ్రత్తలు పాటిస్తే రోగాలు దరిచేరవని వైద్యఅధికారులు తెలుపుతున్నారు. వాతావరణం ఉన్నట్టుండి మారడంతో సీజనల్ వ్యాధులు కూడా అంతే వేగంగా వ్యాపిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇప్పటికే చాలా ప్రాంతాల్లో చాలా మంది సీజనల్ జ్వరాలతో మంచం పట్టారు. ఈక్రమంలో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచిస్తున్నారు. అలాగే దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ



సమస్యలు, తిన్న ఆహారం జీర్ణంకాక పోవడం వంటివి సీజనల్‌గా వస్తుంటాయి. వర్షాకాలంలో అయితే ఇన్ఫ్లుఎంజా, మలేరి యా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్- ఏ తదితరవి వెలుగు చూస్తుంటాయి. ఈ వ్యాధులు బారిన అన్నీ వయసుల వారు పడుతుం టారు. కానీ చిన్న పిల్లలు, వద్ధుల్లో ఈ వ్యాధుల వలన ఎక్కువ హానీ ఉంటుందని డాక్టర్లు తె లుపుతున్నారు. కలుషిత ఆహరం, మురికి నీరు. ఎక్కవ కాలం ఒకే ప్రాంతంలో నిలిచి ఉన్న మురుకి నీరు.. దోమలు వ్యాధులకు ప్రధాన కారణం. దోమల వల్ల మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలుతాయి. వాటిని ముందుగా గుర్తించి చికిత్స చే యించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

**టైఫాయిడ్ :**

టైఫాయిడ్ లేదా కలుషిత ఆహారం వల్ల వికారం, వాంతులు, విరేచనాలు, కడు పు నొప్పి వచ్చే అవకాశం ఉంది. ఇలాంటి లక్షణాలు కనిపించినట్లయితే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. వారి సూచనల మేరకు మలేరియా, డెంగ్యూ జ్వరం, స్క్రబ్ టైఫస్, లెప్టోస్పి రోసిస్, తదితర పరీక్షలు చేయించుకోవాలి.

**తీసుకోవాల్సిన చర్యలు:**

చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల కరోనాను అరికట్టడం తో పాటు అతిసార వ్యాధిని, ఇతర సీజనల్ వ్యాధులను కూడా దూరం చేసుకోవచ్చు. తీసుకునే ఆహారం, తాగే నీటి విషయంలో జాగ్రత్త వహించాలి. కలుషిత ఆహారం, నీటిని దూరంగా ఉంచడం వల్ల డయేరి యా, టైఫాయిడ్ జ్వరం నుంచి రక్షణ పొం దవచ్చు. డెంగ్యూ, మలేరియాల జ్వరాలు సోకకుండా ఉండా లంటే దోమలు కుట్ట కుండా దోమతెరలు, రిపెల్లెంట్లు ఉపయో గించాలి. మనం నివసిస్తున్న ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. చుట్టుపక్కలా ఎక్కడా మురుగు నీరు నిలిచిపోకుండా చూసుకోవాలి. వీలైనంత వరకు తాజా ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కాచి చల్లార్చిన నీటిని తీసుకోవడం ద్వారా ఆరో గ్యంగా ఉండొచ్చు. పానీపూరీ , పండ్ల రసా లు, ఇతర జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండా లి. మాస్క్ ధరించడం వల్ల సాధారణ జలుబు, ఫ్లూ వంటి శ్వాసకోశ వ్యాధుల నుంచి దూరంగా ఉండొచ్చని వైద్యులు తెలుపుతున్నారు.

## 'సాయిచంద్'కు ఘన నివాళులు



**నవతెలంగాణ-మహదేవపూర్**

సాయిచంద్ ఆకస్మిక మృతి పట్ల మహదేవపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టి ఘటన నివాళులర్పించారు. బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షినిరాకేష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ ఆకస్మిక మృతికి సంతాపంగా మహదేవ పూర్ గ్రామ పంచాయితీ నుండి తెలం గాణ అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**నవతెలంగాణ-గోవిందరావుపేట**

మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన మాచర్ల స్ఫూర్తికి రూ.13000, చెవుగాని ఆంజనేయులుకు రూ.9000 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరయ్యాయి. శుక్రవారం ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు వేల్పుగొండ ప్రకాష్, ఎంపీటీసీలు గుండేబోయిన నాగలక్ష్మి - అనిల్ యాదవ్, చాపల ఉమాదేవి - నరేందర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ తేళ్ల హరిప్రసాద్, వెల్పుగొండ పూర్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, సామ శ్రీను, పెద్దాపురం మొగిలి తదితర నాయకులు పాల్గొన్నారు.



### రాబోవు ఎన్నికల నిర్వహణకు

## సన్నద్ధం కావాలి : వరంగల్ సీపీ

**వరంగల్ పోలిస్ కమిషనర్ ఏవీ రంగనాథ్**

**నవతెలంగాణ-వరంగల్**

రానున్న శాసనసభ ఎన్నికల నిర్వహణకు పోలీసు అధికారులు సన్నద్ధం కావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. నెలవారి నేర సమీక్షా భాగంగా శుక్రవారం వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో కాజీపేటలోని నిట్ సమావేశ ప్రాంగణంలో నేర సమీక్షా సమావేశం ఏర్పాటు చేసారు. డీసీపీ లు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సమా వేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా ఆదివారం నిర్వహింబడే గ్రూప్ 4 పరీక్ష లను ప్రశాంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై క్రైమ్స్ డీసీపీ మురళీ ధర్‌ను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని, అభ్యర్ధులను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. అనంతరం రానున్న ఎన్నికలపై చర్చించారు. చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడిన వారితో పాటు గతంలో ఎన్నిక సందర్భంగా నేరాలకు పాల్పడిన వ్యక్తులను బైండోవర్ చేయా లని, డబ్బు, మద్యం, గంజాయి రవాణాతో పాటు బెల్ట్ షాపులపై అధికారులు నజర్ పెట్టాలని అన్నారు. స్టేషన్ పరిధిలో గతం నేరాలకు పాల్పడిన లేదా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వ్యక్తుల సమచారం సేకరించాలని, ఆకస్మికంగా వాహన తనీఖీలు చేపట్టాలని తెలిపారు. అధికారులు నైపుణ్యంతో కూడి దర్యాప్తు కొనసాగించాలని అన్నారు. కీలక కేసుల్లో సాక్షుల వాంగ్మూలాన్ని వీడియో రికార్డు చేయాల్సిన అవసరం వుందని, నేరస్తులకు శిక్ష పడేందుకు దర్యాప్తు అధికారులు సాక్ష్యాధారాలను అందజేయాలని తెలిపారు. అనుమానస్పద మృతి కేసుల్లో దర్యాప్తు అధికారులు లోతుగా దర్యాప్తుగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో క్రైమ్స్ డీసీపీ మురళీధర్, ఈస్ట్, వెస్ట్ జోన్ డీసీపీలు కరుణాకర్, సీతారాం, ట్రైనీ ఐపిఎస్,అంకిత్,ఇతర పోలిస్ అధికారులు పాల్గొన్నారు.

**పోలిస్ కమిషనరేట్ పాత వాహన విడిభాగాల వేలం**

వరంగల్ పోలిస్ కమిషనరేట్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్‌లో పాత వాహనాలకు సంబంధించిన మరమ్మత్తులు చేసిన వాహన విడిభాగాలు, టైర్లు, బ్యాటరీలను జులై 1న వరంగల్ పోలిస్ కమిషనరేట్ కార్యాలయంలోని మోటార్ విభాగం ప్రాంగణంలో ఉదయం పది గంటలకు వేలం నిర్వహిస్తామని సీపీ తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యక్తులు, సంస్థలు ఈ వేలంలో పాల్గొనాలని తెలిపారు.



### సింగరేణి కార్మికుల హక్కుల కోసం

## పోరాడుతాం : వైఎస్సార్‌టీపీ

**జిల్లా కేంద్రంలో ఒక్కరోజు నిరాహార దీక్ష**

**నవతెలంగాణ-భూపాలపల్లి**

సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాడుతామని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో వైఎస్ఆర్‌టీపీమ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల హక్కుల సాధనకై ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ.... తొమ్మిది సంవత్సరాలుగా కెసిఆర్ పాలన కార్మిక, ప్రజల వ్యతిరేక విధానాలతో నడుస్తోందన్నారు. సింగరేణిలో అపరిమిత జోక్యంతో కార్మిక వర్గం నష్టాలపాలవుతోందన్నారు. సింగరేణి అధికారులు బెదిరిస్తూ నాయ కులు చేసిన దోపిడీ అంతు లేకుండా పోతుం దన్నారు. కేసిఆర్ ప్రభుత్వాన్ని ఓడించాల్సిన సమయం ఆసన్నమైందని అనానరు. ఇప్పటికైనా కార్మిక సమస్యలు సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో ఉద్యమాలు చేపట్టి కార్మిక హక్కులను సాధిస్తామని తెలిపారు. సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ పూర్తిగా రద్దు చేయాలని, కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలన్నారు. మారుపేరుతో పని చేస్తున్న కార్మికులకి పేరు మార్చుకునే అవకాశం కల్పించాలన్నారు. సింగరేణి హాస్పిటల్‌ని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా మార్చాలన్నారు. కారుణ్య నియామకాల్లో మెడికల్ దందా పై చర్యలు తీసుకోవాలన్నారు. బొగ్గు ఆధారిత పరిశ్రమలు తీసుకవచ్చి నిరుద్యోగయువతికి ఉపాధి కల్పించాలన్నారు. బొగ్గు రవాణా కోసం రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్నారు. డిస్మిస్ అయినా 46 మంది కార్మికులని తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలన్నారు. భూపాలపల్లి సిం గరేణి సిఎస్ఆర్ నిధులను భూపాలపల్లి ప్రాంతంలోని అభివద్ధి కోసం ఖర్చు చే యాలన్నారు. మైనింగ్ స్టాఫ్ సమస్యలపై పట్టింపులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు గనిలో గాలి మంచినీరు ఉపరితలం అభివద్ధి కోసం దృష్టి పెట్టాల న్నారు. ప్రైవేట్ సింగరేణి గనులను, ప్రైవేటు బ్లాకులను ఓపెన్ కాస్టను పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. 2006 సంవత్సరానికి ముందు వేజ్బాట ఆరు ఏడు లో పెన్షన్ విధానాన్ని మార్పు చేయాలన్నారు. ఓపెన్ కాస్ట్ బాధితులకు న్యాయం చేయాలన్నారు. భూములు కోల్పోయిన స్థానికులకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కష్ణ కాలనీ జవహర్ కాలనీ సుభాష్ కాలనీ సింగరేణి కాలనీలలో మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. పూర్తి ఇంటి పట్టాలు ఇవ్వా లని డిమాండ్ చేశారు. మిలీనియం-2 కోటర్స్‌లో పాముల, కుక్కలబెడదతో కార్మిక కుటుంబాలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. కెసిఆర్ తొమ్మిది సంవత్సర ప్రభుత్వంలో ఇప్పటివరకు కార్మికుల కోసం జేబీసీసీఐ సమావేశంలో టీబీజీకేఎస్ సంఘం ఎన్నిసార్లు పాల్గొన్నదో ఏమేం సాధించారో కార్మిక వర్గానికి తెలియజేయాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కంపెనీ దగ్గర తీసుకున్న అప్పు సుమారు 270 కోట్ల రూపాయలు తిరిగి చెల్లించాలన్నారు. గనులలో జరిగే ప్రమాదాలపై నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అధికారులపై పని ఒత్తిడి బరం తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సొక్కమ్ సదయ్య అబ్బాస్,కుమార్, నరేష్ శేఖర్, సుదర్శన్ ,రమేష్, రాజ్ కుమార్ బద్రీనాథ్, సుధాకర్, భీష్మాచారి, ప్రభాకర్ అరవింద్, శ్రీధర్ ,సంపత్, కుమార్ సాయి రమేష్, ప్రసాద్, అనిల్ ,మధుకర్, మోహన్, తిరుపతి ,రాకేష్ పాల్గొన్నారు.

# హామీలు లేకుండా... మొక్కుబడిగా... కేటీఆర్ పర్యటన !

**పర్యటనలు, ప్రారంభోత్సవాలతోనే సరి**

**నవతెలంగాణ-మహబూబాబాద్**



మహబూబాబాద్ జిల్లాలో గిరిజన రైతులకు పోడు పట్టాల పంపిణీ కోసం వచ్చిన పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ పర్యటన మొక్కుబడిగా ముగిసినట్లుగా ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. మానుకోటకు మరిన్ని నిధులు వస్తాయని వివిధ ఆశలు నెరవేరుస్తారని ప్రజాప్రతినిధులు, ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూశారు. కానీ, కేటీఆర్ మానుకోట సభలో ఎలాంటి హామీలు ఇవ్వకపోవడం చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం మంత్రి కేటీఆర్ హైదరాబాద్ నుంచి సూర్యాపేట మరిపెడ మీదుగా మానుకోటకు పర్యటనకు వచ్చారు. ఓవర్ బ్రిడ్జి వద్ద మంత్రి సత్యవతి రాథోడ్ ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎంపీ కవిత, ఎమ్మెల్సీ రవీందరావు స్వాగతం పలికారు. ముందుగా తాసిల్దార్ కార్యాల యం వద్ద కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్‌చంద్రపవార్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ స్వాగతం పలికారు. అనంతరం అభివద్ధి పనులకు సూచికగా తాసిల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన రూ.50 కోట్ల నిధులతో ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆవిష్కరిం చారు. అక్కడ తీవ్ర తొక్కిసలాట జరిగి జనం కేటీఆర్ మీద పడిపోయారు. అక్కడి నుంచి కూరగా యల మార్కెట్ భవన సముదాయానికి వెళ్లారు. రూ.ఐదున్నర కోట్ల అంచనాతో ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్ మాంసం మార్కెట్, పూలు పండ్ల మార్కెట్ భవనాలను ప్రారంభించారు. ఈ సం దర్భంగా కూరగాయల విక్రయించే మహిళలతో ము చ్చటించారు. అనంతరం అక్కడి నుంచి వేల్పుల స త్యంనగర్‌లో నిర్మించిన 200 డబుల్ గహాల భవన సముదాయాలను ప్రారంభించారు. కాగా ఈ కార్య క్రమం మొత్తం హడావిడిగా జరిగిపోయింది. అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడారు. పోడు రైతులకు పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. 10మంది రైతులకు స్వయంగా పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం డిగ్రీ కళా శాల ఆవరణలో భోజనం చేసి తిరిగి హైదరా బాద్ పయణమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి దయాకర్‌రావు సత్యవతి రాథోడ్‌తోపాటు ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మాట్లాడారు. తెలంగాణలో మానుకోట అభివద్ధి రేఖలు మారి పోయాయని అన్నారు. జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్‌దేనని అన్నారు. మెడికల్ కళా శాల ఇంజినీరింగ్ కళాశాల ఇవ్వడంతోపాటు జిల్లాలో అత్యధికంగా గిరిజనులు ఉన్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వారి సౌకర్యార్థం నాలుగు శాతం రిజర్వేషన్లు 10శాతం పెంచారని అన్నారు. తండా లను గ్రామ పంచాయతీలుగా గుర్తించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని అన్నారు. రాష్ట్రంలో రూ.3146 పంచాయతీలు ఏర్పాటు చేశారని అన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన మానుకోటను అన్ని రంగాల్లో అభివద్ధి పరిచారన్నారు. కే-సముద్రం పట్టణాన్ని మున్సిపాలిటీగా ప్రకటించాల ని, కేసముద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ రెండు కోరికల పట్ల కేటీఆర్ ఎలాంటి స్పందన చేయలేదు. ఎంపీ మాలోత్ కవిత మాట్లాడుతూ... 75 ఏళ్ల రాజకీయ పార్టీల పాల నలో మహబూబాబాద్ జిల్లా అన్ని రంగాల్లో వెను కబడిపోయిందని అన్నారు. గత కాంగ్రెస్ పాలనలో ఐదు కోట్ల రూపాయలు నిధులు సాధించడానికి రెండు సంవత్సరాలు పట్టిందని బీఆర్ఎస్ పాలనలో రూ.50 కోట్లు మున్సిపాలిటీకి ఇచ్చిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. అనతరం కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.... పోడు భూములకు పట్టాలు ఇవ్వడం మూలంగా రైతుల కుటుంబాలకు భరోసా ఇచ్చినట్లు అయిందని అన్నారు. పోడు రైతులకు వెంటనే రైతు బంధు రైతు బీమా కూడా అమల్లోకి వస్తుందని అన్నారు. మానుకోట జిల్లాలో 9 మండలాల్లో 152 గ్రామపంచాయతీలో 320 ఆవాసాల్లో 24వేల181మంది రైతులకు 67,730 ఎకరాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం రాకముందుకు జిల్లాలో 8560 మంది రైతులకు 26,000 ఎకరాలు మాత్రమే పోడు పట్టాలు ఉన్నాయని అన్నారు. వారికి 68 కోట్ల రూపాయల రైతుబంధు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు

## గిరిజనులకు స్వర్ణయుగం : మంత్రి సత్యవతి రాథోడ్

**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

బీఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజనులకు ఇది స్వర్ణయుగమని రాష్ట్ర గిరిజన సంక్షేమం, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో పోడు భూములకు పట్టాలిచ్చిన అనంతరం కలెక్టర్ శశాంక అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించిన అనంతరం సత్యవతి రాథోడ్ మాట్లాడారు. సామాన్య కుటుంబంలో పుట్టిన తాను సీఎం కేసీఆర్ సహకారంతో మంత్రినవడం నా పూర్వజన్మ సుకృతమన్నారు. పోడు భూములపై నియమించిన సబ్‌కమిటీకి నన్ను చైర్మన్‌గా సీఎం కేసీఆర్ నియమించారని, దశాబ్దాల పోడు సమస్యలకు నేడు పరిష్కారం లభించిందన్నారు. పోడు భూముల సమస్య పరిష్కారంతో 1.51 లక్షల గిరిజన కుటుంబాలకు పట్టాలు పంపిణీ చేయనున్నామన్నారు. ఈరోజు గిరిజన బిడ్డలకు పండుగ రోజన్నారు. ఇది చరిత్రలో నిలిచిపోయే రోజన్నారు. 3,146 తండాలను, గూడాలను గ్రామపంచాయితీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. రూ.600 కోట్లతో పంచాయతీ భవనాలు, రూ.2 వేల కోట్లతో తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించడానిఇ సీఎం ఇచ్చారన్నారు. ఒక ఏడాది గడువిస్తే ఈ వేదిక మీదున్న వారమంతా మానుకోట రూపురేఖలు మారుస్తామన్నారు.





**విమర్శలు తిప్పికొట్టాలి : మంత్రి ఎర్రబెల్లి**

కాంగ్రెస్, బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గిరిజనులకు పిలుపునిచ్చారు. తాను 40 ఏండ్లు రాజకీయాల్లో ఉన్న ఇక్కడ ఎంపిగా కూడా పనిచేశానని, ఒకప్పుడు మహబూబాబాద్, డోర్నకల్ ఎలా వుండేవో ఆలోచించాలని, ఇప్పుడు ఎలా వున్నాయో గుర్తు చేసుకోవాలన్నారు. మహబూబాబాద్ జిల్లా మీ రుణం తీర్చుకుంటుందని మంత్రి కేటీఆర్‌కు తెలిపారు. కాంగ్రెస్ వాళ్లు అధికారంలో వున్నప్పుడు ఏం చేయుండా ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. కొత్తగూడ, గూడూరు మండలాలు దుర్భర పరిస్థితులుండేవని, ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం తండాల అభివృద్ధితో రూపురేఖలు మారాయన్నారు. మహబూబాబాద్‌కు ప్రభుత్వ మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీలను ఇచ్చారన్నారు. ఈ సభలో శాసనమండల డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, జడ్పీ ఛైర్‌పర్సన్‌లు ఆంగోతు బిందు, గండ్ర జ్యోతి, ఎంపి మాలోత్ కవిత, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, డోర్నకల్, ఇల్లందు, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు ఎమ్మెల్యేలు డిఎస్ రెడ్యానాయక్, హరిప్రియ, అరూరి రమేష్, నన్నపనేని నరేందర్, అడిషనల్ కలెక్టర్ అభిలాష, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్టుల నిరసనలు**

నివేశన స్థలాల విషయం మాట్లాడనందుకు జర్నలిస్టులు నిరసన తెలిపారు. జర్నలిస్టులకు సంబంధించి నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలని స్థానిక జర్నలిస్టులు మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో ముందస్తు చర్చలు జరిపినా, మంత్రి కేటీఆర్ ఏమి హామినివ్వకపోవడంతో జర్నలిస్టులు నినాదాలు చేశారు.



## నవతెలంగాణ పత్రిక అభివృద్ధికి తోడ్పడాలి

**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు**

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

నవతెలంగాణ దినపత్రిక అభివద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన ప్రజాసంఘాల సమావేశానికి నవతెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్‌తో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. ఎనిమిదేండ్ల కిందట ప్రారంభమైన నవతెలంగాణ నేడు నాలుగు ఎడిషన్లతో అనేక సవాళ్లను అధిగమిస్తూ సాగుతున్నదన్నారు. ప్రజాభిప్రాయానికి పెద్దపీట వేస్తుందన్నారు. గొంతులేని వాడి గొంతుక నవతెలంగాణ అని కొనియాడారు. కొన్ని నెలలుగా జిల్లా కేంద్రంలో పేదలు వేసుకున్న గుడిసెల పోరాటాన్ని ప్రభుత్వానికి అధికారులకు అందించడంలో నవ తెలంగాణ ముందుందని అన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేసే ప్రతి పోరాటాన్ని పేదల పక్షాన నిలబడి సమస్య పరిష్కారానికి కషి చేస్తుందన్నారు. జిల్లాలోని ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు నవతెలంగాణ పత్రికకు చందాదారులుగా చేరుతూ ప్రజలను చేర్పిస్తూ అభివద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, సీపీఐ(ఎం) నాయకులు వెలిశెట్టి రాజయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రజనీకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చిన్న రాజేందర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, జీఎంపీఎస్ నాయకులు మల్లన్న ఓదన్నా ఐద్వా జిల్లా నాయకురాలు ప్రీతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు, అధ్యక్షులు స్మరణ్, రమేష్, శేఖర్ శ్రీను కోమల, శారద, రవికుమార్ రఘుపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

**2000మందితో**

**తహసీల్దార్ కార్యాలయం ముట్టడి**

**నవతెలంగాణ-వెంకటాపురం**





రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని శుక్రవారం ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో 2000 మందితో స్థానిక తహసీల్దార్ కార్యాలయంను ముట్టడించారు. వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ నాగరాజుకు అందజేశారు. అనంతరం వ్యవసాయ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వైఫల్యాలను ఎండగట్టారు. ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని ఎద్దేవా చేశారు. తెలంగాణా ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కరంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎద్దేవాచేశారు. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు ఇవ్వాలన్నారు. గహలక్ష్మీ పథకం కింద ఇంటి నిర్మాణానికి రూ.3లక్షలు మంజూరు చేస్తానని తెలంగాణ ప్రభుత్వం చెబుతోందని, పెరిగిన నిర్మాణ వ్యయంతో రూ.3 లక్షలు సరిపోవని, రూ.5 లక్షలకు పెంచాలని కోరారు. గహలక్ష్మీ పథకానికి రేషన్ కార్డు ఉండాలనే నిబంధన పెట్టిందన్నారు. ప్రతి పేద కుటుంబానికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బీసీబంధును నిరంతరం కొనసాగించాలన్నారు. పోడు సాగుదారులందరికి పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2016 నుంచి 23వరకు తునికాకు సేకరించిన రైతులందరికి బోనస్ చెల్లించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కరం కోసం నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారం పుల్ల య్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గ్యానం వాసు, మాజీ జడ్పీటీసీ వంక రాములు, సీఐటీయూ సహాయ కార్యదర్శి కట్ల నరసింహాచారి ,జిల్లా సహాయ కార్యదర్శి పర్శిక రాంబాబు,వ్యాకాస మండల అధ్యక్షులు ఎన్నమల్ల హర్షవర్ధన్, గుండుమల్ల ప్రసాదు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆదినారాయణ, కంతం సత్యం మాణిక్యం, తోట నాగేశ్వరరావు, జి కష్ణ, దుగ్గి చిరంజీవి, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలి : శ్రీధర్‌కుమార్ లోథ్

**నవతెలంగాణ-కేయూ క్యాంపస్**



తెలంగాణ రాష్ట్రంలో 13 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ డిమాండ్ చేసింది. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలోని యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు ధర్నా చేపట్టారు. జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 13 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 1356మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులు, పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేసి యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయకపోవడం బాధాకరమని ఆవేద వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారిని రెగ్యుల రైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ టెక్నికల్ ఇన్‌చార్జి డాక్టర్ ఎం సంగీత్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ టి నాగయ్య, డాక్టర్ గడ్డం కష్ణ, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ బ్లెస్సి ప్రియాంక, డాక్టర్ డి సుజాత, డాక్టర్ పుల్లా రమేష్, శశిధర్, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి : ఎమ్మెల్యే గండ్ర

**నవతెలంగాణ-భూపాలపల్లి**



నేటి యువత డ్రగ్స్ మత్తు పానీయాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా శిశు సంక్షేమ శాఖ, పోలిస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ వద్ద యాంటీ డ్రగ్స్ ప్రమాణం చేసి, శుభాష్ కాలోని సింగరేణి ఫంక్షన్ హల్ వరకు అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కాలంలో యువత మత్తుకు బానిసై పెడధోరణి అవలంభిస్తున్నారని అన్నారు. సమాజంలో ఎంతోమంది మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువత తక్కువ వయసులో మత్తు పదార్థాలకు బానిసై అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. పోలీస్ అధికారులకు ప్రజలందరు సహకరించి దీనిని నియంత్రించాలన్నారు. మత్తుకి బానిస అయిన వారికి కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి వారిలో మంచి పరివర్తన వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వారు చేస్తున్న పనుల్లో మంచి చెడులను ఎప్పటికి అప్పుడు అవగాహన కలిపించాలని కోరారు. ఉన్నత చదువులు చదివిన విద్యార్థులు దురలవాట్లకు బానిసవుతున్నారని, ఇటీవల కాలంలో మత్తు మందులో అలవాటై చనిపోతున్నారని అన్నారు. దూరాలవాట్లకు బానిసైన వారి కోసం ప్రభుత్వం చాలా చోట్ల కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, మత్తుకు అలవాటైన వారికి సరైన సమయంలో కౌన్సిలింగ్ ఇచ్చి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఏఎస్పి శ్రీనివాసులు, డీఎస్పీ రాములు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలు, ఇండ్ల కోసం పోరుకు సిద్ధం

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**నవతెలంగాణ-వాజేడు**



ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వాజేడు మండలంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ మాట్లాడుతూ.... నిరుపేదలకు జీవో-58ప్రకారం ఇండ్లు, ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గహలక్ష్మి పథకం కింద రాష్ట్రం రూ.5లక్షలు, కేంద్రం రూ.10లక్షలు మొత్తం రూ.15లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వద్దాప్య, వితంతు, విక లాంగుల పించన్ రాక మండలం లో అర్హులైన వారు అనేక ఇబ్బందులకు గుర వుతున్నారని, అర్హులందరికి పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు నూడి కష్టారెడ్డి మాట్లాడుతూ... మండలం 166 మందికి మాత్రమే పోడు హక్కు పట్టాలు ఇచ్చారని, మిగతా 2000 మంది పోడు సాగు దారులకు పట్టాలు ఇవ్వకుండా భూములను వెనక్కి లాక్కునే ప్రయత్నం చేస్తున్నా రని అన్నారు. దీనిని తాము ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. నెలలు గడు స్తున్నా తునికాకు బోనస్ పంపిణీ చేయకుండా అధికారులు అలసత్వం చేస్తూ ప్రజలకు రావాల్సిన డబ్బును కొల్లగొట్టేందుకు చూస్తున్నారని అన్నారు. వెంటనే తునికాకు బోనస్ డబ్బులు పంపిణీ చేయాలని అన్నారు. లేదంటే ఫారెస్ట్ కార్యాలయాలను ముట్టడిస్తానని హెచ్చరించారు. అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ దబ్బకట్ల లక్ష్మయ్య, కొప్పుల రఘుపతిరావు, ఎండీ దావుద్, పొదిల్లా చిట్టిబాబు, గుగిల్లా దేవయ్య, బచ్చల కష్ణబాబు, పూనెం విజయ్, చిన్న, పెదం రమాదేవి, వాదం చంటి, తోలేం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# అద్దె, కరెంట్ బిల్లు చెల్లించలేదని...

**తహసీల్దార్ కార్యాలయానికి తాళం**

**నవతెలంగాణ- దంతాలపల్లి**



తహసీల్దార్ భవనానికి అద్దె డబ్బులు, విద్యుత్ బిల్లు, చెల్లించడం లేదని యజమాని చలమల్ల వెంకన్న తాళం వేసిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. 2016లో దంతాలపల్లి మండలం కొత్తగా ఏర్పాటు అయింది. అప్పటి నుంచి తహసీల్దార్ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగిస్తున్నారు. ఒక సంవత్సరం నుంచి సుమారు రూ.45వేలు అద్దె, విద్యుత్ బిల్లు రూ.లక్ష బకాయి ఉన్నట్లు యజమాని వెంకన్న పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో ఉదయమే కార్యాలయానికి తాళం వేసినట్లు ఆయన స్పష్టం చేశారు. 10:30 గంటలకు కార్యాలయానికి వచ్చిన సిబ్బంది తహసీల్దార్ భవన యజమానితో మాట్లాడారు. నెల రోజుల్లో అద్దె డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోతే సొంత డబ్బులు ఇస్తామని హామీ ఇవ్వడంతో తాళం తెరిచారు. దీంతో సిబ్బంది మధ్యాహ్నం ఒంటిగంట వరకు సమీప చెట్ల కిందనే నిరీక్షించాల్సి వచ్చింది.

## అర్చకుడికి నగదు అందజేత



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీనర్సింహా స్వామి గుట్ట రోడ్డు శ్రీసాయిబాబా ఆలయంలో అర్చకుడిగా పని చేస్తున్న భవన్నారాయణకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ దుగ్యాల అమయ్ కుమార్ రూ.5వేలు అందజేశారు. శుక్రవారం కలెక్టర్ ప్రతినిధి చిట్యాల శ్రీనివాస్ ఆలయానికి వెళ్లి అర్చకుడికి 5 వేల నగదును అందజేశారు. కలెక్టర్ అమయ్ కుమార్ ఇటీవల హేమాచలంలో జరిగిన బ్రహ్మోత్సవాల్లో ఒక రోజు భక్తులకు అన్నదానం చేయగా నేడు సాయిబాబా దేవాలయంలోని అర్చకునికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. సాయిబాబా ఆలయంలో అర్చకుడు భవన్నారాయణ జీతభత్యాలు లేకుండ సేవచేస్తున్నట్లు తెలిపారు.

## గోవును కాపాడిన సర్పంచ్, పంచాయతీ సిబ్బంది



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం గొయ్యిలో పడిన ఆవును సర్పంచ్‌తో పాటు పంచాయతీ సిబ్బంది బయటకు తీసి కాపాడారు. స్థానికులు తెలపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఒక వీధిలో లెట్రిన్ నిర్మాణం కొరకు గొయ్యి తీసి ఉంచారు. చాలా రోజులు కావడంతో గొయ్యి వర్షపు నీటితో నిండిపోవడం, దాని చుట్టూ పచ్చటి గడ్డి పెరగడంతో మేత కొరకు ఆ దిశగా వచ్చిన ఒక ఆవు ప్రమాదవశాత్తు ఆ గోతిలో పడిపోయింది. అటుగా వెళ్లిన వాళ్లు నీటి గుంతలో ఉన్న ఆవు ను చూసి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన సర్పంచ్, సిబ్బంది తాళ్ల సహాయంతో అవును పైకి తీసి ప్రాణాపాయం తప్పించారు. ఆవును కాపాడిన సర్పంచ్, పంచాయతీ సిబ్బందికి స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.



## పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శన

నవతెలంగాణ-రేగొండ

ఇటీవల కొత్తగా ఏర్పాటైన గోరి కొత్తపల్లి మండలంలో తాసిల్దార్ కార్యాలయం కోసం శుక్రవారం గోరికొత్తపల్లిలోని జెడ్‌పిఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలలోని రెండు గదులను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, తహసీల్దార్ షరిపోద్దిన్, ఎంపీడీఓ సురేందర్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం తాత్కాలికంగా ఈ పాఠశాలలో కార్యాలయాన్ని కొనసాగించడం జరుగుతుందని అన్నారు. త్వరలోనే స్థలాన్ని గుర్తించి శాశ్వత కార్యాలయం నిర్మాణం జరుగుతుందన్నారు. కార్యాలయానికి కావలసిన మౌళిక వసతులు, ఫర్నిచర్ కంప్యూటర్లు ఇతరత్రా పరికరాల కోసం నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రేగొండ తాసిల్దార్ కార్యాలయంలో గోరి కొత్తపల్లి మండలానికి సంబంధించిన రెవెన్యూ గ్రామాల మ్యాపులను పరిశీలించారు. ఏడు రెవెన్యూ గ్రామాలతో ఏర్పడిన గోరి కొత్తపల్లి మండలంలో గల అన్ని గ్రామపంచాయతీల లో ఒక నోటీసు బోర్డును ఏర్పాటు చేసి గోరుకొత్తపల్లి మండల పరిధికి వచ్చే గ్రామాల వివరాలను ఆ బోర్డులో రాసి పెట్టాలని అన్నారు. ఆయా గ్రామాల రెవెన్యూ రికార్డులను తరలించేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రేగొండ ఆర్ఐ నరేష్, పంచాయతీ కార్యదర్శులు, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, గోరి కొత్తపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ గోరుకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్.



## చిన్న పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### రాంనగర్ సర్పంచ్ భూక్య మోహన్ రాథోడ్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మారుమూల గ్రామీణ ప్రాంతాల చిన్న పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించి పెద్దపీట వేస్తున్నారని రాంనగర్ సర్పంచ్ బుక్యామోహన్ రాథోడ్ అన్నారు. శుక్రవారం రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్ బి నగర్ నుండి రాంనగర్ వరకు ట్రైబల్ వెల్ఫేర్ ఫండ్ నుంచి 70 లక్షలు బీటీ రోడ్డు రోడ్ పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ రాథోడ్ మాట్లాడుతూ చిన్న గ్రామాలైన మరమురా ప్రాంతాలు తండాలను అభివద్ధి పథంలో ముందు ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం తన యొక్క ఆలోచనను ఎంతో గొప్పదని కొనియాడారు.తమగ్రామానికి కనెక్టివిటీ రోడ్డును అందించిన మంత్రి సత్యవతి రాథోడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సనప కష్టారావు, కోఆప్షన్ సభ్యులు వగవత్ సారయ్య, ఎల్బి నగర్ పెద్దమనిషులు అట్టం నాగరాజు, నల్లబోనన్ కష్టారావు, ఈసం రాజబాబు, కబ్బాక జగదిస్వరావు, కొటే వెంకటేశ్వరరావు పంచాయితీ సెక్రటరీ నారిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సాయిచంద్ మృతిపట్ల కొవ్వొత్తుల ర్యాలీ..

నవతెలంగాణ-మహాదేవపూర్

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ ఆకస్మిక మృతికి సంతాపంగా బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షినిరాకేష్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి మహాదేవపూర్ గ్రామ పంచాయితీ నుండి తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ బి రాణి బాయి రామారావు, సర్పంచ్ శ్రీపతిబాపు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత మనోహర్, పార్టీ మహిళ విభాగం మంథని నియోజక వర్గ ఇన్‌చార్జి కేదారి గీత బాయి, మహిళ విభాగం మండల అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లీ మహేష్, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కళికోట దేవేందర్, నియోజక వర్గం యూత్ ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్ , యూత్ మండల అధ్యక్షులు అలింఖాన్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కారెంగుల బాపు రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జక్కయ్య, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి రవీందర్, మండల ఉపాధ్యక్షులు చకినారాపు చందు, పట్టణ అధ్యక్షులు కురతొట రాకేష్, మహిళ అధ్యక్షురాలు చిలుక సునీత, యూత్ అధ్యక్షులు రేవెల్లి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## సాయిచంద్ మృతి కళా రంగానికి తీరని లోటు

నవతెలంగాణ - ములుగు

సహచర కళాకారుడు సాయి చంద్ మృతి కళా రంగానికి తీరని లోటని సాంస్కృతిక సారథి కళాకారులు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయి చంద్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ ఉద్యమ కవి, గాయకులు సాయిచంద్ అకాల మరణం పట్ల ములుగు జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్రహం ముందు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సాయి చంద్ తెలంగాణ రాష్ట్రానికి, కళా రంగానికి చేసిన సేవలను కొనియాడుతూ కళాకారులు ఆటపాట నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో తన గొంతుతో గళం విప్పి తెలంగాణ ఉద్యమ ప్రస్థానం గురించి ప్రజలకు వినిపించిన తోటి కళాకారుడు సాయిచంద్ గుండెపోటుతో హఠాన్మరణం చెందడం బాధాకరమని అన్నారు. సాంస్కృతిక సారథి ములుగు జిల్లా అధ్యక్షులు దారా దేవేందర్, టీం లీడర్ మార్త రవి, మహ్మద్ రహీముద్దీన్, అమ్మపాట తిరుపతి, జానపద కళాకారులు, పోరిక శ్యామ్, చుంచు రాజేందర్, యాకయ్య, అర్జున్, భూక్య రాజ్ కుమార్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# నకిలీ మావోయిస్ట్ ముఠా అరెస్ట్




నవతెలంగాణ-మహదేవపూర్

మావోయిస్టుల పేరుతో ప్రముఖులను బెదిరిస్తూ డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్న నలుగురు ముఠా సభ్యులను పలిమెల పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. జయశంకర్ జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామానికి చెందిన ఎర్ని సోమయ్య తన మిత్రుడైన పాలకుర్తి మండలం ఎలుకలపల్లి గ్రామానికి చెందిన చిలుముల తిరుపతి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ సులభంగా డబ్బులు సంపాదించేందుకు పథకం పన్నారు. గోదావరిఖని గ్రామానికి చెందిన తిరుపతి బావమరిది ఈర్ల రామచందర్ మరో జిరాక్స్ సెంటర్ నిర్వాహకుడు టేకుల సుధీర్‌తో కలిసి ముఠా ఏర్పాటు చేశారు. వారు మావోయిస్టుల పేరుతో పార్టీకి విరాళంగా డబ్బులు ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడుతున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో పంకన సర్పంచ్ బొచ్చు శ్రీనివాస్ రామగుండం మేయర్ బంగి అనిల్‌కుమార్‌కు ఈ నెల 15న పోస్ట్ ద్వారా లేక వేసినట్లు తెలిపారు. లేక వేసిన రెండు రోజుల తర్వాత బొచ్చు శ్రీనివాస్‌కు ఫోన్ ద్వారా ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు వెల్లడించారు. భయభ్రాంతులకు గురైన సర్పంచ్ వచ్చి శ్రీనివాస్ పోలీసులను ఆశ్రయించగా 29వ తేదీన గ్రామంలో అనుమానంగా తిరుగుతున్న వ్యక్తి ఎర్ని సోమయ్యను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా విషయం బయటపెట్టినట్టు తెలిపారు. ఎర్ని సోమయ్యకు సహకరించిన తిరుపతిని హైదరాబాదులో రామచందర్ సుధీర్‌లను గోదావరి ఖనిలో పలిమెల పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు వెల్లడించారు. అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి 4 ఆండ్రాయిడ్ సెల్ ఫోన్‌లు, 3 మావోయిస్టు లెటర్ ప్యాడ్‌లు,1 కలర్ ప్రింటర్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

## పోడు రైతులపై అక్రమ కేసులురద్దు చేయాలి

### సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రత్నం రాజేందర్

నవతెలంగాణ-వెంకటాపూర్

మండలంలోని నర్సాపూర్ గ్రామ రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 1099 భూమిలో 1990లో అప్పటి ప్రభుత్వం లావాణి పట్టా ఇచ్చిందని, అప్పటి నుండి రైతులు కాస్తూ, కబ్జాలో ఉండి సాగు చేసుకుంటూ జీవిస్తున్న రైతులపై ఫారెస్ట్ భూమి అంటూ ఫారెస్ట్ అధికారులు పెట్టిన కేసు ఉపసంహరించుకోవాలని, రైతులందరికీ పట్టాలివ్వాలని, పోడు భూముల్లో ఫారెస్ట్ దాడులు ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రత్నం రాజేందర్ కోరారు.శుక్రవారం స్థానిక తహసీల్దార్ పి మంజులకు వినతిపత్రం సమర్పించి రాజేందర్ మాట్లాడారు. వెంటనే ఫారెస్ట్, రెవిన్యూ జాయింట్ సర్వే చేసి రెవెన్యూ అని తెలీతే రెవెన్యూ పట్టా ఇవ్వాలని, ఫారెస్ట్ భూమి అని తెలితే అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రం ఇవ్వాలని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం పోడు భూముల పట్టాలు ఇచ్చేందుకు సర్వే కూడా చేశారని, సర్వే చేసిన భూమికి పట్టా ఇవ్వాలన్నారు. కానీ ఇలా అక్రమ కేసులు పెట్టి రైతులను వేధించడం సరైనది కాదన్నారు. సాగులో ఉన్న ప్రతి ఒక్క రైతుకు పట్టా ఇచ్చి రైతు బంధు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి భద్రయ్య, రైతులు ముత్తయ్య, శంకర్, సుధాకర్, మొగిలి, రంజిత్, రమేష్ కొమురయ్య, మల్లయ్య, సాంబయ్య ఓదెలు, ప్రమీల, సమ్మక్క, సారంగం, రవి 80 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల్లో వసతులు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-వెంకటాపురం

ప్రభుత్వ పాఠశాల్లో ఉపాధ్యాయులు ,వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి సహకారాన్ని అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ నాగరాజు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కార్యదర్శి టీఎల్ రవి మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభమై రెండు వారాలు అవుతున్న పాఠశాల్లో వసతులు లేవన్నారు. పాఠశాలలో తెలుగు, హిందీ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. పాఠశాల్లో సక్రమంగా మరుగుదొడ్లు లేవన్నారు. మన బడి మన ప్రణాళికలో ప్రారంభించిన పాఠశాలల మరమ్మత్తులు ఇంకా సాగుతూనే ఉన్నాయన్నారు. పాఠశాల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మీచ్చా గణేశ్, శివ, రఘు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్న పట్టించుకోని ప్రభుత్వం : కాంగ్రెస్

నవతెలంగాణ-చిట్యాల

సామాన్యుడు కూరగాయలు కొనాలంటే జంకుతున్నాడని కూరగాయల ధరలు మండిపోతున్నాయని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై అధిక భారం మోపుతూ పన్నుల మీద పన్నులు వేస్తూ నిత్యవసర ధరలు నియంత్రంచలేని ప్రభుత్వాలు కేంద్రంలో రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్నాయని అన్నారు. నేడు మార్కెట్‌లోకి వెళ్లి సామాన్యుడు కూరగాయలు కొనాలంటే భయపడుతున్న పరిస్థితి నెలకొందని అన్నారు. నేడు మార్కెట్‌లో టమాటో కిలో 100 రూపాయలు, పచ్చిమిర్చి 120 రూపాయలు, ఇతర కూరగాయలు 80 నుంచి 90 రూపాయలు ఉన్నాయని అన్నారు. దీంతో సామాన్యుడికి కొనలేని దుస్థితి నెలకొందని అన్నారు. వారంలో 1000 రూపాయలు వెచ్చించిన సంపూర్ణంగా కూరగాయలు వచ్చే పరిస్థితి లేదన్నారు. కూరగాయల ధరలు నియంత్రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేదంటే మండల కేంద్రంలో నిరసనలు, ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం బీఆర్ఎస్ నాయకులకేనా..?

### బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య జవహర్‌లాల్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలో అకాల వర్షాలతో వేలాది ఎకరాల్లో పంట నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన పరిహారాన్ని బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే ఇచ్చిందని బీజేపీ వెంకటాపూర్ మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జవహర్ లాల్ మాట్లాడారు. ఆరుగాలం శ్రమించిన అన్నదాతలు అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయారని మిర్చి, వరి, మొక్కజొన్న, పుచ్చ, మామిడి వంటి పంటలు సాగు చేసిన రైతులు నష్టాలతో కుంగిపోయారన్నారు. వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇష్టా రీతిన వ్యవహరిస్తోందన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా నిజంగా నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగేలా పరిహారం అందించాల్సింది పోయి రెండో ,మూడో దశల్లో వస్తాయని మభ్య పెట్టేందుకు సిద్ధమయ్యారని అన్నారు. సీఎం కేసీఆర్‌కు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించే వరకు ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ఇన్‌చార్జి నవీన్, పాపయ్యపల్లి బూత్ అధ్యక్షుడు ధరమ్ సోత్ ప్రేమ్, సింగరకుంటపల్లి బూత్ అధ్యక్షుడు జంబోజి బ్రహ్మచారి, మండల ప్రధాన కార్యదర్శి కాసర్ల సురేష్, గూడెం సంతోష్, మండల ఉపాధ్యక్షుడు ఎలకంటి రాజు, కవ్వాల శ్రీనివాస్, బోడ రాజేందర్, నవీన్, గూళ్ళ వెంకటేష్, జిట్టబోయిన వినయ్, కర్ణ, అన్వేష్, గువ్వ సాంబయ్య తదితరులు ఉన్నారు.

## పాండవుల గుట్టల్లో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండల కేంద్రంతో పాటు గోరుకొత్తపల్లి, కనపర్తి, వివిధ గ్రామాల నుండి సుమారు 40 ట్రాక్టర్లతో గ్రామ ప్రజలు సముదాయంగా తిరుమలగిరి శివారు పాండలగుట్టలకు శుక్రవారం వెళ్లి సకాలంలో వర్షాలు పడాలని ప్రత్యేక పూజలు చేశారు. పాండవుల గుట్టలలోని గుంతమ్మ గుహ వద్ద పూజలు చేసి మొక్కులు చెల్లించారు. సకాలంలో వర్షాలు పడి, పంటలు పండి సుఖసంతోషాలంగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం పాండవుల గుట్టల వద్ద వివిధ గ్రామాల ప్రజలు వంట వార్పు చేసుకుని పిల్ల పాపలతో కుటుంబ సమేతంగా వనభోజనాలను చేశారు. మండలంలో సుమారు 1000 మంది గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏడు నూతల నిశిధర్ రెడ్డి, ఉప సర్పంచ్ గండి తిరుపతి గోరుకొత్తపల్లి సర్పంచ్ సూదనబోయిన రజిత, గ్రామస్తులు విష్ణు యాదవ్, అశోక్ రెడ్డి రవీందర్ రెడ్డి బుచ్చిరెడ్డి, చంద్రాకర్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల రైతు రుణమాఫీ : ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని,దేశం,రాష్ట్రం లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు.ములుగు నియోజక వర్గం లోని గుత్రం పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన బొడిగే రవీందర్,బోనాగాని ఏళ్లగౌడ్, మరాఠీ ఎల్లయ్య,తాండ్రసురేష్,ఎండీ మాస్ కాడాల సంపత్, వెంకన్నలక్ష్మణ్, శ్రీపతి వేణు, మొగిలి దుడాపాక దేవేందర్, బోనాల కష్టయ్య, మోడెమ్ చేరాలుమందుల కిస్టాక్క,తాళ్ళ పెల్లి స్వరాజ్యంతో పాటు సుమారు 50మంది శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నియంత పాలన సాగిస్తు మాయమాటలతో కాలం వెళ్లదీస్తున్నదన్నారు. దళితులకు మూడెకరాల భూమి,రైతు రుణమాఫీ, చేస్తానని చెప్పి మోసం చేశారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలులుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి రూ.500కే గ్యాస్ సిలిండర్‌ను అందజేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల రైతు రుణమాఫీ రేషన్ కార్డు ఇవ్వడంతోపాటు గతంలో కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి బియ్యంతోపాటు 9 రకాల నిత్యావసర సరుకులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అందజేస్తామన్నారు. భూమి లేని నిరుపేద కూలీ కుటుంబాలకు కూలీ బంధు కింద సంవత్సరానికి 12వేల రూపాయల నగదు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి బాగ్ వాన్ రెడ్డి, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, సహకార సంఘం డైరెక్టర్ కోడూరి రమేష్‌దామెరుప్పుల సారయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎండీ వసీం, తాళ్ళ పెల్లి శ్రీను, సురనాయక్, మాజీ ఎంపీటీసీ రాంచంద్రు, మాజీ సర్పంచ్ రాపర్తి రాజమౌళి పాల్గొన్నారు.

## సింగరేణిని హరిత సింగరేణిగా మారుద్దాం

### జీఎం బళ్లారి శ్రీనివాసరావు

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా పచ్చటి మొక్కలతో సింగరేణిని కూడా హరిత సింగరేణిగా మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. స్వచ్ఛత పఖ్వాడ 2023 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని ఏరియా రెస్క్యూస్టేషన్, ఎంవిటీసీ కార్యాలయాలలో జీఎం అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి అండ్ ఎండి ఎన్. శ్రీధర్ ఆదేశాల మేరకు సింగరేణి ఏరియాలలో పర్యావరణ పరిరక్షణ,సమతుల్యత కొరకు పచ్చటి వనాలను, పార్కులను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. తెలంగాణకు హరిత కార్యక్రమం జరిగిన ఎనిమిది విడతలలో సింగరేణి వ్యాప్తంగా 5600 హెక్టార్లలో ఐదు కోట్లకు పైచిలుకు మొక్కలు నాటామన్నారు. భూపాలపల్లి ఏరియాలో సుమారు 856 హెక్టార్లలో లక్షల కొలది మొక్కలను నాటి కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సంరక్షిస్తున్నామన్నారు. భూపాలపల్లి ఏరియాలో ప్రత్యేక నర్సరీని ఏర్పాటు చేసి కార్మికులకు, కార్మికేతర్లకు మొక్కలు పంపిణీ చేయడమే కాకుండా ఒక ప్రత్యేకమైన సింగరేణి అటవీ శాఖను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు రామలింగం, జోతి, డిజీఎంలు రవికుమార్( సివిల్), బానోత్ కర్ణ (ఫారెస్ట్),ఏరియా అధికార ప్రతినిధి తుకారం, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, ఎన్విరాన్మెంటల్ అధికారి కష్ణ ప్రసాద్, రెస్క్యూ ఇంచార్జ్ రవీందర్, జీవీటీసీ మేనేజర్ పాటక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి : ఏటీఎఫ్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ఐటీడీఏ పరిధిలోని గిరిజన విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్లో సీఆర్‌టీలను భర్తీ చేయాలని ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ (ఏటీఎఫ్ ) జిల్లా అధ్యక్షుడు మైపతి సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐటీడీఏలో డీడీ పోచంకు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో విద్యా అభివద్ధి కోసం విద్యా హక్కు చట్టం ప్రకారం అన్ని ఆశ్రమ పాఠశాలలో, గిరిజన ప్రాథమిక పాఠశాలలో సీఆర్టీతో భర్తీ చేసి విద్య అందేలా చూడాలన్నారు. విద్యాశాఖ అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో సీఆర్టీలను జీపీ పాఠశాలలో ఎస్‌జీటీలను కాంట్రాక్టు పద్ధతిపై నియమించాలన్నారు. ఐటీడీఏ పరిధిలో సీఆర్‌టీ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ జారి చేయాలన్నారు. జీపీ పాఠశాలలో కనీసం సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఐటీడీఏ పీఓ స్పందించి అన్ని పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## 'పెసా నిబంధనల ప్రకారమే మైనింగ్ నిర్వహించాలి'

నవతెలంగాణ-వాజేడు

పెసా చట్ట నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇసుక క్వారీల నిర్వహణను తక్షణమే నిలుపుదల చేయాలని ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం వాజేడు మండల ఆర్ఐ కీసరి రాజుకు మెమోరాండం ఇచ్చారు. పూనెం రాంచందర్, నర్సింహా మూర్తి పర్శిక సతీష్, సిద్దబోయిన సర్వేశ్వర్ రావు మాట్లాడుతూ రేజింగ్ కాంట్రాక్టర్స్ పెసా చట్ట నిభందనలు పాటించకుండా అమాయక ఆదివా సీలను ఏమార్చి కోట్ల రూపాయలు దండు కుంటు న్నట్టు తెలిపారు. ఇసుక సొసైటీ సభ్యులకు తెలి యకుండా అనుమతిచ్చిన క్వాంటిటి కంటే అదనంగా యాభై నుండి 70 వేల క్యూబిక్ మీటర్స్ ఇసుక అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నట్టు తెలిపారు. పెసా చట్టాన్ని అమలు చేయకుండా గుత్తే దారులకు కొమ్ము కాస్తున్న అధికారుల పై మండిపడ్డారు. ప్రభుత్వం రేజింగ్ కాంట్రాక్టు వ్యవస్థను పరోక్షంగా ప్రోత్సాహిస్తున్నట్లు తెలిపారు. రేజింగ్ కాంట్రాక్టు వ్యవస్థ ఏజెన్సీ లోకి ప్రవేశించి మాఫియాగా మారి గిరిజన సహకార సంఘాలను నిర్వీర్యం చేస్తోందన్నారు. రేజింగ్ కాంట్రాక్టు వ్యవస్థను తీసేసి గిరిజన సహకార సంఘాలకు సబ్ ప్లాన్ నిధుల నుండి రుణ సదుపాయం కల్పించాలన్నారు. పెసా నిభనందనలు పాటించకుండా క్వారీ నిర్వహిస్తున్న రేజింగ్ కాంట్రాక్టర్‌ల పై చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు చిరంజీవి, మహేష్, బుచ్చయ్య, సాయి చరణ్, మునేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడి సాయం.. హెూల్డ్ !

నవతెలంగాణ -మహాముత్తారం

రైతుల అకౌంట్‌లో రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం జమ చేసింది. మహాముత్తారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలు ఉండగా 20వేల జనాభా ఉంది. అందరికీ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఒక్కటే ఉంది. రైతులకు 26 నుండి రైతుల అకౌంట్‌లో పెట్టుబడి సాయం డబ్బులు జమ చేస్తుండగా ఏ ఒక్క రైతు వారి అకౌంట్లో నుండి డబ్బులు తీసుకోలేదు. మొత్తం 1200 అకౌంట్లు హెూల్డ్ లో ఉన్నాయని కొంతమంది రైతులు నేరుగా వచ్చి డబ్బులు ఇప్పించండని శుక్రవారం బీఆర్ఎస్ యువజన నాయకుడు బోడ బాలాజీ, జగన్ నాయక్, వంశీకి విన్నవించారు. వారు బ్యాంక్ మేనేజర్ సంతోష్‌ను వివరాలు అడిగారు. ఎస్టీ కార్పొరేషన్ లోన్లు 96 వస్తే ఏ ఒక్కరికి సాయం చేయలేదని వారు అన్నారు. రైతులు బ్యాంకులలో పనులకు వస్తే వారం రోజులుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. గిరిజనులు అంటే ఇష్టం లేకపోతే రాజీనామా చేసి వెళ్లిపోవాలని నిలదీశారు. దీంతో రైతుబంధు డబ్బులు రేపటి వరకు హోల్డ్ నుంచి తీస్తానని మేనేజర్ తెలిపారు. మాజీ జెడ్పిటిసి మండల రాజిరెడ్డి,రైతుబంధు మండలఅధ్యక్షులు రాముగౌడ్, ఎంపీటీసీసురేష్ పాల్గొన్నారు.



## ప్రజలందరు సుభిక్షంగా ఉండాలి

### ఎల్కేశ్వరం సర్పంచ్ ఇమ్మడిశెట్టి మల్లక్క

నవతెలంగాణ మహదేవపూర్

మహదేవ్‌పూర్ మండలం ఎల్కేశ్వరం గ్రామంలో శ్రీ భూలక్ష్మి శ్రీలక్ష్మి సహిత గ్రామశిల (బొడ్రాయి) విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం జరిగింది. సర్పంచ్ ఇమ్మడిశెట్టి మల్లక్క పాల్గొని పూజ లు చేశారు. ప్రజల అందరూ సుఖసంతోశాలతో ఉండాలని, పాడి పంటలుతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సుభిక్షంగా ఉండాలి : రాంరెడ్డి



ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి అన్నారు. మహాదేవ్ పూర్ మండలం ఎల్కేశ్వరం గ్రామంలో శుక్రవారం శ్రీ భూలక్ష్మి, శ్రీలక్ష్మి సహిత గ్రామశిల(బొడ్రాయి) విగ్రహ ప్రతిష్ఠపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి పాల్గొని విరాళం అందజేశారు. అనంతరం ప్రజల అందరూ సుఖసంతోషలతో ఉండాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు దోమల సమ్మయ్య,సోషల్ మీడియా ఇంఛార్జి రాళ్ళబండి హరీష్,చకినాల నీలయ్య,కొల వెంకటి, సమ్మయ్య గద్ద లక్ష్మయ్య కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సుభిక్షంగా ఉండాలి

## కాళేశ్వరం మండల పోరాటానికి వేదిక సిద్ధం

నవతెలంగాణ-మహాదేవపూర్

నూతన మండల ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్న కాళేశ్వరంను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్షం నాయకులు ప్రకటనలో కోరారు. ఇందుకోసం నేటి నుండి రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్నామన్నారు. కాళేశ్వరం, అన్నారం, మెట్‌పల్లి, బీరసాగర్, పల్గుల, కుంట్లం, మద్దులపల్లి, సండ్రపల్లి, గుండ్రత్‌పల్లి, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల రాజకీయపార్టీ నాయకులకు కులాసంఘల నాయకులకు, విద్యార్థులు, మేధావులు, ఉద్యమకారులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజలు హాజరు కావాలన్నారు.

## జిల్లా సదస్సుకు తరలిన నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ ఎంఆర్‌పీఎస్ భూపాలపల్లి జిల్లా సద్దస్సుకు శుక్రవారం మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ అధ్వర్యంలో భారీగా నాయకులు తరలి వెళ్లారు. మంతని రావి తేజ. సీనియర్ నాయకులు నల్లబుగా దర్శయ్య, ఎంఎస్‌పీ నాయకులు తుటిచేర్ల దుర్గయ్య, మరియ, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, పలువురు తరలి వెళ్లారు.

## బీఆర్ఎస్‌లోకి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్‌నాయక్

నవతెలంగాణ -మహాముత్తారం

భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ జగన్ నాయక్ బిఆర్ఎస్‌లో చేరారు. మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పార్టీలోకి ఆహ్వానించారు. జగన్‌నాయక్ భూపాల్ పల్లి జిల్లాలోని గిరిజన సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేసిన చరిత్ర ఉంది. యామన్ పల్లి గ్రామానికి చెందిన మూడవ వార్డు సభ్యుడు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు పంగ సంపత్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మహాముత్తారం బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వచర్ల రాజు, కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, మాజీ జెడ్పిటిసి మండల రాజిరెడ్డి, కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్ మెండ వెంకటస్వామి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం డివిజన్ ఉపాధ్యక్షులు పెరడి సత్తిరెడ్డి యమన్ పల్లి సర్పంచ్ రత్నం బక్కయ్య, జగపతి నాయక్, పార్టీ యువ నాయకుడు బొడ బాలాజీ పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి బలం

నవతెలంగాణ-మంగపేట

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. శుక్రవారం మండలంలోని అబ్బాయిగూడెం లో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య అత్త దశదిన కర్మకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. వచ్చే సాదారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి కార్యకర్త ఎమ్మెల్యే సీతక్క గెలుపు కోసం పని చేయాలన్నారు. పార్టీలో ఉండే చిన్న చిన్న విబేదాలను పక్కన పెట్టి ఐక్యతతో పని చేసి రాష్ట్రంలోనే సీతక్క అత్యదిక మెజార్టీతో గెలిచేలా ఇప్పటి నుండే ప్రణాళికలు వేసుకోవాలన్నారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ అవసరమైనా 108 లా తనకు ఫోన్ చేయవచ్చని అశోక్ కార్యకర్తలకు, నాయకులకు భరోసా ఇచ్చారు. పూజారి సురేందర్ బాబు, నర్రా కిషోర్ కుమార్, హరిక్రిష్ణ, ధీగొండ కాంతారావు, కారుపోతుల నర్సయ్య హిదాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి చదవటం రావాలి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ప్రతీ విద్యార్థికి చదవటంరావాలని ఆరేపల్లి సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న పఠనోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆరేపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రామారావు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులతో పాఠ్యపుస్తకాలను, విద్యార్థులు చక్కగా చదివించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ పింగళి హేమలత దేవి, ఉపాధ్యాయులు ఓరేం చంద్రకళ, మర్రి రవి కుమార్ ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఇనుగాల పరామర్శ



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ల్యాదెళ్ల మాజీ గ్రామసర్పంచ్ నార గొండ సారయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగినది పీసీసీ సభ్యులు పరకాల నియోజకవర్గం ఇంచార్జ్ ఇనగాల వెంకట్రాంరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపి అనంతరం ఇనగాల ట్రస్టు ద్వారా వారికి ఆర్థి క సాయం అందించారు. ఈ కార్యక్రమంలో దామెర మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్‌రెడ్డి, బీరం రజనీకారెడ్డి, మాదాసు వెంకన్న, ఎస్‌రెడ్డి కర్ణాకర్ రెడ్డి, దుశెట్టి బిక్షపతి, క్రాంతి, అనిల్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ గణాంకవేత్త పీసీ మహాలనోబిస్

### వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

గణాంక దినోత్సవం అలాగే భారతీయ గణాంకవేత్త పిసి.మహాలనోబిస్ 130వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై మొదలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి పిసి మహాలనోబిస్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ ప్రొఫెసర్ పిసి. మహలనబీస్ జయంతి సందర్భంగా జూన్29న జాతీయ గణాంకాల దినోత్సవం జరుపుకుంటున్నామని సామాజిక, ఆర్థిక, ప్రణాళిక విధాన రూపకల్పనలో గణాంకాల పాత్ర ఎంతోకీలకమనికలెక్టర్ తెలిపారు. రోజువారి జీవితంలో గణాంకాల వాడకం, విధానాలను రూపొందించడం లో గణాంకాలు ఎలా సహాయపడతా యో అన్న విషయంలో ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ శ్రీ వాత్స, సిపిఓ జిల్లా గణాంక దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ గణాంకదర్శినిలో జిల్లాకు సంబంధించిన అన్నిశాఖల పూర్తి వివరాలు పొందపరచడం జరిగిందన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతిఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేం దుకు తమవంతుగా కృషి చేయాలని వర్ధన్నపేట నియోజకవర్గం బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ ఆరూరి విశాల్ అన్నారు. మండలంలోని చింత నెక్కొండలో శుక్రవారం అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా విచ్చేశారు. ఈ సందర్భంగా చింత నెక్కొండ చెరువు కట్టకు (వరంగల్-మహబూబాబాద్ ప్రధాన రహదారి)పై సర్పంచ్ గటిక సుష్మా మహేష్ ఆధ్వర్యంలో గ్రామయూత్ సభ్యులతో కలిసి ఇరువైపులా మొక్కలు నాటారు. అనంతరం గ్రామ అభివద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించి సంతృప్తిచెందారు. గ్రామంలో బీఆర్ఎస్ పటిష్టతకు యువత నిరంతరం కృషి చేసి మరింత బలోపేతం చేయడానికి సైనికుడిలా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గటిక సుష్మామహేష్, ఉప సర్పంచ్ దర్నోజు దేవేందర్, ఎంపీటీసీ మౌనిక, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జీడి గట్టయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి జీడి ప్రసాద్, మాజీ ఎంపిటిసి యాలాద్రి, జీడి వలరాజు, బాలబోయిన యాకయ్య, కుంట శ్రీను, దేవులపల్లి నగేష్, గంద్రకోట సాంబరాజు, భట్టుతండా వార్డు సభ్యులు ఆశావత్ రవి, గ్రామ యూత్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పెద్ది స్వప్న పరామర్శ



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలో ఎల్లాయిగూడెం గ్రామపంచా యతీ పరిధిలోని మాధవనగర్ కాలనీ చెందిన రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ టేకుల స్వామి అనారోగ్యంతో బాధపడుతుం డగా ఆయన ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని జెడ్పీఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న శుక్రవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం లింగగిరి, ఎల్లాయిగూడెం గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కనకల ప్రవళిక, కారు స్వామి, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. ఆమె వెంట మాజీ జెడ్పిటిసి జున్ను తుల రామ్ రెడ్డి, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ, ఎంపీటీసీ పరకాల లక్ష్మీరాజన్న, సర్పంచ్ లు మాదారపు భాస్కర్, జయ జనార్ధన్, ఉపసర్పంచ్ కందికొండ విజయ్, మంచాల వెంకటేశ్వర్లు, సాంబయ్య, రజనీకాంత్, యాదగిరి, నరకాల రాజు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి గండ్ర దంపతుల కృషి



నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి,వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్ అన్నారు. శాయంపేట గ్రామ దళితుల కోసం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దళిత కాలనీలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.25 లక్షల నిధులు మంజూరు చేయగా, శుక్రవారం కమ్యూనిటీ హాల్ స్లాబ్ నిర్మాణ పనులను చైర్మన్ శరత్ ప్రారంభించి మాట్లాడారు. గండ్ర దంపతుల హయాంలోనే అనేక అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, మాజీ ఎంపిటిసి వినుకొండశంకరాచారి, నాయకులు మారపల్లి మోహన్, పాపయ్య, రాజయ్య, చిరంజీవి, ప్రభాకర్, కరణ్ బాబు, రాజేందర్ పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని సందర్శించిన డీసీ



నవతెలంగాణ-మట్టెవాడ

దేదీప్యమనంగా వెలుగొందుతు కోరిన కోరికలు తీర్చుతూ కొంగుబంగారమై ఓరుగల్లు ఇలవేల్పుగా నీరాజనాలు అందుకుంటూ చరిత్ర ప్రసిద్ధిగాంచి వరంగల్ నగరంలో కొలువైన ఓరుగల్లు భద్రకాళి అమ్మవారి శాకంబరి ఉత్సవాలు నభూతో నాభవిష్యత్తు అనేలా జరుగుతున్నాయి. శాకంబరి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం విజయిమాతగా కొలువైన భద్రకాళి అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర దేవాదర్మాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ దర్శించుకున్నారు ఆలయానికి విచ్చేసిన ఆయనకు భద్రకాళి ఆలయ ప్రధానఅర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ మండపంలో దేవ ధర్మాదాయ శాఖ కమిషనర్ కు అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదాన్ని అందజేశారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఈవో శేషు భారతి భద్రకాళి ఆలయ చరిత్రను ఒక్కొక్కటిగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు దేవాదాయ ధర్మాదాయ డిప్యూటీ కమిషనర్ కాంతారావు, సహాయ కమిషనర్ రామల సునీత ఆలయ పూజారులు, అధికారులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి హరీష్‌రావుచే టీ-డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలో నిర్మితమైన టీ-డయాగ్నస్టిక్ సెంటర్‌ను మంత్రి టీ.హరీష్‌రావు ప్రారంభిస్తారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. జిల్లా ఆసుపత్రికి అనుబంధంగా రూ.1.20 కోట్లతో నిధులతో నిర్మించిన టీ-డయాగ్నస్టిక్ సెంటర్‌లో 135 రకాల వైద్య నిర్ధారణ పరీక్షలు అందుబాట్లోకి రానుందన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి సీఎం కేసీఆర్ ఆశీస్సులతో రూ.70 కోట్లతో 250 పడకల జిల్లాఆసుపత్రి మంజూరు కాగా పనులు వేగవంతంగా సాగుతున్నాయని తెలిపారు. ఇటీవల రూ.30 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్‌ను మంజూరు చేశారని గుర్తు చేశారు. 49 పల్లె దవాఖానాలను కూడా ప్రారంభించుకోబోతున్నామన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు ప్రధాని మోడీ, అమిత్ షా, కేసీఆర్‌లే అడ్డు

### మాదిగలపై మాలల పెత్తనంతో ఆగుతున్న ఎస్సీ వర్గీకరణ

### ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మందకష్ణ మాదిగ



నవతెలంగాణ-పరకాల

ఎస్సీ వర్గీకరణకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌లే అడ్డుఅని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద కృష్ణమాదిగ అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక మయూరి గార్డెన్‌లో పట్టణ ఎమ్మార్పీఎస్ నాయకులు ఏకు శంకర్, బొచ్చు అనంత్ మాదిగల ఆధ్వర్యంలో ఎస్సీవర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం జిల్లా స్థాయి చలో హైదరాబాద్ సన్నాహక సభ కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మందకష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ గత కాంగ్రెస్ 20 ఏళ్ల పాలనలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ చేస్తామంటూ సభలు, సమావేశాలు, తీర్మానాలు చేస్తూ నేటికీ 29 ఏళ్లయినా వర్గీకరణ చేయకపోవడం సమాజ సిగ్గుచేటు అని దేశపాలకులపై మండిపడ్డారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు అవుతున్న కరాకండిగా నాటి కేంద్రమంత్రి,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వర్గీకరణకుసై అంటూ దేశ ప్రధాని మోడీ చెప్పిన వర్గీకరణ చేయకపోవడం అందుకు ఒకే ఒక కారణం మాలల పెత్తనమే అన్నారు .దేశంలో, రాష్ట్రంలో ఎస్సీల రిజర్వేషన్లు 15శాతం ఉంటే అందులో మాదిగల రిజర్వేషన్ శాతం 11 ఉన్న నాలుగుశాతం ఉన్న మాలలు పెత్తనముగా కేంద్రం ,రాష్ట్రంలో ఎక్కువగా ఉండడంతో వర్గీకరణ బిల్లు ఆగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీలో వర్గీకరణ చేస్తామంటూ 29ఏళ్ల కాంగ్రెస్, బిజెపి పాలనలో విసిగిపోయి అన్ని రంగాల్లో అభివృద్ధికి కుంటుపడుతున్నామని అన్నారు. ఇప్పటికైనా మాదిగలంతా సన్నాహం కాకుంటే మనబిడ్డలకు రిజర్వేషన్లు ఉండదని ,ఉద్యోగాలు రావాలని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రధాన మోడీ వద్ద రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వద్ద ఉన్నతమైన ఎస్సీ పదవులను అనుభవించేది నాలుగు శాతం ఉన్న మాలల లే అని అందుకు మాదిగలకు ఉద్యోగాలు ఉపాధిఅవకాశాలు రాకుండా అడ్డుకునేది వారే అన్నారు. ఇక ఓపిక, సమయం మనకు లేదు రండి కదం తొక్కండి సావో రేవో తెలుసుకుందాం అంటూ మాదిగ దండోరకు పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ నాయకులను నమ్ముకోండి జాతిబిడ్డలకు న్యాయం చేసుకుందాం అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల జనాభా ఎక్కువే కులమతాలకు అతీతంగా ఉద్యమాలను చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం అలాగే మన ఎస్సీ వర్గీకరణను మతాలకు కులాలకు అతీతంగా సా ధించుకునేందుకు ఉద్యమం చేయాలన్నారు. ఉమ్మడిఆంధ్రాలో తెలంగాణలో నేడు అమలవుతున్న ఆరోగ్యశ్రీ వృద్ధుల వికలాంగుల పెన్షన్లు మాదిగ దండోరా ఉద్యమం ద్వారానే రాష్ట్ర అన్ని వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారు. రాష్ట్రంలో రాష్ట్ర ము ఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యేలుగా పదిమంది ఉన్న ఏఒక్కరికి మంత్రి పదవి ,ఉన్నత హెూదాలు ఇవ్వలేదని 4 శాతం, 1 శాతం, 6 శాతం ఉన్న మాలలకు, వెలమలకు ,రెడ్ల కులాలకే మంత్రి పదవులు, ఉన్నత స్థానాలు దక్కాయని ఇకనైనా మనంఅంతా పునరంకితమై మాదిగ జాతి సమరభేరానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల మాదిగ ప్రజాప్రతినిధులతో పాటు మేధావులు, విద్యార్థి యువకులు, మహిళలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం నేత వీరన్న అరెస్టును ఖండిస్తూ నిరసన



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలో శుక్రవారం జూన్ 30న తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ మహబూబాబాద్ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా హనుమకొండ జిల్లా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వాంకుడోత్ వీరన్నను శనివారం తెల్లవారుజామున 5 గంటల నుండి 6 గంటల మధ్య హనుమకొండలోని సమ్మయ్యనగర్ వీరన్న ఇంటిలో ఉండగా తలుపులు కొట్టి వీరన్న ను అరెస్టు చేయడం జరిగింది. వీరన్న ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని అడగగా, ఈరోజు మహబూబాబాద్‌కి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వస్తున్నందున మిమ్ములను ముందస్తుగా అరెస్టు చేస్తున్నామని, మమ్ములను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారు, మీ మేమే మి నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునివ్వలేదు, అలాంటప్పుడు నన్ను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని హనుమకొండ సిఐని ప్రశ్నించగా, ఏమి మాట్లాడకుండా పోలీస్‌స్టేషన్‌కి రావాలి, నీవు ఎల్‌హెచ్‌పిఎస్‌కి చెందిన వాడవు, ఈరోజు కేటీఆర్ అడ్డుకోవాలని మీసంఘం పిలుపు ఇచ్చినందుకు మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నామని వీరన్న తీసుకెళ్లి హనుమకొండ పోలీస్ స్టేషన్ లో బంధించడం జరిగింది. హనుమకొండ జిల్లా పోలీసుల అత్యుత్సాహాన్ని, అక్రమ అరెస్టులను, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వివరిస్తున్న ప్రభుత్వ పోలీసు చర్యలను ఖండిస్తూ ఈరోజు హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. 10 గంటల నుండి 11గంటల వరకు నిరసన కార్యక్రమం చేపట్టగా, పదిన్నర గంటల వరకే వదిలిపెడతామని చెప్పిన హనుమకొండ పోలీసులు 11 గంటలవుతున్న విడుదల చేయకపోవడంతో సీపీఎం నిరసన కార్యక్రమం అంబేద్కర్ విగ్రహం నుండి ప్రదర్శనగా హనుమకొండ పోలీస్‌స్టేషన్‌కి బయలుదేరి వెళ్లగా పబ్లిక్ గా రైన్ వద్దగల పెట్రోల్ పంపు వద్దకు వెళ్లేసరికి, హనుమకొండ పోలీసులు సిపిఎం కార్యకర్తల ప్రదర్శనను, పోలీస్‌స్టేషన్ ముందు ధర్నాకు వెళ్తున్న విషయం తెలుసుకుని కామ్రేడ్ వాంకుడోత్ వీరన్నను విడుదల చేయడం జరిగింది. వీరన్నకు పూల మాల వేసి సీపీఎం కార్యకర్తలు ప్రజలు, ఊరేగింపుగా సీపీఎం జిల్లా ఆఫీస్ కి తీసుకెళ్లడం జరిగింది.

ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కన్వీనర్ కామ్రేడ్ బొట్ల చక్రపాణి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పలయ్యలు ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ ఎక్కడో మహబూబాద్ జిల్లాలో జరుగుతున్న మంత్రి కేటీఆర్ గారి పర్యటనను దృష్టిలోపెట్టుకొని హనుమకొండ జిల్లాలో సిపిఎం నాయకులను అరె స్టు చేసి పోలీస్‌స్టేషన్లో పెట్టడం సరైంది కాదని, అలాగే హనుమకొండ జిల్లాకు ఏ మంత్రి వచ్చినా, ముఖ్యమంత్రి వచ్చినా, ప్రతిపక్ష పార్టీ నాయకులను కార్యకర్తలను అరెస్టు చేయడడం జరుగుతుందని, ఇలాంటి అప్రజా స్వామికి చర్యల వల్ల, ఉద్యమాలను ఆపలేరని, ప్రజాస్వామ్య వ్యవస్థలో, ప్రతి ఒక్కరికి తమ నిరసనను, తమ కోరికలను తెలిపే హక్కు ఉందని, రాజ్యాంగం ఇచ్చిన ఈ హక్కులను కాల రాయడం అంటే, భారత రాజ్యాంగాన్ని,ప్రజాస్వామ్యాన్ని,అపహసించేయడమేనని గుర్తించాలని, భవిష్యత్తులో ఈ విధంగా అరెస్టులు చేయడాన్ని ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఒప్పుకోరని, నిర్బంధం ఎంత పెరిగిన, అంతకన్నా రెట్టింపు ఉద్యమాలు పెరుగుతాయని గమనించాలని నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం హనుమకొండ వెస్ట్ మండల కమిటీ సభ్యులు, కుక్కమూడి రవీందర్, వల్లెపు రాజు, లింగమూర్తి, కొమురెల్లి, రాజేష్, రాజ్ దేవ్, రజిత, భాగ్యలక్ష్మి, ఉమా, రమ, లక్ష్మి, సుధాకర్, జగన్, రమేష్, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది

### వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్



నవతెలంగాణ-వరంగల్

నెహ్రూ యువ కేంద్ర వరంగల్ యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం సౌజన్యంతో వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న జిల్లాస్థాయి యువఉత్సవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ డిపార్ట్మెంట్ నుండి పదిస్టాల్స్ ఎక్స్పో నిర్వహించారు. వాగ్దేవి కళాశాల విద్యార్థులు తయారు చేసిన డ్రోన్స్ వంటివి డిస్ప్లే ఉంచడం జరిగింది. ఈ స్టాల్స్‌ను కూడా పార్లమెం ట్ సభ్యులు పసునూరి దయాకర్ రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ మాట్లాడుతూ యువత లేకుంటే నవతలేదని నవత లేకుంటే నాగరికత లేదని యువత మన భారత దేశ ఔన్నత్యాన్ని కాపాడే గొప్పవనరు అని చెప్పారు. నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమం కళాకారులకు వారి ప్రతిభ వెలుకి తీయడానికి ఒక గొప్ప వేదిక అని ఈ అవకాశాన్ని యువత ఉపయోగించుకోవాలని కోరారు. తాను కూడా ఒక కళాకారుడినేనని తన కళే నన్ను ఈరోజు ఎంపీ స్థానంలో నిలబెట్టిందని అదేవిధంగా కళాకారులు కూడా తమ ప్రతిభకు పదును పెట్టి ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు. భారతదేశానికి స్వాతంత్ర సిద్ధించి 75వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని, ఆదర్శాలను, విలువలను వ్యాప్తి చేయడానికి, విభిన్న సంస్కృతుల మధ్య ఐక్యతను సాధించేందుకు, జిల్లా స్థాయిలో సాంస్కృతిక, వకృత్వ,పెయింటింగ్, పద్యరచన, మొబైల్ ఫోటోగ్రఫీ అనే 5రకాల పోటీలు నిర్వహించినట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ తెలిపారు. కేయూ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ మాట్లాడుతూ విద్యతోపాటు విద్యార్థులు తమ సాంస్కృతిక నైపుణ్యాలను వెలికి తీయాలని అప్పుడే సంపూర్ణ మానవునిగా ఎదుగుతారన్నారు. ఉపన్యాస, నత్య ప్రదర్శన, యంగ్ రైటర్స్ కాంటెస్ట్,యంగ్ పెయింటింగ్ ఆర్టిస్ట్ కంటెస్ట్, మొబైల్ ఫోటోగ్రఫీ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో లీడ్‌బ్యాంకు మేనేజర్ హవేలీరాజు, పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ డిస్ట్రిక్ ప్రాజెక్టు మేనేజర్ స్వప్నమాధురి, వెల్తాను ఎడ్యుకేషన్ ఆఫీసర్ నవీన్, వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ కే.ప్రకాష్, డాక్టర్ ప్రసాద్, తిరుపతిరావు, కళాశాల డీన్ డాక్టర్ శశిధర్, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మహమ్మద్ అజాం, కళాశాల అధ్యాపక బందం సంతోష్, గందే రమేష్, కళాశాల సిబ్బంది పసునూరి టోనీ, వివిధ కళాశాలలో చెందిన విద్యార్థిని విద్యార్థులు 500 మంది వరకు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రదర్శించిన కళాకారుల నాట్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. దూపకుంటకు చెందిన సందీప్ కళాబృందం పాడిన పాడిన పాటలు విశేషకులను బాగా ఆకట్టుకున్నాయి . అనంతరం అనంతరం గెలుపొందిన విజేతలకు అతిథుల చేతులమీదుగా బహుమతుల ప్రధానోత్స వం జరిగింది. విజేతలు రాష్ట్రస్థాయిలో జరిగే యువజనోత్సవాల్లో పాల్గొంటారని అన్వేష్ తెలిపారు.

# ఎస్ఆర్టీ, టీఆర్టీ కాలనీల ఇళ్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు మార్గం సుగమం

### 22 ఏళ్ల సుదీర్ఘ కల సాకారం.... ఫలించిన ఎమ్మెల్యే నరేందర్ కృషి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ తూర్పు నియోజకవర్గం 18వ డివిజన్ లేబర్‌కాలనీలో గల ఎస్ఆర్టీ, టిఆర్టీ కాలనీ వాసుల్లో ఆనందం వెల్లివిరిసింది. తూర్పు ఎమ్మెల్యే నరేందర్ కృషితో ఎట్టకేలకు 22 ఏళ్లకలసాకారమైంది. రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు ఎమ్మెల్యే నరేందర్ ప్రత్యేక జీవో ద్వారా మార్గంసుగమం చేశారు. దీంతో శుక్రవారం కాలనీవాసులు,కార్పొరేటర్ వస్కుల బాబు ఆధ్వర్యంలో తరలివచ్చి ఎమ్మెల్యే నరేందర్‌ను తన క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పూలబొకే అందించి గజమాలతో ఘనంగా సత్కరించారు. గతంలో ఆజంజాహి మిల్లు ఉన్నప్పుడు అందులో పనిచేసే కార్మికుల కోసం ప్రస్తుతం 18వ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్టీ, టిఆర్టీ కాలనీలలో స్థలం కేటాయించారు. మిల్లు మూతపడే సమయానికి కార్మికులపేర ఆ భూమి రిజిస్ట్రేషన్ కాలేదు. వారికి కేటాయించిన భూమికి సంబంధించిన ఫైలుకమిషనర్ వద్దే ఉండిపోయింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం గత 22 ఏళ్లుగా కార్మికులు ఎంతో మంది ఎమ్మెల్యేలను, అధికారులను కలిసినప్పటికీ వారికి న్యాయం జరగలేదు. ఇక తమ ఆశలు నెరవేరవని భావిస్తున్న తరుణంలో వారి కలలకు ఎమ్మెల్యే నరేందర్ జీవంపోశారు. సమస్యను నేరుగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో ప్రత్యేక జీవో తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేశారు.

## నేడు నీటి సరఫరా బంద్

**వరంగల్ :** అండర్ రైల్వేజోన్ పరిధిలో నేడు నీటి సరఫరా ఉండదని బల్దియా ఈఈ బిఎల్ శ్రీనివాస్ నేడోక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మసాగర్‌లో నీటి శుద్దీకరణ కేంద్రంలో అంతర్గతనిర్వహణ పనులు కొనసాగుతున్నందున వరంగల్ అండర్ రైల్వే జోన్ పరిధిలోనీ ప్రాంతాలైన తిమ్మాపూర్, కరీమాబాద్, రంగసాయి పేట, ఉర్సు,శంభునిపేట, శివనగర్, ఖిలా వరంగల్, చింతల్, మాము నూరు, సింగారం, బొల్లికుంట, బట్టుపల్లి, కడిపికొండ, రామ్‌పేట, రాంపూర్, మడికొండ ప్రాంతాల లో ఒక రోజు నీటి సరఫరా ఉండదని కావున అట్టి ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఈఈ విజ్ఞప్తి చేశారు.

## బోయినపల్లి గోపాల్‌రావుకు ఘననివాళి

### దశదిన కర్మకు హాజరైన 'నవతెలంగాణ' సీజీఎం పీ.ప్రభాకర్



నవతెలంగాణ-వరంగల్

'నవతెలంగాణ' వరంగల్ రీజనల్ మేనేజర్ బోయినపల్లి దేవేందర్ రావు తండ్రి బోయినపల్లి గోపాల్‌రావు ఇటీవల మృతిచెందిన విషయం విధితమే. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి తిమ్మాపూర్‌లోని 'నవ తెలంగాణ' వరంగల్ జిల్లా రీజినల్ మేనేజర్ బోయినపల్లి దేవేందర్‌రావు స్వగృహానికి శుక్రవారం 'నవ తెలంగాణ' సీజీఎం పీ.ప్రభాకర్, మఫీషల్ ఇంచార్జ్ వేణుమాధవ్, అడ్వర్టయిజింగ్ జనరల్ మేనేజర్ వెంకటేశం, జనరల్ మేనేజర్‌లు భరత్, శశి కుమార్, సీపీఐ (ఎం) సీనియర్ నాయకులు వాసుదేవ్‌లు విచ్చేసి బోయినపల్లి గోపాల్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 'నవతెలంగాణ' బుక్ హౌస్ మేనేజర్ బండారి బాబు, వరంగల్ జిల్లా రిపోర్టర్ ఈర్ల సురేందర్, బవండ్లపల్లి కిరణ్ కుమార్, వెల్డి రాజేందర్, కందుకూరి సంజీవ్, సిబ్బంది శ్రీను, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా బీఆర్ఎస్ : ఎమ్మెల్యే పెద్ది




నవతెలంగాణ-చెన్నారావుపేట

గ్రామీణ ప్రాంతాలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తేనే తెలంగాణ రాష్ట్రం బాగుంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం మాజీ ఎంపీపీ జక్కాఅశోక్ యాదవ్ ఆధ్వర్యంలో లింగగిరి సర్పంచ్ మాదారపు భాస్కర్ సమక్షంలో తన అనుచరులతో క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా వారికి పార్టీ కండువప్పి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు అండగా బీఆర్ఎస్ అండగా ఉంటుందని కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దన్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాట తర్వాత కేసీఆర్ ప్రభుత్వం అమలుచేసిన ఏ పథకమైన పేదరికమే ప్రమాణంగా చేసుకొని రాజకీయాలకతీతంగా రూపొందించినవే అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నిబంధనలకు కట్టుబడి విధేయతతో నమ్మకంతో పార్టీకి సేవ చేయాలన్నారు. అందరు సమక్షంగా ఉంటే గ్రామాభివృద్ధి చేయవచ్చని కార్యకర్తలు పార్టీకి వెన్నుముక లాంటి వారిని టిఆర్ఎస్‌ను నమ్మి పార్టీలోకి చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కో-ఆప్షన్ సభ్యుడు ఎండి.రఫీ, మాజీ జెడ్పిటీసీ జొన్నతుల రామిరెడ్డి, ఎంపీటీసీలు పరకాల లక్ష్మీ రాజన్న, సర్పంచ్‌లు, నాయకులు మాదారపు శ్రీను, సొసైటీ డైరెక్టర్ యాకయ్య బూరుగు నరసయ్య, బర్ల ప్రవీణ్, క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూపు-4 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### ట్రైనీ ఐపీఎస్ అధికారి అంకిత్ శంక్వార్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

గ్రూప్-4 పరీక్షలపై మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో, ట్రైనీ ఐపీఎస్ అధికారి ఎల్కతుర్తి ఇంచార్జ్ అంకిత్ శంక్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు గ్రూప్ ఫోర్త్ పరీక్షలు నిర్వహించ డం పై ఎల్కతు ర్తి పోలీసులు అలెర్ట్ గా ఉన్నారని ప్రభుత్వ నిబంధనల ప్రకారం హాజరు కావాలని 15నిమిషాల ముందే హాల్లో ఉండాలని, తెలిపారు. మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ పాఠశాల, తెలంగాణ గురుకుల సంక్షేమ పాఠశాల, చింతలపల్లి లోని మోడల్ స్కూల్లో, నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష లు రాసేవారు, ఎలాక్ట్రానిక్ వాచులు, సెల్ పోన్ లు షుసు లాంటివి కూడా వేసుకొని రాకూడదని అన్నారు. వేరే పోటో పెట్టి పరీక్షలు రాస్తే క్రిమినల్ కేసు తో పాటు అభ్యర్థి పరీక్షకు దూరం ఉంచుతామని అన్నారు. 8 గంటల నుండి పరీక్ష హాల్లోకి అనుమతి ఇస్తామన్నారు. తప్పనిసరి హాల్ టికెట్ పై ఫోటో ఉండాలి అన్నారు. ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని అన్నారు.

## మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

ఖానాపురం మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ చదలవాడ బాబురావు (83) గుండెపోటుతో గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంటఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, గోనుగుంట్లపెద్దరావు, రైతుబంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకట్‌రెడ్డి, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు పూర్ణచంద్రరావు, సొసైటీ డైరెక్టర్ వేములపల్లి సునీత,తుంగబంధం రైతు బంధు కన్వీనర్ వేజెల్ల కిషన్ రావు, దాసరి రమేష్, నాయకులు బోడ బాలరాజు నాయక్, రెడ్డి నాగార్జున రెడ్డి, వేములపల్లి రామ్మోహన్ రావు, మచ్చిక శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులపై స్పెషల్ చీఫ్ సెక్రెటరీకి దాస్యం వినతి



నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివద్ధి పనులపై శుక్రవారం స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్‌ను కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ వినతిపత్రం అందజేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తూ ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తూ మంజూరు చేసిన అభివద్ధి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసే విధంగా అదేవిధంగా పలు అభివద్ధి పనులకు నిధుల మంజూరు కొరకై అభ్యర్థించారు. వినతిపత్రంలో నియోజక వర్గంలోని వర్షాకా లన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజ్, సిసి రోడ్డుల నిర్మాణం అదేవిధంగా సిటీ సెంటర్లో ఉన్న డంపింగ్ యా ర్డ్‌లను సిటీ బయటకు తరలించే విధంగా కృ షి చేయాలని అరవింద్‌కుమార్‌ని క లిసి వినతిపత్రాన్ని సమర్పించగా చీఫ్ సెక్రటరీ సానుకూలంగా స్పందించిన అరవింద్ కుమార్ హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్‌బాషాలకు పలు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## పేద కుటుంబాలకు అండగా సీఎంఆర్ఎఫ్



**నవతెలంగాణ-తొర్రూర్ రూరల్**

పేద కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ తోడ్పడుతుందని వెంకటాపురం సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ అన్నారు గ్రామంలో దడిగల రమేష్‌కు 17 500 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేక అనారోగ్యంతో బాధపడుతూ ప్రతి పేద కుటుంబానికి మేలు జరగాలని సంకల్పంతో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని అన్నారు.వెంకటాపురం గ్రామంలో ఎంతో మంది పేదవారికి బిఆర్ఎస్ ప్రభుత్వం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ పథకం ద్వారా ఆర్థిక చేయూతనందించి ధైర్యం కల్పించినారు అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బొలగాని శ్రీనివాస్, యాదగిరి ,మల్లేష్, రాంబాబు, రామన్న ,సుధాకర్ ,వీరన్న, బద్రు, వెంకన్న, ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నాయకులు అక్రమ అరెస్టులను ఖండించండి




**నవతెలంగాణ-మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లాకు పలు అభివృద్ధి పనులకు ఐటీ శాఖ మంత్రి వస్తున్న సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వాన్ని అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని స్థానిక ఎస్ఎఫ్ఐ ఆఫీసులో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బానోతు సింహాద్రి ఖండించారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో, ఎందరో విద్యార్థి ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలను అర్పించి రాష్ట్రాన్ని తెచ్చుకుంట ధర్నాలు ఉండ వు, రాస్తారోకోలు ఉండవు, ఉద్యమాలు ఉండవు, అని నమ్మించి గద్దెనెక్కిన కేసీఆర్ ప్రభుత్వం, ఈరోజు ఉద్యమకారుల పైన ఉక్కు పాదం మోపడం దుర్మార్గమైన చర్యని అన్నారు. గురుకులాలకు సొంత భవనం కేటాయించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన విద్యార్థి ఉద్యమ నాయకులను తక్షణమే విడుదల చేయాలని సింహాద్రి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందు, సురేష్, సీతారాం, చరణ్, నగేష్, అరుణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

# పాథమిక వసతులు కరువు

### ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ బొల్లెపల్లి కృష్ణ



**నవతెలంగాణ-జఫర్‌గఢ్**

ప్రభుత్వ పాఠశాలలో కనీస ప్రాథమిక వసతులు లేవని ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ బొల్లెపల్లి కృష్ణ పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలలు సందర్శించి అపరిశుభ్రంగా ఉన్న చెత్తాచెదారం పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థు లు పెన్నులు పెన్సిల్ అందించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రమని చెప్పుకునే పాలకులు ప్రభుత్వ పాఠశాలలో అటెండర్లను, చీపర్లను పెట్టలేని పరిస్థితిలో ఉందన్నారు. లాభాలు వచ్చే పనులు చేస్తున్నారు తప్ప నిరుపేదలైన విద్యార్థుల కోసం పైసా కూడా ఖర్చు చేయడం లేదని సేవ చేశారు. నిరుపేద విద్యార్థులు అపరిశుభ్రమైన ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల విష కీటకాలు కాటువేసే ప్రమాదం ఉందన్నారు. విద్యావంతులని చెప్పుకునే ఎమ్మెల్సీ ఎమ్మెల్యే, వాళ్ల రాజకీయంగా ఒకరినొకరు తిట్టుకోవడం తప్ప ప్రభుత్వ పాఠశాలలో కనీసం సౌకర్యాలు గుర్తించి, పాఠశాలను బాగు చేయలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెచ్చిన విద్య హక్కు చట్టాన్ని అమలు చేయడం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య హక్కు చట్టం అమలు చేయడం వల్ల పేద విద్యార్థులకు మేలు జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచి, విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే మూత్రశాలను మరమ్మతులు చేయించాలని గుర్తు చేశారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య కార్పొరేట్ స్థాయి విద్య అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బేతి జైపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సదయ్య గౌడ్, ఉప సర్పంచ్ కలకోట అనిల్, ధర్మసాగర్ మండల మాజీ అధ్యక్షులు తూటి నరసింహ రెడ్డి, ధర్మసాగర్ మండల సీనియర్ నాయకులు అప్పాని సంపత్, జఫర్గఢ్ టౌన్-1 అధ్యక్షులు మంచోజు యాదగిరి, జఫర్గఢ్ టౌన్-2 అధ్యక్షులు మామిడి సీనయ్య, మండల మైనార్టీ నాయకులు ఎండి హబీబ్ ఖాన్, దుద్దుల కొమురెల్లి, బోరిగం కొమురెల్లి,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు గ్రూప్ 4 పరీక్షలు

**నవతెలంగాణ-బచ్చన్నపేట**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో గ్రూప్ 4 రీక్షలు నేడు జరగనున్నాయి. శనివారం మండల కేంద్రంలోని మూడు పాఠశాలలో ఆదర్శ మోడల్ స్కూల్, వాణి హై స్కూల్, బిషప్ తుంబబాల పాఠశాలల్లో జరుగుతున్న సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్స్ పరీక్షలు నిర్వహించేందుకు గాను రూముల్లో టేబుల్ ఏర్పాటు చేసి హాల్ టికెట్ల నెంబర్లను సరి చూశారు. ఈ సందర్భంగా బిషప్ తుంబబాల బాల ప్రిన్సిపల్ టి జోసెఫ్ రూముల్లో ఏర్పాటు చేసిన టేబుల్లను పరిశీలించారు.

## గీత కార్మికుల కుటుంబానికి ఆర్థిక సహాయం



**నవతెలంగాణ-కొడకండ్ల**

మండలంలోని నరసింగాపురం గ్రామంలో గత 15 రోజుల క్రితం గీత కార్మికుడు వత్తిలో భాగంగా సుధా గాని యాదగిరి గౌడ్ తాటి చెట్టు పై ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. తెలంగాణ కల్లుగీత కార్పోరేషన్ నుండి మంజూరైన 15వేల రూపాయలను తెలంగాణ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ సహకారంతో మంజూరైన 15వేల రూపాయలను గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు నూనె ముంతల ఎల్ల గౌడ్ ఆ కుటుంబానికి డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దండంపెల్లి శ్రీలత సోమయ్య ఉపసర్పంచ్ కప్పల శ్రీనివాస్ గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జనగర్జన సభను విజయవంతం చేయాలి



**నవతెలంగాణ-కొడకండ్ల**

జూలై 2న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే జన గర్జన సభను కరుడు కట్టిన కాంగ్రెస్ వాదులంతా ఈ సభను విజయవంతం చేసేందుకై స్వచ్ఛందంగా తరలిరావాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ పార్టీ అధ్యక్షులు అంతా జన సమీకరణ చేసి సభకు తరలిలని కృషి చేయాలన్నారు. జిల్లా నాయకులు సోమ నరసయ్య, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, పట్టణ అధ్యక్షులు రవీందర్, లక్ష్మక్క పెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు జంపాల శ్రీనివాస్, కప్పల రంగయ్య, మనోహర్, వంశీ, భక్తుల వెంకన్న, మార్గం రవీందర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిర్ర సతీష్ గౌడ్



**నవతెలంగాణ-నరసింహులపేట**

రాబోయే సార్వత్రిక ఎన్నికలలో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రామచం ద్రనాయక్ అధిక మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని యూత్ కాంగ్రెస్ శ మండల అధ్యక్షులు చిర్ర సతీష్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. పడమటి గూడెం గ్రా మంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వారు మా ట్లాడుతూ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నిర్మాణం బూత్ స్థాయిలో కార్యకర్తలను సన్నద్ధం చేయాలని ప్రతి ఇంటికి వెళ్లి పోయిన కాంగ్రెస్ కార్యకర్తలను తీసు కువచ్చే విధంగా కృషి చేయాలని పాత కొత్త తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ కోసం అధికారంలోకి తీసుకువచ్చేందుకు కష్టపడే ప్రతి నాయకుడికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారు హామీ ఇచ్చారు. డోర్నకల్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ వైద్యరంగం వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే నియోజకవర్గంలో మరోసారి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని దీనిలో అందరూ భాగ స్వాములు కావాలని వారి పిలుపునిచ్చారు.

ప్రజలు కాంగ్రెస్‌ను కోరుకుంటున్నారని అవినీతి టీఆర్ఎస్‌ను అధికార పార్టీ నాయకులు చేసే అరాచకాలను అంతమొందిం చేందుకు మరో మూడు నెలలు కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని కోరరు. నియోజకవర్గంలో అధికార పార్టీకి ఈసారి డిపాజిట్ గల్లంతు కావడం ఖాయమని జులై 2న ఛలో ఖమ్మం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, కార్యకర్తలు తరలి వచ్చి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం తెలపాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పలయ్య యాదవ్, కాంగ్రెస్ నేతలు కనకాచారి, ఉపేందర్, వెంకన్న, మధు, నాగన్న, రాములు, సభ్యులు ప్రతాపరెడ్డి, కంటెస్టెడ్ ఎంపీటీసీ మహిపాల్ రెడ్డి, కొమరయ్య, సందీప్, మైపాషా, యాకయ్య, ప్రభాకర్, రాజేష్, సతీష్ రెడ్డి, లింగారెడ్డి, విజయపాల్ రెడ్డి, అనిల్ అశోక్ యాకన్న నాగరాజు పాల్గొన్నారు.

# నిర్బంధాలు అరెస్టుల మధ్య కేటీఆర్ పర్యటన



## మానుకోట టు బయ్యారం పిఎస్‌కు తరలింపు

**నవతెలంగాణ-మహబూబాబాద్**

రాష్ట్ర పురపాలక పారిశ్రామిక శాఖ మంత్రి కల్వకుంట్ల రామారావు మానుకోటకు విచ్చేస్తున్న సందర్భంగా పోలీసులు నిర్బంధాలు అరెస్టు ప్రయోగించారు శుక్రవారం కేటీఆర్ మానుకోట పర్యటన పురస్కరించుకొని ముందస్తుగా ముందు రోజు అర్ధరాత్రి నుంచి సిపిఎం సిబిఐ కాంగ్రెస్ న్యూ డెమోక్రసీ ఎంఆర్పిఎస్ ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాల నాయకులు అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్కు తరలించారు అర్ధరాత్రి నుంచి పోలీసులు తమ వాహనాల్లో ప్రతిపక్ష పార్టీల నాయకుల ఇండ్ల వద్ద మకాం వేశారు వారు లేవక ముందే కాలకత్యాలు తీర్చుకోక ముందే నిర్బంధంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషనుకు తరలించారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సుమారు 70 మంది అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు ఎస్పీ శరత్ చంద్ర ఆదేశాల మేరకు టిఆర్ఎస్లు చేసినట్లు పోలీసులు తెలిపారు కేటీఆర్ తర్వాత నర్సంపేట మీదుగా వస్తాడని చెప్పినప్పటికీ వయా సూర్యాపేట తామంచర్ల మరిపెడ మీదుగా మహబూబాబాద్ చేరుకున్నారు. పేదల గుడిసెలు కూల్చివేతలు డబుల్ గృహాల అవినీతి బీసీ రుణాలలో జాప్యం పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ తదితర అంశాలపై ప్రతిపక్షాలు కేటీఆర్ పర్యటన అడ్డుకుంటారని వచ్చిన సమాచారం వరకు పోలీసులు అరెస్టులు చేశారు పోలీసులు ఆయా పార్టీల నాయకులను తలుతా మానుకోట పోలీస్ స్టేషన్ కు తరలించారు పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న తహసిల్దార్ కార్యాలయం వద్దకు కేటీఆర్ వచ్చి మున్సిపాలిటీ పైలాన్ ఆవిష్కరించనున్న నేపథ్యంలో పక్కనే పోలీస్ స్టేషన్లో ఉన్న ప్రతిపక్ష పార్టీల నాయకులు గలాట చేస్తారని భయంతో ఉదయం తొమ్మిది గంట లకు వారందరినీ బయ్యారం పోలీస్ స్టేషన్కు తరలించారు. కేటీఆర్ మానుకోట పర్యటన ముగించుకొని సాయంత్రం మూడు గంటలకు తిరిగి ప్రయాణం కాగా బియ్యారం పోలీస్ స్టేషన్ నుంచి నాయకులను వదిలి వేశారు.అరెస్ట్ అయిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదు శ్రీనివాస్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్య, పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం,నాయకులు సమ్మెట రాజమౌళి, కుర్ర మహేష్, రుద్దేల రామ్మూర్తి బూరుగుల లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయికుమార్ చీపిరి యాకయ్య, ఆదివాసి సంఘం రాష్ట్ర కార్యదర్శి వట్టం ఉపేందర్, ప్రజా సంఘాల నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య, రజియా, కత్తుల రేణుక, న్యూ డెమోక్రసీ నాయకులు మండల వెంకన్న, నందగిరి వెంకటేశ్వర్లు హలవతులింగ సామ పాపయ్య, సిపిఐ నాయకులు కౌన్సిలర్ బి.అజయ్ సారధి రెడ్డి, చింతకుంట వీరన్న, వీరవిల్లి రవి వెంకన్న, నర్రా శ్రావణ్, మేక వీరన్న, సిరికొండ సంపత్, ఆల్ యాకయ్య, మేక వెంకటేష్ ఉన్నారు.

### ఆహ్వానించారు...అరెస్టు చేశారు....

పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మానుకోట విచ్చేస్తున్న సందర్భంగా మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తున్న సందర్భంగా సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి లను సభకు ఆహ్వానించారు. వారు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని రెడీ అవుతున్న సందర్భంగా పోలీసులు వ్యానులు వచ్చే వారిద్దరిని టౌన్ పోలీస్ స్టేషన్ తరలించారు. అక్కడ నుంచి వారిని బయ్యారం పోలీస్ స్టేషన్ తరలించి సాయంత్రం నాలుగు గంటలకు వదిలేసారు. మున్సిపల్ ప్రజా ప్రతినిధులుగా ఉన్న వారిని ఆహ్వానించే అవమానించి అరెస్టు చేయడం అప్ర జాసామికమని వివిధ పార్టీల ప్రజాసంఘాల నాయకులు విమర్శించారు.

### అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు

#### సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి

మహబూబాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరగనున్న వివిధ రకాల అభివద్ధి పనులు, ప్రారంభోత్సవాల శంకుస్థాపనల కార్యక్రమం కు హాజరుకానున్న లితెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ రాకపేరాలి సిపిఐ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని లిసిపిఐ జిల్లాకార్యదర్శి బి.విజయసారథి అన్నారు.మానుకోట ప్రజల పక్షాన ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నించడమే తప్ప సాధించుకున్నటువంటి తెలంగాణలో ఇంత నిర్బంధ లను ఎప్పుడు చూడలేదని విమర్శించారు. తెలంగాణలో నిజాం నవాబు పాలన నడుస్తుందని అణచివేత ధోరణి పెట్రేగిపోతుందని బిఆర్ఎస్ ప్రభుత్వంకు తగినబుద్ధి ప్రజలు చెప్తారని అన్నారు. ప్రజల సమస్యలను రాష్ట్రమంత్రికి విన్నవించుకునే అవకాశం స్వేచ్ఛ లేకపోతే మరి ఎవరికి చెప్పాలో తెలపాలన్నారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వానికి వణుకు పుట్టి ప్రతిపక్ష పార్టీల నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసిందన్నారు. రాబోయే ఎన్నికల్లో మానుకోట పౌరుషాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వానికి రుచి చూపిస్తారని హెచ్చరించారు. సిపిఐ సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్లకు ప్రోటోకాల్ పాటించకపోవడం, కావాలనే అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన నియకుండా చేయడం కౌన్సిలర్ల హక్కులను కాలరాస్తున్నారని హెచ్చరించారు

### కేటీఆర్ సభకు జర్నలిస్టుల సెగ

జిల్లా కేంద్రానికి పోడు పట్టాలు పంపించేయడానికి విచ్చేసిన ఐటీ శాఖ మంత్రి కేటార్‌కు నిరసన ఎదురైంది. ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాల పట్టాల పంపిణీకి స్థల పరిచిన చేసి ప్రకటిస్తారని మంత్రి సత్యవతి రాథోడ్ చెప్పడంతో ఎన్నో ఆశలతో వచ్చిన జర్నలిస్టులకు నిరాశ ఎదురైంది. సభలో కేటీఆర్ ప్రకటించకపోవడంతో సభలో మహబూబాబాద్ జిల్లా జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. ఇంటి స్థలాలు ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. ముందు రోజే జర్నలిస్ట్ సంఘాల నాయకులు మంత్రి సత్యవతి రాథోడ్ కు ఇళ్ల స్థలాల విషయమే విన్నవించారు. కేటీఆర్ సభలో ప్రకటిస్తారని హామీ ఇచ్చారు. వరంగల్, ఖమ్మంలో మాదిరిగానే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు జీ వో ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. కేటీఆర్ తో పాత్రికేయులు కల్పిస్తానని కూడా హామీ ఇచ్చారు. అయితే కేటీఆర్ స్పీచ్‌లో ఎక్కడ జర్నలిస్టులు ఇళ్ల స్థలాలు ప్రస్తావించలేదు. దీంతో పాత్రికేయులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కేటీఆర్ ఉపన్యాసం ముగించి పట్టాలు పంపిణీ చేస్తున్న క్రమంలో నిరసన వ్యక్తం చేశారు మంత్రి సత్యవతి రాథోడ్ పండుగ చేసుకోమని చెప్పి దండుగా చేశారని, జర్నలిస్టులను నిరాశపర్చు వద్దంటూ జర్నలిస్టు సంఘాల నాయకులు పేర్కొన్నారు. భవిష్య ఉద్యమ కార్యచరణను సిద్ధం చేయడానికి సిద్ధమవుతున్నారు.

## బహిరంగ సభకు భారీగా తరలిన బిజెపి శ్రేణులు

**నవతెలంగాణ-బచ్చన్నపేట**

చేర్యాల బహిరంగ సభకు బచ్చన్నపేట మండలం నుండి బిజెపి శ్రేణులు మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గంలోనీ చేర్యాలలో జరిగిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ శాసన సభ్యులు ఈటెల రాజేందర్ ,భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్యగౌడ్ల సమక్షంలో బచ్చన్నపేట మండల పీఏసీఎస్ వైస్ చైర్మన్ బేజాడి సిద్దులు, జవాన్ దొమ్మాట శ్రీహరిలు చేరడంతో వారినీ బీజేపీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. వీరితోపాటు తమ్మడపల్లి చిన్న రామచర్ల బచ్చన్నపేట మండలానికి సంబంధించిన 26 గ్రామాల నుంచి దాదాపు 500 మంది యువకులు రైతులు మహిళలు జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బెజాడి బీరప్ప ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి, కన్వీనర్ బల్ల శ్రీనివాస్, నగేష్, చంద్రమౌళి, వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి 26 గ్రామాలకు సంబంధించిన భూత్ అధ్యక్షులు మండల పదాధికారులు జనగామ నియోజకవర్గ ప్రబారి సుదగాని హరిశంకర్ గౌడ్,జనగాం జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను ఆపలేరు

**నవతెలంగాణ-చిన్నగూడూరు**

అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను ఆపలేరు అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు, బీజేపీ మండల అధ్యక్షుడు బోయిన యాకన్న అన్నారు. జిల్లా కేంద్రానికి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రావడంతో ముందస్తుగానే శుక్రవారం తెల్లవారుజామునే అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామ్యమన్నారు. జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు వినతిపత్రం అందజేయడం కోసం అనుమతి ఇకపోవడం హేయమైన చర్య అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించుకుంటే ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. అరెస్టు చేసిన వారిలో గిరిజన మోర్చా అధికార ప్రతినిధి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకుల ఆదాం ఉన్నారు.

## పోడు భూముల పట్టాల పంపిణీకి తరలిన గిరిజనులు

**నవతెలంగాణ-గూడూరు**

పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి గూడూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి గిరిజనులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోపోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ పరంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలలోని పోడు లబ్ధిదారులు భారీగా తరలి వెళ్లారు. పోడు పట్టాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ హాజరై గూడూరు మండలంలోని పోడు రైతులకు పట్టాలు పంపిణీ చేశారు గ్రామాల నుండి లబ్ధిదారుల తరలింపులో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## ముందస్తు అరెస్టులు

**నవతెలంగాణ-గూడూర్**

మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా గూడూరు మండలంలోని తుడుం దెబ్బ, బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పోడు భూములకు పట్టాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ హాజరవుతున్న నేపథ్యంలో ఎలాంటి నిరసన కార్యక్రమాలు జరగకుండా ముందస్తుగా గూడూరు మండలంలోని తుడుం దెబ్బ నాయకులు పాడిగే నాగేశ్వరరావు, ముఖర్జీ, బిజెపి నాయకుల చిలుకూరి వెంకన్న, మేరెడ్డి సురేందర్, చిలుకూరి శ్రీశైలం, మెరుగు మల్లయ్యలను పోలీస్ స్టేషన్ తరలించారు.

## ఇచ్చిన హామీలను నిలబెట్టు కాకుండ అరెస్టులా

**నవతెలంగాణ-గార్ల**

రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హమిలను అమలు చేయకుండా ప్రతి పక్ష పార్టీల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని అఖిల పక్ష నాయకులు జి.సక్రు, గుండా వెంకటరెడ్డి,కుసిని బాబురావు లు ప్రశ్నించారు. మానుకోట జిల్లా కేంద్రంలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా మండలానికి చెందిన పలు పార్టీల నాయకులను పోలీసులు తెల్లవారుజామున ముందస్తు అరెస్టులు చేసి స్థానిక పోలీసు స్టేషనులో అదుపులో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సమస్యల పై మాట్లాడటానికి కూడా హక్కు లేకుండా పోయిందని మండిపడ్డారు. అక్రమ అరెస్టులను ప్రతి ఒక్కరు ఖండించాలని,ప్రభుత్వం నిర్బంధ వైఖరిని వీడాలని అన్నారు. అరెస్టయిన వారిలో కె.జగదీష్, జి.మల్లేష్, యం.లోకేష్ తదితరులు ఉన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**నవతెలంగాణ- తొర్రూర్ రూరల్**

చేపల వేటకు వెళ్లి విక్కి మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది పోలేపల్లి గ్రామానికి చెందిన పులిగుజ్జు సురేష్ (35) అనే వ్యక్తి గ్రామంలో చేపల వేటకు వెళ్లి చెరువు వద్ద స్పృహ తప్పి పడిపోగా హుటాహుటిన మండలంలోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య హేమలత కూతుర్లు అశ్విత భాను, కుమారుడు అనిరుద్ ఉన్నారు. చేపలు పట్టడానికి వెళ్లి మత్యువాత పడడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మునీరుగా విలపించారు.

## బ్యాంకులో దొంగతనానికి యత్నించిన బాలుడు

**నవతెలంగాణ-బయ్యారం**

మండలంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో గత బుధవారం రాత్రి దుండగులు చోరీకి పాల్పడ్డారు. రంగంలోకి దిగిన పోలీసులు బ్యాంక్‌లోని సీసీ కెమెరాలను పరీక్షించగా దొంగతనానికి వచ్చిన వ్యక్తిని చూసి షాక్‌కు గురయ్యారు. నిందితుడు ఏడో తరగతి విద్యార్థి. రహదారికి పక్కన నిత్యం జనసంచారంతో రద్దీగా ఉన్న సమయంలో బ్యాంకులోకి రాత్రి 8.20 గంటలకు బాలుడు ఒంటరిగా ప్రవేశించడం పై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా డైరెక్షన్ ఇస్తే యాక్షన్ లోకి దిగాడా లేదా స్వతహాగానే వచ్చాడా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మండలంలోని ఇర్సులాపురానికి చెందిన 13 ఏళ్ల బాలుడు ఎస్‌బీఐ బ్యాంకులో గడ్డపారతో ప్రవేశించాడు. బ్యాంకు వెనుక వైపు ఉన్న గ్రిల్స్ తలుపు తాళం పగులకొట్టి లోపలికి ప్రవేశించాడు. బ్యాంకులో ఉండే డెస్క్‌లలో డబ్బులు, నగలు ఉంటాయేమోనని గంటపాటు వెతికాడు. ఈ బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వినతి పత్రాన్ని ఇవ్వడానికి వెళ్ళిన నాయకుల అక్రమ అరెస్టులు

**నవతెలంగాణ-గార్ల**

మండలంలో నిర్మించ తలపెట్టిన సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న భూనిర్వసిత రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మానుకోట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన ఐటి,పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రాన్ని ఇవ్వడానికి వెళ్లిన మండలానికి చెందిన సిపిఎం, రైతు సంఘం నాయకులు, బాధిత రైతులను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకుని వన్ టౌన్ పోలీసు స్టేషనులో నిర్బంధించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని పుల్లూరు, బుద్దారం రెవెన్యూ గ్రామాలకు చెందిన సన్నాచిన్నకారు గిరిజన పేద రైతులకు చెందిన భూములకు ఎకరానికి 10.50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లిస్తామని మూడు సంవత్సరాలు గడుస్తున్న అతి కొద్దీ మందికి మాత్రమే నష్టపరిహారం చెల్లించారని మిగతా రైతులకు నేటి వరకు నష్టప రిహారం చెల్లించ లేదని ఆవేదన వెలిబుచ్చారు.పంట భూముల మీద నే ఆధారపడిన భూ నిర్వసిత రైతులు అటు నష్టపరిహారం అందక ఇటు పంట చేలలో పంటలు పం డించుకునే అవకాశం లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అందోళన వ్యక్తం చేశా రు. ఎన్నిసార్లు జిల్లా అధికారులకు, మండల అధికారులకు గోడు వెల్లబోసుకున్న పరి హారాన్ని అందించలేదని చెప్పారు. మండలంలోని సీతంపేట సమిపంలో ఉన్న గార్ల పెద్ద చెరువు శిఖం భూములను కబ్జా నుండి కాపాడాలని, చెరువు చూట్టూ ట్రెంచ్ ఏర్పాటు చేయాలని,భూ నిర్వసిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్తున్న నాయకులు, రైతులను అక్రమంగా నిర్బంధించడం హేయమైన చర్య అన్నారు. అరెస్టయిన వారిలో భాగం లోకేశ్వరావు,వి.మోహన్, బి.నంద్య, ఎస్.సీతారాములు, ఎ.శంకర్ ఉన్నారు.

## అక్రమ అరెస్టులు ఖండిస్తూ రాస్తారోకో లు

**నవతెలంగాణ-గార్ల**

రాష్ట్ర ఐటి,పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా ప్రతి పక్ష పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు లు చేయడం ప్రభుత్వ నిర్బంధ వైఖరికి నిదర్శనం అని న్యూడెమోక్రసి మండల నాయకులు గౌని భద్రయ్య అన్నారు. ఐటి శాఖ మంత్రి కేటీఆర్ మహ-బాద్ పట్టణంలో పర్యటన సందర్భంగా రాజకీయ పార్టీల నాయకుల అక్రమ అరెస్టులు ఖండిస్తూ ఎన్‌డి ఆధ్వర్యంలో మండలంలోని మద్దివంచ గ్రామంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హమిలను అమలు చేయకుండా రాజకీయ పార్టీలు ఎక్కడ అధికార పార్టీ ప్రజాప్రతినిధులను నిలదిస్తారో ఏమో నని భయపడి ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుసిని బాబురావు, నాయకులు మైబెల్లి, వెంకన్న, శ్రీరాములు, రాంబాబు, శ్రీను, యం.మహేష్ తదితరులు ఉన్నారు.

### సిపిఐ అధ్వర్యంలో రాస్తారోకో

మంత్రి కేటీఆర్ పర్యటనలో భాగంగా ప్రతీ పక్ష పార్టీల నాయకులను ముందస్తుగా అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ మండిపడ్డారు. ప్రతీ పక్ష పార్టీల ముందస్తు అరెస్టులను నిరసిస్తూ స్థానిక నెహ్రూ సెంటర్ లో సిపిఐ అధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, మధిర
ఓ.యస్. నెం. 35/2023

పిటీషన్ :
1) షేక్ జాన్ బీ
2) షేక్ రహీం పాషా
.......వాదులు

మరియు

1) షేక్ గౌస్యబేగం
2) ఎవరికి సంబంధించితే వారికి
.......ప్రతివాదులు

**నోటీసు**

పైన తెలిపిన వాదులు మరియు ప్రతివాది నెం.1 లు కీ.శే. షేక్ నబీ సాహెబ్ గారి భార్య, కుమారుడు మరియు కూతురు అయి ఉన్నారు. కీ.శే. షేక్ నబీ సాహెబ్ గారు మరణించినారు. వారికి వాదులు మరియు ప్రతివాది నెం.1 తప్ప ఇతర రక్త సంబంధీకులు ఎవరూ లేరు. కావున వాదులు మరియు ప్రతివాది నెం.1 లను కీ.శే. నబీ సాహెబ్ గారి చట్టబద్ధమైన వారసులుగా ప్రకటించమని లీగల్ హెయిర్స్ ఆఫ్ డిక్లరేషన్ దావాను పైన తెలిపిన కోర్టు నందు వేసినారు. ఇట్టి దావా ది. 04-08-2023న వాయిదా ఉన్నది. ఎవరికైనా ఏమైనా అభ్యంతర అక్షేపణలు ఉన్న యెడల ది. 04-08-2023న ఉ.గం. 10.30 ని॥లకు పైన తెలిపిన కోర్టు ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

దొబ్బల శిరీష
న్యాయవాది, ఖమ్మం.

## అక్రమ అరెస్టులను ఖండించాలి : ఏఐఎస్ఎఫ్

**నవతెలంగాణ-నరసింహులపేట**

ఐటి శాఖా మంత్రి కేటిఆర్ మహబుబాబాద్ పర్యటన సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం.అర్ధరాత్రి 1:00 గంటకు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాగం లోకేష్, వెలుగు శ్రావణ్, జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్‌లను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.వెంటనే అరెస్టు చేసిన నాయకులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని యడల ఆందోలనలకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లకావ సందీప్, రాము, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణలో నైపుణ్యాన్ని పొందాలి



**నవతెలంగాణ-తొర్రూరు**

మహిళలు కుట్టు మిషన్ శిక్షణలో నైపుణ్యాని సాధించాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం రెండో కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలతో వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరులో మనకు అత్యంత దగ్గరగా కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు. శిక్షణలో పాల్గొంటున్న ప్రతి మహిళకు ప్రతిరోజు భోజనం పెట్టడం అభినందనీయమన్నారు.ఉచిత శిక్షణ మహిళలకు ఎంతో లాభదాయకమని, అందుకు ప్రతి ఒక్కరు కుట్టు మిషన్ శిక్షణ పొందాలని, శిక్షణానంతరం సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందన్నారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ అనేది ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి. సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ పొందిన నిపుణులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక మహిళ కుట్టు మిషన్ శిక్షణను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజ్జాల అనిల్, జైసింగ్ నాయక్, కుర్ర శ్రీనివాస్, రవి, జంపా, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## సాయి చందుకు క్రోవ్వత్తులతో అశ్రునివాళి

**నవతెలంగాణ-తొర్రూరు**

డివిజన్ కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద చైతన్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, కవిగాయకుడు,రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచందు అకాల మరణానికి సంతాపం తెలియజేసి, క్రోవత్తులతో గురువారం రాత్రి అశ్రునివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా తొర్రూరు జడ్పీటీసీ, మహబూబాబాద్ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగలపల్లి శ్రీనివాస్, తొర్రూర్ మున్సిపాలిటీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాట్లాడుతూ సాయిచందు తెలంగాణ ఉద్యమంలో తన ఆట,పాట,మాటలతో యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని చైతన్య పరుస్తూ ఉద్యమాన్ని ఉగ్రూతలూగించాడని వారన్నారు. దళిత కుటుంబంలో పుట్టి అంబెద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ దళిత సమాజాన్ని తన పాటలతో మేల్కొపిన నాయకుడని ఆయన మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలాగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చైతన్య కళా సమాఖ్య కన్వీనర్ మన్నూరు ఉమా, వైస్ చైర్మన్ జన గా సురేందర్ రెడ్డి,ఎన్నమనేని శ్రీనివాస్, పినాక పాణి, సుంకరనేని నాగ వాణి, రాయిశెట్టి వెంకన్న, బాత్క బుచ్చి రాములు, గడల శ్రీనివాస్, రాయిశెట్టి ఉపేందర్ మాదిగ లేగల వెంకటరెడ్డి, జనార్దన్ రాజు, గాండ్ల వెంకన్న, గట్టు నవీను, ధర్మారపు కిరణ్, మంగళపల్లి నాగరాజు, ధర్మారపు సుధాకర్ పాల్గొన్నారు.

## వ్యవసాయ చట్టాలపై అవగాహన సదస్సు

**నవతెలంగాణ-తొర్రూర్ రూరల్**

వ్యవసాయ చట్టాలపై రైతులకు మండలా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని అరిపిరాల గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామంలో గల రైతు వేదికలో వ్యవసాయం చట్టాలు అంశంపై జూనియర్ సివిల్ జడ్జి చైర్మన్ మండల న్యాయ సేవా సంస్థ మట్ట సరిత రైతులకు అవగాహన కల్పించారు. న్యాయ సేవా సంస్థల ద్వారా నిర్వహిస్తున్న అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌లతో రైతులకు ఉచిత న్యాయ సేవలను అందిస్తున్నామని వివరించారు అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌లలో పారా లీగల్ వాలంటీర్ల ద్వారా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ నాగేశ్వర్, ఎంపీటీసీ వల్లపు గోపమ్మ మల్లయ్య, సీనియర్ న్యాయవాదులు వల్లపు మహేష్, మధుసూదన్, ఐలోని లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యుడు అశోక్, న్యాయవాదులు కళావతి, గౌస్, ఏతఊ అరవిందు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల పంపిణీలో గిరిజనులకు మోసం

**నవతెలంగాణ-బయ్యారం**

గిరిజనులకు పోడు భూముల విషయంలో అరకొరగా పంపిణీ చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని సేవాలాల్ సేన మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పోడు భూముల కోసం సుమారు 4 లక్షలకు పైగా గిరిజనులు దరఖాస్తు చేసుకుంటే కేవలం 1.5 లక్షల మందికి మాత్రమే పట్టాలు పంపిణీ చేయడం, మిగతా పోడు లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. గిరిజనులను మోసం చేయడం దారుణమన్నారు. హరితహారం పేరుతో భూములు గుంజుకుంటున్నారని గిరిజనులపై దాడులు అధికమయ్యాయని గిరిజనులు సాగు చేసుకుంటున్న పొడు భూములను లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల హామీల అమలులో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరల సర్వే చేసి దరఖాస్తు చేసుకున్న పోడు లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వానికి డిమాండ్ చేశారు.

## ప్రతి వ్యక్తికి ఉద్యోగ విరమణ తప్పదు

**నవతెలంగాణ-పాలకుర్తి**

ఉద్యోగం చేసే ప్రతి వ్యక్తికి ఉద్యోగ విరమణ తప్పదని తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకునిగా విధులు నిర్వహిస్తున్న దేవగిరి రామన్న పదవి విరమణ పొందడంతో ఏర్పాటు చేసిన వీడుకోలు సమావేశంలోప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకునిగా విధులు నిర్వహిస్తున్న దేవగిరి రామన్న పదవి విరమణ పొందడంతో శుక్రవారం ఆలయ ప్రాంగణంలో గల కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వీడుకోలు సమావేశంలో ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఈవో లక్ష్మి ప్రసన్న, అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ దేవగిరి రమేష్ శర్మ పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంత రావులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉద్యోగాలు చేస్తూ ఉద్యోగ విరమణ, పొందుతారని, రామన్న ప్రత్యేకంగా అభిమానులను, శిష్యులను ఆత్మీయులను సమాజ కుటుంబంగా తయారు చేసుకున్నారని తెలిపారు. రామన్నది ఉద్యోగానికి విరమణ తప్ప సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటాడని తెలిపారు. రామన్నది పదవీ విరమణ అయినప్పటికీ ఆలయ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, ముఖ్య అర్చకులు దేవగిరి అనిల్ శర్మ, ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ సిబ్బంది, అర్చకులు శ్రేయోభిలాషులు, ఆత్మీయులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం చెల్లించాలని వినతి

**నవతెలంగాణ-గార్ల**

సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అధికారులను డిమాండ్ చేశారు. గత మూడేళ్లుగా భూ నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్న నిర్వహిస్తులకు తక్షణమే నష్టపరిహారాన్ని చెల్లించాలని సిపిఎం,రైతు సంఘాల ఆధ్వర్యంలో బాధిత రైతులతో కలిసి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో శుక్రవారం ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్‌కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్దారం, పుల్లూరు రెవెన్యూ గ్రామాలకు చెందిన భూ నిర్వసిత రైతులకు మూడ ఏండ్లు గడుస్తున్న పరిహారం అందించ లేదన్నారు. పరిహారం ఎదురు చూసి చూసి ఇద్దరు రైతు లు మత్యు వాత పడ్డారని వారికి కనీసం రైతు భీమా కూడా రాలేదని అందోళన వ్యక్తం చేశారు. పరిహారం రాక, పంట భూములలో పంటలు వేసుకోకుండ అప్పు లు తెచ్చుకుని బ్రతుకీడిస్తున్నారని చెప్పారు. తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో నాయకులు, మేదరమెట్ల గిరిప్రసాద్,రైతులు భాగం లోకేశ్వరావు, వి.మోహన్, బి.సంద్య, రమేష్ తదితరులు ఉన్నారు.

## గ్రామాభివృద్దే ప్రధాన లక్ష్యం



**నవతెలంగాణ-పర్వతగిరి**

గ్రామాభివద్దే ప్రధాన లక్ష్యంగా గ్రామ ప్రజల సహకారంతో అడుగులు ముందుకు వేస్తున్నామని చింతనెక్కొండ సర్పంచ్ గటిక సుష్మామహేష్ అన్నారు. గ్రామంలో శుక్రవారం గ్రామ అభివృద్ధిలో బాగంగా గ్రామ పంచా యతీ నిధులతో పలు వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం పనులు చేపట్టారు. గ్రామంలో డంపింగ్‌యార్డు దగ్గరకు వెళ్లేందుకు సిసి రోడ్డు,పోచమ్మ తల్లి ఆలయం చుట్టూ, మామిండ్లవారి వీధి, చింతలపాడు శ్మశాన వాటికకు వెళ్ళే దారిలో సి సి రోడ్లు నిర్మించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.గ్రామం లో అభివద్ధి కోసం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవేందర్,ఎంపిటిసిలు మౌనిక, సుభాషిణి, పంచాయతీ కార్యదర్శి సరిత, వార్డు సభ్యులు జీడి గట్టయ్య, రాజు, రజిత, కౌసల్య, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ మరచి పోలేని అనుభూతి : జంగా రాఘవరెడ్డి

**నవతెలంగాణ-కాజీపేట**

ఉద్యోగి జీవితంలో మరచి పోలేని మధురనుభూతి పదవి విరమణ అని ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డిసీసీబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. దక్షిణ మధ్య రైల్వే లో సిటిఐ గా విధులు నిర్వహించి శుక్రవారం పదవి విరమణ పొందిన మారపాక కట్ట స్వామిని గంగా లను జంగా రాఘవరెడ్డి ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పదవీవిరమణ అనంతరం మనశ్శాంతితో జీవితం కొనసాగించాలని అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ, సయ్యద్‌రజాలి, విజయ్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారముండాలి

### పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**నవతెలంగాణ-పరకాల**

పట్టణ అభివద్ధికి ప్రజల సహకారం తోడుండాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మినీ ట్యాంక్ బండి అభివద్ధి పనులను స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివద్ధి ఎంతో అభివద్ధి చెందిందని ఇంకా అభివద్ధి చెందాల్సిన బాధ్యత నాపై ఉందన్నారు. 8 కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండి నిర్మాణంతో అభివద్ధి పనులను ఏర్పాటు చేశామని అభివద్ధి పనులు చివరి దశలో ఉన్నాయన్నారు .మూడు కోట్ల ఆరు లక్షలతో పట్టణ అభివద్ధిని సుందరీకరణ కోసం చేపట్టడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలు ఆహ్లాద కోసం బోటింగ్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. పట్టణంలో ప్రతి వీధి, గడ్డి, గల్లీలో సిసి రోడ్లు సైడు కాల్వల అభివద్ధి పటిష్టంగా జరిగిందన్నారు. ఇంత అభివద్ధి చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు రాద్ధాంతం చేసి మాట్లాడటం పనికిమాలిన చర్య అని హేళన చేశారు. ఇప్పటికైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని ప్రతిపక్షాలు మాట్లాడాలని అభివద్ధి జరగలేదు సవాలకు సిద్ధమని ప్రశ్నించారు. గౌడ సంఘం నాయకులతో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు చేయాలని తెలిపారు. పట్టణంలో అభివద్ధి త్వరితగా జరిగేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ షోద అనిత రామకష్ణ ,వైస్ చైర్మన్ రేగుడ్ జైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషు, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**నవతెలంగాణ-కాజీపేట**

కాజీపేట సోమిడి గ్రామం చెందిన మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్ తండ్రి సుంచు వీరయ్య ఇటీవల మరణించగా బాధిత కుటుంబ సభ్యులను తెలంగాణ శాసనమండలి వైస్‌చైర్మన్ బండ ప్రకాష్ శుక్రవారం పరామర్శించి వీరయ్య చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పల్లెబోయిన అశోక్, అడ్వకేట్ రాజేందరునాథ్, సుంచు చంద్రయ్య, కృష్ణ, అశోక్, రఘురామ్, సారంగపని, శ్రీహరి, ప్రతాప్, సోమిడి ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా మోడీ పాలన



**నవతెలంగాణ-కాశిబుగ్గ**

రైతులకు నాణ్యమైన విత్తనాలు, పెట్టుబడి సాయం అందిస్తూ, ఫసల్ బీమా యోజనకింద రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతుందని బిజెపి వరంగల్ తూర్పు నియోజకవర్గ నాయకుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 38వ డివిజన్ లో అధ్యక్షుడు చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ వన్నాల వెంకటరమణ ఇంటింటికి తిరుగుతూ కేంద్రంలోని బిజెపిప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కరపత్రాలు పంచుతూ ప్రజలకు వివరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే రాష్ట్రంలో అభివద్ధి సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఐటీ, సోషల్ మీడియా కన్వీనర్ ఇనుముల అరుణ్, నాయకులు గంద్రాతి శ్రీను, ఇనుముల రాజు, విజయ్ బాబు ఆకుతోట కిరణ్‌లు పాల్గొన్నారు.

## పాలకులు వస్తే సమస్యలపై నిలదీయండి

### హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



**నవతెలంగాణ-ఎల్కతుర్తి**

గ్రామాల్లో సమస్యలపైపాలకులను నిలదీయాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న...గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా, శుక్ర వారం ప్రవీణ్ రెడ్డి ఎల్కతుర్తి మండలం లోని కేశవాపూర్, గొల్లపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గొల్లపల్లిలో గ్రామస్తులు ప్రవీణ్‌రెడ్డికి తమ సమస్యలను విన్నవించుకున్నారు. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారిందని వారిని పట్టించుకునే నాధుడే లేడన్నారు. స్థానిక ఎమ్మెల్యే గెలిచిన తర్వాత పదేళ్లలో అటు వైపు రాలేదని గ్రామస్తులు ప్రవీణ్ రెడ్డి తో చెప్పుకున్నారు. మళ్లీ ఓట్లకోసంమాయమాటలు చెప్పి మభ్య పెట్టడానికి వస్తే పాలకులను నిలదీయండి అని గ్రామస్తులతో ప్రవీణ్ రెడ్డి అన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళారీలు ఎక్కువ అయ్యారని, పాలకులను కలవాలన్నా, ఏ పనులు కావాలన్నా దళారులను ఆశ్రయించాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే రోడ్డు వేయిస్తామని ప్రవీణ్‌రెడ్డి గొల్లపల్లి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కేశవపూర్ గ్రామంలో పర్యటించిన అనంతరం ప్రవీణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజీ, ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, బావుపేట్ ఎంపీటీసీ ఇంద్రసేనారెడ్డి, సర్పంచులు చల్ల మల్లారెడ్డి, చల్ల రవీందర్ రెడ్డి, దాట్ల రాములు, మహేందర్ ముప్పు, ఈర రమేష్, పెండ్యాల తిరుపతి, రత్నాకర్, ఇనుగాల శ్రీనివాస్, ఇనుగాల సుధాకర్,ఈర దయాకర్, పలు గ్రామ శాఖల అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్, గణేష్ నాగేంద్ర, బత్తిని రవీందర్ గౌడ్ , గోలిపల్లి సంపత్, సాతూరి ప్రభాకర్, మొలుగూరి భాస్కర్, తాళ్ల తిరుపతి, అడ్డూరి రమేష్, మండ సుమన్ గౌడ్, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## రైల్వేకోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేశాకే ప్రధాని వరంగల్‌కి రావాలి




**నవతెలంగాణ-కాజీపేట**

కాజీపేటలో పిఓహెచ్ రైల్వే పరిశ్రమ శంకుస్థాపనకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్నాడని, తెలంగాణ విభజన చట్టంలో కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాంగ్రెస్ పార్టీ కేటాయించినప్పటికీ తొమ్మిది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ, పిఓహెచ్ నిర్మాణానికి శంకుస్థాపనకు వస్తున్న నరేంద్ర మోడీ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేసిన తర్వాతనే వరంగల్ నగరానికి రావాలని ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కాజీపేట మీడియా పాయింటు నందు ఏర్పాటుచేసిన సమావేశంలో జంగా రాఘవరెడ్డి హాజరై మాట్లాడుతూ బీజేపీ నాయకులను చూస్తే జాలేస్తోందనీ, ఓట్ల కోసం రోజుకో డ్రామాకు తెరలేపుతున్నారు. ప్రారంభించిన వందేభారత్ రైలు వందసార్లు ప్రారంభిస్తు, ఉమ్మడి వరంగల్ ప్రజలు డిమాండ్ చేస్తున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయకుండా వ్యాగన్ ఫ్యాక్టరీ ఓపెన్ కోసం సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రావడం విడ్డురంగా ఉందన్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న క్రమంలో గంటల తరబడి ప్రసంగం చేస్తున్న బీజేపీ నాయకులు నరేంద్ర మోడీతో కాజీపేటకు పోస్ట్ ఫ్యాక్టరీ మంజూరు చేయించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం విభజన చట్టం 13వ షెడ్యూల్, సెక్షన్ 93 లో పార్లమెంటు నిండు సభలో కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ కేటాయించడం జరిగిందని, కానీ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం నిర్లక్ష్యం చేసి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధిచెప్పాలి, కోచ్ ఫ్యాక్టరీ కేటాయించకుండా వ్యాగన్ల మరమ్మత్తులు చేసే సెంటర్ శంకుస్థాపనకు నరేంద్రమోడీ రావడం హాస్యాస్పదమన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ రాష్ట్ర ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల హక్కనీ, నరేంద్ర మోడీ రాష్ట్రానికి రాకముందే కోచ్ ఫ్యాక్టరీ పై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. రాజకీయ లబ్ది కొరకు వరంగల్ జిల్లా ప్రజలను నాయకులు బలి చేయొద్దన్నారు.2014 లో బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో కొత్తగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీలు ఇవ్వబోమని ప్రకటించిందని, కానీ ఏప్రిల్ 2018 సంవత్సరంలో లాతుర్, ఏప్రిల్ 2022 సంవత్సరంలో దాహోల్ లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీలు మంజూరు చేసి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేశారన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వాల నాటకాలను ప్రజలు గమనించాలని నరేంద్ర మోడీ కెసిఆర్ ఆడుతున్న నాటకాలతో ప్రజలు బలవుతున్నారని, రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. రాబోయే రోజులలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదిస్తే కేంద్రంలో, రాష్ట్రం లో ఏర్పాటు కాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి పార్లమెంట్ సెషన్ లోనే రైల్వే కోచ్ ఫ్యాక్టరీని మంజూరు చేయిస్తామని దీనిపై రాష్ట్ర పార్టీ తరఫున ప్రకటన చేయిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీరాజాలి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్, ఓబిసి సెల్ స్టేట్ కోఆర్డినేటర్ చందుపట్ల ధనరాజ్, నియోజకవర్గ కోడిపాక గణేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు అస్రం అశోక్, మాజీ కౌన్సిలర్ సుంచు చంద్రయ్య, మాజీ కార్పొరేటర్లు తొట్ల రాజుయాదవ్, గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్, కట్ట రఘుపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, యాదగిరి, పిఎసిఎస్ డైరెక్టర్ మెరుగు రాజయ్య, కాంటెస్ట్ కార్పొరేటర్లు సందెల విజయ్, వాస్కుల శంకర్, మండల సమ్మన్న, రజరపు స్వామి, బైరి లింగమూర్తి, సీనియర్ నాయకులు నీలం రజినివేణు, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు : ఇనుగాల

**నవతెలంగాణ-సంగెం**

కాకతీయ మెగాటెక్స్టైల్ పార్క్ నందు భూమి కోల్పోయిన రైతులకు ఇంతవరకు 100 గజాలస్థలంతో పాటు ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని పరకాల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఇనుగాల వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఇండ్రస్టియల్ జోనల్ ఆఫీస్ వరంగల్ జడ్ యంను కలసి సమస్యలను వివరించారు. కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా రైతులకు అన్యాయం చేసుకుంటూ కాలంగడుపుతున్నారని, రైతులకు నష్టపరిహారం అందంక ఇబ్బందులు పడుతున్నారని,భూమి కోల్పోయిన రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలని, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని, అది కూడా లేబర్‌ఆక్ట్‌కి అనుగుణంగా పనిచేయించుకోవాలని,లేబర్ ఆక్ట్ కి విరుద్ధంగా పని చేయిస్తే సహించేది లేదన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కటై ఎలాంటి అనుభవం లేని యంగ్ వన్ కంపెనీకి 300 ఎకరాలు పది లక్షలా రూపాయలకే ఎకరం ఇచ్చి అంతకు ముందు గణేష్ కో ప్రైవేట్ కంపెనీకి 43 లక్షల అమ్మి రైతుల భూములతో వ్యాపారాలు చేస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ప్రజాప్రతినిధులు కమిషన్ల కోసం అనుభవం లేని కంపెనీలకు ధారాదత్తంగా ఇష్టారాజ్యంగా వ్యవరిస్తూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవరిస్తున్న కంపెనీల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పొల్యూషన్ ద్వారా చుట్టూ పక్కల రైతులకు పంట నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ పర్యావరనాన్ని కాపాడుకునే బాధ్యత మన పైన ఉంది. కాబట్టి టెక్స్టైల్ పార్క్ లో పర్యావరణ కాపాడాలని పొల్యూషన్ అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. టెక్స్టైల్ పార్క్ లో రైతులకు ఇచ్చే 100 గజాల స్థలం గోల్మాల్ చేయాలనీ కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి



ప్రయత్నలతో రైతులకు అన్యాయం చేస్తే మాత్రం ఉపేక్షించేది లేదని తెలిపారు. పలుసార్లు రైతుల పక్షాన ఆర్ టి ఐ ఆక్ట్ 2005 చట్టా ప్రకారం పిర్యాదు చేయగా సరైన సమాచారం ఇవ్వకుండా,ప్రభుత్వ అధికారులు అంటే ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలిగాని ప్రభుత్వ తొత్తులుగా ఉండకూడదు అని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నా, లేకున్నా అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం ప్రజల సంతోషం కోసం ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పేద ప్రజల పక్షాన ఉంటాడని గుర్తుచేశారు. పేద ప్రజలకు, రైతులకు అన్యాయం చేయాలని ఎవరు తలచిన వారి వ్యతిరేకంగా ప్రజలకు రైతులకు అండగా పోరాడుతానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఎంపీటీసీలు, సంగెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాగన్ రిపేర్ వర్క్‌షాప్ ఏర్పాట్లను పరిశీలించిన డీఆర్ఎం



**నవతెలంగాణ-కాజీపేట**

కాజీపేట నందు ఏర్పాటు చేయబోతున్న వ్యాగన్ రిపేర్ వర్క్ షాప్ కు దేశ ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనుండగా రైల్వే పరిశ్రమ ఏర్పాట్లను సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ మేనేజర్ ఏకే గుప్తా శుక్రవారం ప్రత్యేక రైలులో కాజీపేట జంక్షన్ చేరుకొని పరిశ్రమ స్థలాన్ని సందర్శించారు. ఉదయం 10:40 గంటలకు సికింద్రాబాద్ రైల్వే డివిజన్ మేనేజర్ సికింద్రాబాద్ బ్రాంచ్ ఆఫీసర్లతో కలిసి సికింద్రాబాద్ నుండి ప్రత్యేక రైలులో కాజీపేట జంక్షన్ చేరుకొని ఏర్పాటు చేయనున్న వ్యాగన్ రిప్రైర్ వర్క్ షాప్ పనులను సందర్శించారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ తో సమావేశం నిర్వహించి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న సభా స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో 4,409 మంది బీసీ చేతివృత్తిదారుల ఎంపిక

### 1100 మంది లబ్దిదారులకు దళితబంధు పథకం

### వేగవంతంగా ప్రక్రియ చేపట్టాలి : ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

**నవతెలంగాణ-నర్సంపేట**

బీసీ చేతివృత్తులదారులు, దళితబంధు పథకం లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేపట్టాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో బీసీ చేతి వృత్తిదారు, దళిత బంధు లబ్దిదారుల ఎంపిక, గ్రౌండింగ్ ప్రక్రియపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బీసీ కులాల్లోని చేతివృత్తి దారులపై ఆధారపడి జీవనంసాగిస్తున్న వారికి చేయుతనిచ్చేందుకు రూ.1లక్ష విలువజేసే యూనిట్‌ను అందస్తున్నారని తెలిపారు. ఇందుకోసం నియోజకవర్గ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులను పరిశీలించిన తదుపరి అధికారులు 4,409 మందిని అర్హులుగా గుర్తించారని తెలిపారు. లబ్దిదారులకు దశల వారిగా యూనిట్‌లను కేటాయించనున్నట్లు చెప్పారు. దళిత బంధు పథకం కింద 1100ల మంది



లబ్దిదారులను ఎంపిక చేయడానికి ప్రక్రియను ప్రారంభించాలన్నారు. ఈ రెండు పథకాలతో పేదలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జెడ్పీ వైఎస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ, జెడ్పీటీసీలు ఎస్సీ, బీసీ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా రెడ్ ఎఫ్ఎం 15వ వార్షికోత్సవ వేడుకలు

### హాజరైన కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్



**నవతెలంగాణ-హన్మకొండ**

93.5 రెడ్ ఎఫ్ఎం 15వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమకొండలోని ఓ ప్రైవేట్ వేడుకల మందిరంలో 93.5 రెడ్ ఎఫ్ఎం నిర్వాహకుల సమక్షంలో జరిగిన వార్షికోత్సవ వేడుకలకు కుడా చైర్మన్ సుందర్ రాజ్‌యాదవ్, జబర్దస్త్ ఫేం వెంకిమంకీ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కోసి మాట్లాడారు. ఓరుగల్లు ప్రజలకు గత 15ఏళ్లుగా పసందైన పాటలతో, మధురమైన మాటలతో వినోదంతో పాటు వివిధ సామాజిక కార్యక్రమాలతో సేవలు అందిస్తున్న 93.5 రెడ్ ఎఫ్ఎం ఇంతింతై వటుడింతై అన్న చందగా ఎదుగాలని ఆకాంక్షించారు. ఆర్‌జె విక్కీ, ఆర్ జె శుభోద మాట్లాడుతూ 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రెడ్ సిమ్ ఫ్యాన్స్ క్లబ్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కరోనా సమయంలో రేడియో ద్వారా ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, బుక్ ట్రక్ ద్వారా ఉచిత పుస్తకాల పంపిణీ,వేసవి కాలంలో వాటర్‌బాటిల్ చాలెంజ్ ద్వారా మంచి నీటిని అందించడం, శీతాకాలంలో దుప్పట్లు, వస్త్రాలుఉచితంగా పంపిణీ చేయడం లాంటి కార్యక్రమాలు నిర్వహించి వద్ధాశ్రమాలకు చేయూతనందించి ప్రశంసలు పొందడం మరిచిపోలేనిదన్నారు. రాబోయె కాలంలో శ్రోతలతో కలిసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. రెడ్‌ఎఫ్ఎంను ఆదరిస్తున్న వరంగల్ ప్రజలకు యాజమాన్యం తరపున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయె కాలంలో రెడ్ ఎఫ్ఎంను శ్రోతలు మరింత ఉత్సాహంగా ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బలగం సినిమా బాబు, రాజేష్, శ్రీనివాస్, మధు, సిపి పిఆర్‌ఓ మోహనకృష్ణ, శ్రోతలు పొడిచెట్టి వరలక్ష్మి, దేవిశ్రీ ప్రసాద్, మామ మహేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రానికి 9.45 గంటల వరకే అనుమతి



**నవతెలంగాణ-శాయంపేట**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్-4 పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులందరిని ఉదయం 9. 45 లోపు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడుతుందని ఎస్సై ఇమ్మడివీరభద్రరావు తెలిపారు. మొట్ట మొదటిసారిగా మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో గ్రూప్ 4 పరీక్ష కేంద్రానికి అనుమతి రాగా శుక్రవారం లైసన్ ఆఫీసర్ శైలశ్రీతో కలిసి ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు పరీక్ష కేంద్రాన్ని సందర్శించి, మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రూప్-4 మొదటి పేపర్‌కు ఉదయం 8 గంటల నుండి 9.45 వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడుతుందని తెలిపారు. రెండో పేపర్‌కు మధ్యాహ్నం 1గంట నుండి 2.15 నిమిషాల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఆలస్యంగా వచ్చే అభ్యర్థులకు నిమిషం ఆలస్యమైన అనుమతి నిరాకరించబడుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో 120 మంది అభ్యర్థులకు అలాట్ చేశారని, ఉచితంగా మధ్యాహ్న భోజన వసతి సమకూర్చినట్లు తెలిపారు.ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ఫోన్లు, షూ, వాచ్ లను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడదని, వాటిని తీసుకొని రావద్దని తెలిపారు. గ్రూప్-4 పరీక్షలకు శాయంపేట నవోదయపరీక్ష కేంద్రం అలాట్ అయిన విద్యార్థులు ఎలాంటి కన్ఫ్యూజ్ కాకుండా సెంటర్‌కోడ్ 144164 చూసుకొని పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. గ్రూప్-4 పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై వీరభద్రరావు కోరారు. వారి వెంట రూట్ ఆఫీసర్ కె. రాజమౌళి, ప్రిన్సిపల్ మామిడి పద్మ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని విశ్వబ్రాహ్మణుల పరామర్శ



**నవతెలంగాణ-నడికూడ**

మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం నడికూడ గ్రామ ప్రధాన కార్యదర్శి బండ్లరాజుచారి నానమ్మ బండ్ల రాయలక్ష్మి 110 వద్దురాలు పరమపదించగా నడికూడ గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు శుక్రవారం మతురాలికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి, అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి, ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి, సహాయ కార్యదర్శి బండ్లోజు రమేష్ చారి, సభ్యులు క్రిష్టాది సాంబయ్య చారి, బండ్ల రమణాచారి, విశ్వబ్రాహ్మణ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 'డఫోడిల్స్'లో అధిక ఫీజుల వసూళ్లను అరికట్టాలి

**నవతెలంగాణ-నర్సంపేట**

డఫోడిల్స్ పాఠశాలలో అధిక ఫీజు వసూళ్లను అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని డఫోడిల్స్ హైస్కూ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ప్రయివేటు విద్యా సంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు వసూళ్ల చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను మోసగిస్తున్నారని ఆరోంచారు. ఫీజులతో పాటు బుక్స్, యూనిఫాం, ట్యూషన్ ఫీజులు పేరితో వసూళ్లకు పాల్పడుతున్నారని తెలిపారు. 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూళ్ల చేస్తారని లేకుంటే సర్టిఫికెట్‌లు ఇవ్వడం కుదరదని తెగేసి చెబుతుండడం విడ్డూరంగా మారిందన్నారు. నిబంధనలను కాలరాస్తున్న డఫోడిల్స్ స్కూల్‌ను రద్దుచేయాలన్నారు. వెంటనే డీఈవో స్పందించి పట్టణంలోని ప్రయివేటు పాఠశాలలో అధిక ఫీజు వసూళ్లను అరికట్టలాని లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలను చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్, జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్, పొన్నాల తరుణ్, వంశీ కృష్ణ, సాగర్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు గ్రూప్ -4 పరీక్షకు సర్వం సిద్ధం : వరంగల్ కలెక్టర్ పీ.ప్రావీణ్య

**నవతెలంగాణ-వరంగల్**

రేపు నిర్వహించనున్న గ్రూప్-4 పరీక్ష కోసం జిల్లా లో అన్నీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.ఉదయం 10-00 నుండి మధ్యాహ్నం 12-30 తిరిగి మధ్యాహ్నం 2-30 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే (ఓఎం అర్ ఆధారిత) పరీక్ష కోసం జిల్లాలోని (76) కేంద్రాల్లో (29819) అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, ఇందుకు అదనపుకలెక్టర్ (రెవెన్యూ) శ్రీవాత్స చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గా అలాగే స్ట్రాంగ్‌రూమ్ ఇంచార్జిగా ఆర్‌డీఓ మహేందర్ జీ ను నియమించామన్నారు.ఖిలా వరంగల్ లోని ఉర్సుగుట్టలో గల కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్ట్రాంగ్ రూమ్‌ను ఏర్పాటు చేశామ న్నారు. ఈ పరీక్ష కేంద్రాల 15 రూట్ మార్గాలు ఉన్నాయని, ఇందుకు గాను రెండు టీములుగా రూట్ ఆఫీసర్ల ఏర్పాటు చేశామని.. అందుకు 30 మంది రూట్‌ఆఫీసర్స్‌గాను, అలాగే 76మందిని ఐడెంటిఫై అధికారులుగా, 76 మందిని లైజన్ ఆఫీసర్లుగా నియమించామన్నారు. అంగన్వాడీ, ఆశ,మెప్మా,వీఆర్‌ఏలు చెకింగ్ నిమిత్తం బాధ్యతలు ఇచ్చామన్నారు. రూట్‌ఆఫీసర్ల నుండి పోస్ట్ ఎగ్జామినేషన్ మెటీ రియల్‌ని స్వీకరించడానికి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో రిసెప్షన్ సెంటర్ లో 6 కౌంటర్లు ఏర్పాటు చేశామని...వీటిని ముగ్గురు సూపరింటెండెంట్లు పర్యవేక్షిస్తారని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్ష కేంద్రాల వరకు పరీక్ష సామాగ్రిని రవాణా చేసే వాహనాలకు ఎస్కార్ట్‌గా ప్రతి వాహనానికి (రూట్ వారీగా) పోలీసు గార్డులను. ప్రతి పరీక్షా కేంద్రంలో అప్పగించడానికి, పరీక్ష పూర్తయిన తర్వాత పరీక్షా సామగ్రిని స్ట్రాంగ్ రూమ్ కీ తీసుకురావడానికి అలాగే టీ ఎస్ పీ ఎస్ సీ కార్యాలయం చేరువ రకు పోలీస్ బందొబస్తు ఉంటుందన్నారు .పరీక్షా కేంద్రం ప్రవేశ ద్వారం వద్ద తనిఖీ చేయడానికి ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 5 మంది పోలీసు సిబ్బందిని (3 పురుషులు, 2 స్త్రీలు) నియమించడం జరిగిందన్నారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందుగానే సెంటర్లకు చేరుకోవాలని తెలియ జేశారు.ప్రతి పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు పరీక్ష కేంద్రం గేట్లు మూసివేస్తారని ఆ తర్వాత వచ్చిన అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని అన్నారుపరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడంతో పాటు 300 మీటర్ల దూరంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వం గుర్తిం చిన ఫోటో గుర్తింపు కార్డు ఆధార్ కార్డు పాన్ కార్డు ఓటర్ ఐడి ఎంప్లాయ్ ఐడీలలో ఏదైనా ఒక దానిని అభ్యర్థులు తమ వెంట తీసుకురావాల న్నారు. అభ్యర్థులు తీసుకొచ్చిన ఫోటో గుర్తింపు కార్డు హాల్ టికెట్లలోని సంతకాలు నామినల్ రోల్ లో పెట్టే సంతకంతో సరిపోవాలని స్పష్టం చేశారు. ఒకవేళ హాల్ టికెట్ పై ఫోటో రాకపోతే ఆ అభ్యర్థులు తమ మూడు ఫోటోగ్రాఫ్ లు గెజిటెడ్ అధికారి సంతకం చేయించి తీసుకురావాలని తెలియజేశారు.సెల్ ఫోన్లు స్మార్ట్ వాచ్లు క్యాలి క్యులేటర్లు మొదలగు ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని ఎటువంటి ఆభరణాలు ధరించి రావద్దని తెలిపారు. బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో మాత్రమే అభ్యర్థుల పేరు, కేంద్రం కోడు, హాల్ టికెట్ నెంబర్, ప్రశ్నాపత్రం నెంబ ర్లు రాయాల్సి ఉంటుందన్నారు. ఒకదానికి రెండిం టిలో బబ్లింగ్ చేసిన అది చెల్లదని తెలిపారు.